వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

సంపుటి : 6 సంచిక : 12 హైదరాబాద్ 89 డిసెంబర్ 2008 పేజీలు : 52 రు. 10

* ఫోకస్ : ఎన్నికలపై తెలంగాణ ప్రభావం
  మూడు వ్యాసాలు
* ఫాసిజాన్ని ఎదుర్కోవడం ఎలా?
* బాక్సైట్-కోస్తా కారిడార్
* అమెరికా ఆర్థిక పతనం
* ఉన్నత మధ్యతరగతి ఆవిర్భావం
* ఉపాధ్యాయుల సమ్మె - గుణపాఠాలు
* పుస్తకం అందుకో, అది ఒక ఆయుధం

వీక్షణం 89

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

సమతా పబ్లికేషన్స్, సెంటర్ ఫర్ డాక్యుమెంటేషన్, రిసర్చ్ అండ్ కమ్యూనికేషన్ ప్రచురణ

డిసెంబర్ 2008
సంపుటి : 6
సంచిక : 12

గౌరవ సంపాదకులు :
వి. హనుమంతరావు

సంపాదకులు :
ఎన్. వేణుగోపాల్

సహాయ సంపాదకులు :
డి.వి.రామకృష్ణారావు

కరస్పాండెంట్ /
సర్క్యులేషన్ మేనేజర్:
వై. రామచంద్రం
9949391028

కరస్పాండెంట్/సబ్ఎడిటర్ :
సి. రాజశేఖర్

ఆఫీస్ అసిస్టెంట్ :
ఎస్. వెంకటేష్

వీక్షణం చందా వివరాలు

సంవత్సర చందా	రు.	120
3 సంవత్సరాల చందా	రు.	350
5 సంవత్సరాల చందా	రు.	550
10 సంవత్సరాల చందా	రు.	1000

'వీక్షణం' పేరిట ఎం.ఓ.లు,
డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం
రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక
మైత్రి రెసిడెన్సీ, 3-6-394,
స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029.
ఫాక్స్, ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com
reachcdrc@yahoo.com

డిస్ట్రిబ్యూటర్స్
ఆనంద్ ఏజన్సీస్, హైదరాబాద్.
ఫోన్ : 98484 28516
98482 49695

ప్రింటర్స్
చరితా ఇంప్రెషన్స్,
ఆజామాబాద్, హైదరాబాద్
ఫోన్ : 040 - 27678411

సంపాదకీయం

ఎన్నికల జ్వరంలో సంధిప్రేలాపనలు

రాష్ట్రంలో ఆరునెలల ముందుగానే ఎన్నికల జ్వరం మొదలయింది. జ్వరతీవ్రత హెచ్చిన కొద్దీ అర్థం పర్థంలేని సంధిప్రేలాపనలు వినబడినట్టుగానే రాష్ట్ర రాజకీయ వాతావరణంలో అన్ని పక్షాల నుంచీ అర్థరహితమైన, అసందర్భమైన మాటలు వినబడుతున్నాయి. ఎన్నికల పొత్తుల గురించీ, ఎన్నికలలో తాము గెలవబోయే స్థానాల గురించీ, ఎన్నికల తర్వాత తమ ప్రభుత్వం ఏర్పడి చేయబోయే పనుల గురించీ ప్రతి రాజకీయ పక్షమూ మితమీరిన ప్రగల్భాలు పలుకుతున్నాయి. అబద్ధాలకూ, అర్ధసత్యాలకూ, వక్రీకరణలకూ, పరవంచనకూ, ఆత్మవంచనకూ, కుట్రలకూ లెక్కలేకుండాపోతున్నది. రాష్ట్రంలో ప్రధాన దినపత్రికలన్నీ పాత్రికేయవృత్తికి మూలధాతువైన నిష్పాక్షికతను వదిలివేసి, బహిరంగంగా ఏదో ఒక రాజకీయ పక్షం కొమ్ముకాయడానికి నిశ్చయించుకున్నందువల్ల పాఠకుల, ప్రజల సమాచార హక్కుకు భంగం కలుగుతున్నది. వాస్తవమేమిటో తెలియకుండాపోతున్నది. ఈ రాజకీయ, సామాజిక భిన్నాభిప్రాయాలు మాత్రమే కాక, అసభ్య, అనాగరిక వ్యాఖ్యలు, సవాళ్లు, రోడ్ షోలు, గర్జనలు, కులసమీకరణలు, తొడకొట్టడాలు, మీసాలు మెలివేయడాలు, గాలిలో ముద్దులు ఇవ్వడాలు వంటి చౌకబారు వ్యక్తిగత విన్యాసాలు కూడ విరివిగా సాగుతున్నాయి. దేశంలోనూ రాష్ట్రంలోనూ రాజకీయార్థిక చరిత్రలో అన్ని అనర్థాలకూ కన్నతల్లి అయిన కాంగ్రెస్ మళ్లీ ఒకసారి ప్రజలను మోసగించడానికి పెద్ద ఎత్తున రంగం సిద్ధం చేసుకుంటున్నది. నాలుగున్నర సంవత్సరాల పాలనలో విచ్చలవిడిగా ప్రపంచబ్యాంకు అనుకూల విధానాలు, అపరిమితంగా భూముల అమ్మకాలు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, అవినీతి, అక్రమాలు సాగించిన కాంగ్రెస్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా వేల కోట్ల రూపాయల నిధులను సమాజంలోకి ప్రవహింపజేసి, పైనుంచి కింది దాకా కాంగ్రెస్ నాయకుల, అధికారుల జేబులు నింపి వాటిమీద ఆధారపడి ఎన్నికల యుద్ధంలోకి దిగదలచుకున్నది. దేశవ్యాప్తంగా మతవిద్వేషాలు రెచ్చగొట్టి, వందలాదిమందినో వేలాదిమందినో బలిగొని వారి శవాలమీద అధికార నిచ్చెన ఎగబాకదలచుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఆ స్థానానికి ఎన్నటికీ రాలేనని తెలిసినా, గౌరవనీయత పొందడానికి, తన వాటాను సాధించుకోవడానికి తెలంగాణ వంటి అంశాలమీద మొసలి కన్నీరు కారుస్తూ, తన పాత విద్రోహాన్ని జనం మరచిపోయేలా ప్రవర్తిస్తున్నది. కేంద్రంలో అధికారానికి రానున్న సూచనలు చూపుతూ రాష్ట్ర ఎన్నికల గోదాలోకి దిగుతున్నది. తొమ్మిది సంవత్సరాల చంద్రబాబు – ప్రపంచబ్యాంకు పాలనలో ప్రజాజీవితం మీద అసాధారణమైన అకృత్యాలను అమలు జరిపిన తెలుగుదేశం పార్టీ హఠాత్తుగా సాధువేషం వేసి, ఇప్పుడు కొత్తగా ప్రజోపయోగకర, సంక్షేమ పథకాలను అమలు చేయబోతానంటూ బూటకపు వాగ్దానాలతో రంగం మీదికి వస్తున్నది. పాలకవర్గాలలో ఒక ముఠాకు తాన తందాన అంటూ, తాము తందానా అంటున్నవారిలో లేని అభ్యుదయాంశను వెతికి చూపి ప్రజలను మోసగించడమే పనిగా పెట్టుకున్న పార్లమెంటరీ వామపక్షాలు తమ సిద్ధాంతాలకే కాదు (1950ల తర్వాత అసలవి ఉంటే గదా), తమ నిన్నటి మొన్నటి మాటలకు తామే తూట్లు పొడుచుకుంటున్నాయి. ప్రజాజీవితంతోనూ ప్రజా సమస్యలతోనూ ఎటువంటి సంబంధమూలేని సినిమానటుడు కొత్తగా రంగప్రవేశం చేసిన అత్యుత్సాహంతో పార్లమెంటరీ రాజకీయ చట్రం లోపల నెరవేర్చడం అసాధ్యమైన సామాజిక న్యాయాన్ని అందిస్తానని నమ్మబలుకుతున్నాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసమే ఏర్పడ్డామని చెప్పుకుంటున్న రాజకీయ పక్షాలు నిస్సిగ్గుగా, తమ మౌలిక భావనకే వ్యతిరేకమైన సమైక్యరాష్ట్ర పార్టీలతో పొత్తులకు తహతహలాడుతున్నాయి. ఈ మొత్తం రసవత్తర నాటకంలో స్పష్టంగా బయటపడుతున్న సత్యం ఒకటే – మన పార్లమెంటరీ రాజకీయాలలో అందరూ దొంగలే అనే సత్యం. అందరూ ప్రజలను మోసం చేయదలచుకున్నవారే, గతంలో మోసం చేసినవారే. నిరంతర జాగరూకతే ప్రజాస్వామ్యానికి మూల్యం అనే పాతమాటకు భారత వర్తమానంలో నిరంతర జాగరూకత, అనుక్షణ ప్రతిఘటన మాత్రమే ప్రజాస్వామ్యాన్నీ, ప్రజలనూ రక్షించగలదు అని చేర్చవలసి ఉన్నది. వీ

జైలులో హత్య - పాలక వైఫల్యం

దేశ, రాష్ట్ర పాలనా రంగాలలో, ప్రజాజీవనంలో అన్ని వ్యవస్థలూ విఫలమయ్యాయని, ఏ ఒక్క పాలనావ్యవస్థ మీద నమ్మకం ఉంచలేని స్థితి దాపురించిందని ఎంతోకాలంగా రాజకీయ విశ్లేషకులు చెపుతున్న మాట అనంతపురం జైల్లో మరొకసారి రుజువయింది. ఆ జైల్లో, న్యాయవ్యవస్థ రక్షణలో ఉండిన నిందితుడు జూలకంటి శ్రీనివాసరెడ్డి హత్యకు గురయి మన పాలనావైఫల్యం గురించి మరొకసారి వివరించాడు. శాసన వ్యవస్థ, అధికారవ్యవస్థ దిగజారిపోయాయని, వాటిమీద నమ్మకం ఉంచనక్కరలేని పరిస్థితి వచ్చిందని భావించేవాళ్లు కూడ న్యాయవ్యవస్థ మీద మాత్రం నమ్మకం ఉంచవచ్చునని ఇంతకాలమూ భావించేవాళ్లు. కాని విచారణలో ఉన్న నిందితుడిగా న్యాయవ్యవస్థ ఆదేశాల మేరకు న్యాయరక్షణలో ఉండవలసిన శ్రీనివాసరెడ్డికి అక్కడ కూడా రక్షణ కరువయింది. నిజానికి నిందితుల విషయంలో జైలులో ఉంచడం అనేది శిక్షకాదు, రక్షణ. బాధితులు ప్రత్యక్షంగా ప్రతీకారం తీసుకోదలచుకోవచ్చు నని, అందువల్ల నిందితులను ఆ దాడినుంచి కాపాడి, చట్టబద్ధమైన విచారణ క్రమం తర్వాత, నాగరిక సమాజం ఆమోదించే శిక్ష విధించేందుకు వీలుగా జైలులో రక్షణ కల్పించాలని మౌలిక భావన. అప్పటికి వారింకా విచారణలో ఉన్న ఖైదీలు మాత్రమే గనుక, వారిమీద చట్టబద్ధ విచారణ జరిగి, ఎటువంటి అనుమానాలకూ తావులేకుండా వారు నేరం చేశారని రుజువైన తర్వాత మాత్రమే శిక్ష విధించవలసి ఉంటుంది. కాని శ్రీనివాసరెడ్డి విషయంలో ఆ న్యాయవిచారణా క్రమం అంతా రద్దయిపోయింది. బాధితుల ప్రతీకారం కూడ కాదు, సహనేరస్తులో, కుట్రదారులో సాక్ష్యాధారాలు మాయంచేసే క్రమంలో ఆయనను హత్యచేశారు. అటువంటి అనాగరికమైన, చట్టవ్యతిరేకమయిన పని జైలు లోపల యథేచ్ఛగా జరిగిపోవడం ఈ రాష్ట్రంలో పాలనావ్యవస్థలు ఎంతమాత్రం, కనీస చట్టపరిధుల లోపల పనిచేయడం లేదనడానికి నిదర్శనం. చట్టబద్ధ పాలన, అందరికీ సమానంగా వర్తించే చట్టం అనేవి లేవని పాలకులు చూపదల చుకుంటే, అది ప్రజలు కూడ అట్లాగే ప్రవర్తించడానికి దారికల్పిస్తుంది. ఆధునిక ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన భావనలు సమసిపోయి, కంటికి కన్ను, పంటికి పన్ను ప్రతీకార భావనలు, తమ ప్రయోజనాలకోసం ఏమయినా చేయవచ్చుననే అభిప్రాయాలు, ఒక్కమాటలో చెప్పాలంటే అరాచకత్వం రాజ్యమేలుతుంది. ఇవాళ రాష్ట్రంలోనూ, దేశంలోనూ రాజ్యమే పెద్ద ఎత్తున అరాచకత్వాన్ని ఉత్పత్తి చేస్తున్నది.

హిందుత్వ తీవ్రవాదం కొత్తదా?

మహారాష్ట్రలోని మాలెగావ్‌లో సెప్టెంబర్ 29న ఐదుగురు ముస్లింలను బలితీసుకున్న బాంబు పేలుళ్లు జరగగానే చాల మామూలుగా ఇస్లామిక్ సంస్థలవైపు వేలు చూపించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన విచారణలో ఆ దాడులను సంఘపరివార్ సంస్థలే చేశాయని బయటపడింది. సాధ్వి ప్రజ్ఞ వంటి సంఘపరివార నాయకులే కాక, రమేశ్ ఉపాధ్యాయ వంటి మాజీ సైనికాధికారులు, శ్రీకాంత్ పురోహిత్ వంటి ప్రస్తుత సైనికాధికారులు కూడ ఆ దాడులకు బాధ్యులని బయటపడింది. ప్రత్యేకించి పురోహిత్ భారతసైన్యపు ఆర్‌డిఎక్స్ దొంగతనంగా తెచ్చి సంఘపరివార్ సంస్థలకు అప్పగించాడని బయటపడింది. మాలెగావ్‌లో మాత్రమే కాక దేశవ్యాప్తంగా జరిగిన అనేక బాంబుదాడులతో వీరికి సంబంధం ఉందని బయటపడింది. హైదరాబాద్‌లో మక్కామసీదు దాడి కూడా వాళ్ల పనేనని తెలుస్తున్నది. ఈ వాస్తవాలు బయటపడగానే దేశవ్యాప్తంగా హిందూ తీవ్రవాదం అనే దానిమీద చర్చ జరుగుతున్నది. ఇంతకాలమూ 'సిక్కు తీవ్రవాదం', 'ముస్లిం తీవ్రవాదం', 'ఇస్లామిక్ తీవ్రవాదం' అన్న మాటలను ఇష్టారాజ్యంగా వాడినవాళ్లే ఇవాళ 'హిందూ తీవ్రవాదం' అన్నమాట పట్ల అభ్యంతరం తెలియజేస్తున్నారు. సిక్కు, ముస్లిం తీవ్రవాదులను ఎక్కడికక్కడ చంపేయాలనీ, కఠినచర్యలు తీసుకోవాలనీ గగ్గోలు పెట్టినవాళ్లే స్పష్టంగా నేరాలు బయటపడుతున్న హిందూ తీవ్రవాదులను వెనకేసుకొస్తూ, వారికి చట్టపరమైన రక్షణలు కోరుతున్నారు. తాము చేసే నేరాలనూ హత్యలనూ విధ్వంసకాండనూ తీవ్రవాదంగా పరిగణించ వద్దంటున్న సంఘపరివారపు రెండునాల్కల ధోరణి గత కొద్ది రోజులుగా బయటపడుతున్నది. నిజానికి సైద్ధాంతికంగా సావర్కర్ దగ్గర మొదలయి, 1960ల చివర అహ్మదాబాద్‌లో మతఘర్షణల పేరిట ఎల్.కె. అద్వానీ ప్రారంభించిన హింసాకాండలో, సిక్కుల ఊచకోతలో కాంగ్రెస్ కూడా పాల్గొన్న హింసాకాండలో, బాబ్రీ మసీదు విధ్వంసం మీదుగా, గుజరాత్ మారణకాండమీదుగా, కర్నాటక, ఒరిస్సాల దాకా, ప్రవీణ్ తొగాడియా, నరేంద్రమోడీల మీదుగా ఇవాళ సాధ్విప్రజ్ఞ, పురోహిత్‌ల దాకా సాగిన హింసలో ఉన్నది హిందుత్వ తీవ్రవాదమే. ఆ రకంగా చూస్తే సిక్కు, ముస్లిం తీవ్రవాదాలకన్న చాల ముందునుంచే హిందుత్వ తీవ్రవాదం, రక్తపిపాస, హిందుత్వ హింసాకాండ ఈ దేశంలో సాగుతున్నాయి. మెజారిటీ మతస్తులకు ఈ హింసాకాండతో సంబంధం లేకపోయినా, వారి మౌనాన్ని ఆసరాగా తీసుకుని ఒక చిన్న హిందుత్వ విషరాజకీయాల బృందం భారతసమాజాన్ని మతం ప్రాతిపదికగా విభజించి, విషబీజాలు నాటి రాజకీయఫలాలు కోసుకోదలచుకున్నది. తమ పేరుమీద ఈ అధికారకాంక్షాపరుల, దౌర్జన్యకారుల బృందం ఇంత బీభత్సానికి ఒడిగడుతుంటే లేచినిలబడి ప్రతిఘటించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిమీద ఉన్నది.

ఒబామా మార్పు తేగలడా?

రెండువందల ముప్పై సంవత్సరాల తర్వాత, నలభై ముగ్గురు అధ్యక్షుల తర్వాత అమెరికా అధికార పీఠం మీదికి ఆ సమాజంలోని అతి ముఖ్యభాగానికి చెందిన వ్యక్తికి అవకాశం దొరకడం కొత్తగాలి వీస్తున్నదనడానికి సూచనే. అంతమాత్రమే గాక, తెల్లవారికి, నల్లవారికి మధ్య సమానత్వం ఉండాలని అన్నందుకే ఇద్దరు అధ్యక్షులు హత్యకు గురయిన దేశంలో, ఒక నల్లజాతి వ్యక్తి ఎన్నికల ద్వారా అధ్యక్ష పదవికి రావడం కూడ ఆహ్వానించవలసిన సంగతే. అమెరికా సమాజంలో వ్యక్తీకరణ పొందుతున్న కొత్తతరం ఆలోచనలకు, ప్రజాస్వామిక ధోరణులకూ ఒబామా ఎన్నిక ఒక సూచనే. అయితే అమెరికన్ సమాజంలోని కొత్త ధోరణులు తనమీద పెట్టిన ఈ నమ్మకాన్ని ఒబామా నిలుపుకోగలడా అనే అనుమానాన్ని అమెరికన్ సమాజంలోని ప్రగతిశీల శక్తులన్నీ వ్యక్తం చేస్తున్నాయి. అమెరికన్ పాలకవర్గాలలో ఒక ముఠా కోరికలమేరకు, ఆ ముఠా ఆర్థిక సహాయంతో అధికారపగ్గాలు చేపట్టిన ఒబామా ఆ వర్గపు ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించగలడా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఆ ముఠా ప్రయోజనాలు రిపబ్లికన్ పార్టీ ప్రయోజనాలకన్న, జార్జిబుష్ ప్రయోజనాలకన్న భిన్నమైనవేమీ కావు. వాళ్ల నినాదాలు వేరు కావచ్చుగాని, పశ్చిమాసియా చమురు నిల్వల విషయంలో, ఇజ్రాయిల్ పాలకులను సమర్థించే విషయంలో, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అమెరికన్ యుద్ధ స్థావరాల విషయంలో, అఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లతో యుద్ధం విషయంలో, ప్రపంచీకరణ రాజకీయార్థిక విధానాల విషయంలో, ప్రపంచాన్ని బహుళజాతి సంస్థల దోపిడీ పీడనలకు అనుకూలంగా తయారుచేసిపెట్టే విషయంలో వాళ్ల ఆలోచనలు ఒకటే. అమెరికన్ ఆంతరంగిక రాజకీయార్థిక విధానాలలో ఏ స్వల్పమైన మార్పులనో ఒబామా తీసుకురాగలడేమో గాని, అమెరికన్ విదేశాంగ నీతిని, అంతర్జాతీయ రాజకీయార్థిక వ్యవహారాలలో అమెరికా పాలకులు నిర్వహిస్తున్న దౌర్జన్య, దోపిడీ విధానాలనూ మార్చగలడా అనే ప్రశ్న వేయవలసినదే. మార్చజాలడనే విషయంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. వీ

లోపలి పేజీల్లో...



ఫోకస్ : ఎన్నికలపై తెలంగాణ ప్రభావం

ఒక బలమైన ప్రజాఉద్యమం నిర్మించి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను స్తంభింపజేసే స్థాయి పోరాటాలు నిర్వహించకుండా తెలంగాణ సాధించలేం. మూడున్నర కోట్ల మంది ప్రజలు ఇది గమనించి ముందుకు వస్తున్నారు. వారికి నాయకత్వం అందించడానికి యువత, విద్యార్థి, మేధావి వర్గాలు సిద్ధం కావాలి. ఎన్నికల ద్వారా ఏమీరాదనే విషయాన్ని గ్రహించి ప్రజాపోరాటాలకు సమస్త తెలంగాణ ప్రజానీకాన్ని సమాయత్తం చేసి ప్రజాస్వామిక తెలంగాణ సాధన దిశగా సాగాలి.

‘వీక్షణం’లో అచ్చువుతున్న రచనలలో వ్యక్తమైన అభిప్రాయాలన్నిటితో సంపాదకులకు ఏకీభావం ఉండనవసరం లేదు. ‘వీక్షణం’ను నిజమైన ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణా వేదికగా తీర్చిదిద్దడంలో అన్నిరకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాల ఛాయలకు స్థానం కల్పించాలని సంపాదక వర్గం భావిస్తోంది.

రచయితలకు సూచన

ఏ పత్రికయినా తాను అచ్చువేసే రచనలు తనకే ప్రత్యేకంగా ఉండాలని కోరుకుంటుంది. ‘వీక్షణం’ కూడా అలానే భావిస్తోంది. ఇటీవల కొందరు రచయితలు తమ రచనలను ఒకేసారి అనేక పత్రికలకు పరిశీలన కోసం పంపుతున్నారు. ‘వీక్షణం’ పరిశీలనలో ఉన్న రచనలు, రాబోయే సంచికలలో అచ్చుకోసం ఎంపిక చేసి పెట్టుకున్న రచనలు ఇతర దినపత్రికలలోనో, వార పత్రికలలోనో వెలువడడం మా దృష్టికి వస్తోంది. ఇతర పత్రికలకు పంపిన రచనలను ‘వీక్షణం’కు పంపించగూడదని రచయితలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

– సంపాదకులు

చందాదారులకు విజ్ఞప్తి!

ఇటీవల కొంతమంది చందాదారులకు వీక్షణం సక్రమంగా అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. వీక్షణం ప్రతినెల 29వ తేదీన మరుసటి నెల సంచిక పోస్ట్ అవుతుంది. ఏ కారణం చేతనైనా మీకు వీక్షణం మొదటివారంలోపు అందనట్లయితే, వెంటనే ఆ విషయం మాకు తెలపగలరు.

మీ చిరునామా వివరంగా రాయండి. పిన్‌కోడ్ రాయడం మరిచిపోకండి. పత్రిక వచ్చిందా రాలేదా పోస్ట్‌మాన్‌తో నిర్ధారించుకోగలరు.

– సర్క్యులేషన్ మేనేజర్
9949391028

వ్యాసరచన అభివృద్ధికి వీక్షణం ప్రయత్నం

ఒకరికి ఉండే భావాలను నలుగురితో పంచుకోవడానికీ, వివరించడానికీ, నిర్ధారించడానికీ, ప్రచారం చేసి వ్యాపింపజేయడానికీ, విశ్లేషించడానికీ, భిన్నమైన భావాలు గలవాళ్లతో వాదించడానికీ, చర్చించడానికీ, వాళ్లను తమ భావాలవైపు ఆకర్షించడానికీ అత్యవసర మైనది వ్యాస ప్రక్రియ. మొత్తంగా వచన ప్రక్రియలన్నీ ఈ పని చేస్తాయి గాని ఇతర వచన ప్రక్రియా రూపాలు కళాత్మకతనూ, కాల్పనికతనూ, ఊహనూ, ప్రతీకలనూ, మానవ సంబంధాల సన్నివేశాలనూ ఆశ్రయిస్తాయి. వ్యాస ప్రక్రియ సమాచారాన్ని, వాస్తవికతను, వాదనలను, తర్కాన్ని, చర్చను, విశ్లేషణను, సూటిదనాన్ని ఆశ్రయిస్తుంది. అంటే వ్యాసం ద్వారా రచయితలు తాము చెప్పదలచుకున్న భావాలను భిన్నమైన అర్థం రావడానికి అవకాశం లేకుండా సూటిగా వివరించడానికి, చదువరులను ఒప్పించడానికి ప్రయత్నించవచ్చు. ఆ రకంగా ఆధునిక వచన రచనా ప్రక్రియలన్నిటిలోకీ అతి ముఖ్యమైనదీ, ప్రభావశీలమైనదీ, సమర్థమైనదీ, ప్రయోజనకరమైనదీ వ్యాసప్రక్రియ.

> ## వ్యాసం రాయడమెలా? - అధ్యయన తరగతి
>
> తేది: 8 డిసెంబర్ 2008
>
> సమయం: మధ్యాహ్నం 2.00 గంటల నుంచి
>
> స్థలం:
>
> **సెమినార్ హాల్, ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్**
>
> కాకతీయ విశ్వవిద్యాలయం
>
> వరంగల్
>
> రిసెర్చ్ స్కాలర్స్, పిజి విద్యార్థుల కోసం ప్రత్యేకం
>
> ఆసక్తిగల విద్యార్థులు పాల్గొనవచ్చు

తెలుగులో వ్యాసరచన ఒక ప్రక్రియగా నిర్ధారితమై నూట యాభై ఏళ్లయి ఉంటుంది. ఈ నూటయాభై ఏళ్లలో కొన్నివేల మంది వ్యాస రచయితలు కొన్ని లక్షల వ్యాసాలు రాసిఉంటారు. ఇవాళ్టికివాళ చూసుకున్నా ప్రతి దినపత్రికలోనూ ఒక్కొక్కదానిలో కనీసం అరడజను వ్యాసాలయినా ఉంటున్నాయి. ఇతర పత్రికలన్నిటినీ కలిపిచూస్తే ప్రతిరోజూ దాదాపు వందవ్యాసాలు అచ్చవుతున్నాయనుకోవచ్చు. అంటే సాలీనా కనీసం ముప్పైవేల నుంచి నలభైవేల వ్యాసాలు అచ్చు అవుతూ ఉంటాయి.

కాని ఇంత కాలంగా సాగుతున్న, ఇంత పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఉన్న వ్యాస ప్రక్రియ ఆ రాశికి తగిన శ్రద్ధ లేకుండా అనేక లోపాలతో సాగుతోంది. నిశితంగా చదివే పాఠకులకు ప్రతి వ్యాసంలోనూ చిన్నవో పెద్దవో లోపాలు కనబడే అవకాశం ఉంది. అక్షరదోషాలు, పదాల వినియోగం సరిగా లేకపోవడం, వాక్యనిర్మాణంలో తప్పులు, అన్వయదోషాలు, పరిచ్ఛేదాలు, వ్యాసభాగాల విభజన సరిగా లేకపోవడం, వ్యాసం ద్వారా రచయిత ఏమి చెప్పదలచుకున్నారో తెలియక పోవడం, అస్పష్టత, గందరగోళం, వ్యాసంలోని వాదనకు అవసరమైన సమాచారం లేకపోవడం, వాదనలు ఉన్నచోట కూడ అవి క్రమపద్ధతిలో లేకపోవడం, ముందు వెనుకలుగా సాగడం, వ్యాసానికి ఒక పకడ్బందీ నిర్మాణం లేకపోవడం, అవసరమైన ఉటంకిపులు లేకపోవడం, అనవసరమైన, అసందర్భమైన ఉటంకింపులు ఉండడం, కేవలం పాఠకులను భయపెట్టడానికి పెద్ద పెద్ద పేర్లను ఉటంకించడం, ఉపయోగిస్తున్న సమాచారపు వనరులేమిటో, అవి ఎంత విశ్వసనీయమైనవో స్పష్టత లేకపోవడం, విరామచిహ్నాలను పాటించడంలో తప్పులు, ఏ విరామ చిహ్నాన్ని ఎందుకు, ఎక్కడ వినియోగించాలో సూత్రాలు తెలియకపోవడం వంటి అనేక రచనాపరమైన లోపాలు తెలుగు వ్యాస రచనలో సర్వసాధారణంగా కనబడుతున్నాయి.

భాషా, సాహిత్య, సాంస్కృతిక సంబంధమైన వ్యాసాలలో ఇటువంటి తప్పులు దొర్లినా సవరించుకునే అవకాశం ఉంది. కాని సామాజిక శాస్త్ర వ్యాసాలలో ఇటువంటి తప్పులు దొర్లితే, పాఠకులకు తప్పుడు అర్థాలు, వివరణలు, విశ్లేషణలు అందితే వాటి సామాజిక ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

ఇటువంటి రచనాపరమైన లోపాలను ఎలా సవరించుకోవాలో, ఆ లోపాలు రాకుండా ఎలా జాగ్రత్తపడాలో, వ్యాసరచనలో ఏ పద్ధతులు

ఒక మంచి పుస్తకం చదవండి! మీ అభిప్రాయం చెప్పండి!!

ఏదైనా రాయండి! కలిసి చర్చించండి!!

పాటించాలో, ముఖ్యంగా సామాజికశాస్త్ర వ్యాసకర్తలు ఏ సంవిధానాన్ని అవలంబించాలో వివరించే పుస్తకాలు, వ్యాసాలు ఇంగ్లిషులో చాల ఉన్నాయి గాని తెలుగులో ఆ రంగంలో జరిగిన కృషి చాల తక్కువ.

ఈ నేపథ్యంలో తెలుగు వ్యాసరచనను మొత్తంగానూ, సామాజిక శాస్త్ర వ్యాస రచనను ప్రత్యేకంగానూ సంస్కరించవలసిన అవసరం చాల ఉంది. ఆ అవసరాన్ని తీర్చడానికి ఒక చిన్న ప్రయత్నాన్ని 'వీక్షణం' ప్రారంభిస్తున్నది. తెలుగులో అత్యవసరమైన రాజకీయార్థిక, సామాజిక అంశాలను చర్చించడానికి ఏర్పడిన అరుదైన వేదిక 'వీక్షణం' సామాజిక శాస్త్ర పత్రికగా పూర్తిగా వ్యాసాలతోనే వెలువడుతున్నది. ప్రతినెలా పన్నెండు నుంచి పద్నాలుగు వ్యాసాలతో గత ఆరు సంవత్సరాలలో దాదాపు వెయ్యి వ్యాసాలు ప్రచురించింది. ఈ వ్యాస రచయితలలో అప్పటికే చెయ్యి తిరిగిన, ఎన్నో వ్యాసాలు రాసినవారూ ఉన్నారు. 'వీక్షణం'లోనే తమ మొదటి వ్యాసం అచ్చయి, వ్యాసరచనలోకి ప్రవేశించిన వారూ ఉన్నారు. తెలుగు వ్యాసరచనలో గుర్తించదగిన లోపాలుగా పైన ప్రస్తావించినవన్నీ 'వీక్షణం'లో అచ్చయిన వ్యాసాలలో కూడ ఉన్నాయి. రచయితల అనుభవంతో, సామర్థ్యంతో సంబంధం లేకుండా దాదాపు అందరిలోనూ ఈ లోపాలు కనబడ్డాయి. అందువల్ల వ్యాస రచయితలను తయారుచేసుకోవడంలో, ఉన్న వ్యాసరచయితల రచనాశైలిని మెరుగుదిద్దడంలో, వ్యాసరచనకు అవసరమైన నైపుణ్యం అందించడంలో తగిన సహకారం అందించడం తన బాధ్యతగా 'వీక్షణం' భావిస్తున్నది. ఇది ఏదో 'వీక్షణం' బోధకురాలి స్థానంలో ఉండి ఇతరులకు వ్యాస రచన బోధించడానికి కాదు. శ్రద్ధాసక్తులు అవసరమైనంతగా లేకపోవడం వల్ల లోపాలబారినపడిన ఒక ముఖ్యమైన ప్రక్రియను పునరుద్ధరించి, దాని కాళ్లమీద దాన్ని నిలబెట్టే చిన్న ప్రయత్నం ఇది. భవిష్యత్ వ్యాస రచయితలను తయారు చేసే ప్రయత్నం ఇది.

ఈ ప్రయత్నంలో భాగంగా 'వీక్షణం' వ్యాసరచయితలకు, వ్యాస రచయితలు కాదలచుకున్నవారికి ఉపయోగపడేలా ఒక రోజు అధ్యయన తరగతిని తయారుచేసింది. తెలుగులో వ్యాసప్రక్రియ చరిత్ర, వ్యాస రచనలో పాటించవలసిన పద్ధతులు, వ్యాసాలలో సాధారణంగా దొర్లే తప్పులు, వ్యాసనిర్మాణంలో తార్కికవాదనల పాత్ర, వ్యాసరచనకు అవసరమైన భాషా పరికరాలు, వ్యాసరచనకు అవసరమైన విరామ చిహ్నాల పరిచయం వంటి పాఠాలు, అధ్యయనాలు, అభ్యాసాలు ఈ తరగతిలో ఉంటాయి. 'వీక్షణం' కార్యాలయంలో ఔత్సాహికుల, విద్యార్థుల చిన్నచిన్న బృందాలకు నిరంతరం సాగించాలనుకుంటున్న ఈ అధ్యయన కార్యక్రమం మొట్టమొదటగా కాకతీయ విశ్వవిద్యాలయంలో 2008 డిసెంబర్ 8న జరగనున్నది. ఆసక్తి ఉన్న వారందరూ ఆహ్వానితులే. వీ

సామాన్యులు ఏమనుకుంటున్నారు?
రండి! అడిగి తెలుసుకుందాం!!

జనవరి 2009 వీక్షణం సంచికను ప్రత్యేకించి సామాన్య ప్రజల మనోభావాల వేదికగా తీసుకురావాలని భావిస్తున్నాం. **'కొత్త సంవత్సరం, కొత్త ప్రభుత్వం - సామాన్యుల ఆశలు, కలలు'** అనే శీర్షిక మీద వివిధ ప్రాంతాల, అస్తిత్వాల, సామాజిక వర్గాల ఆశలను, ఆకాంక్షలను, ప్రశ్నలను నమోదు చేయాలని భావిస్తున్నాం. మీరు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, రచయితలు, విలేకరులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, వివిధ రంగాలకు చెందినవారై ఉండవచ్చు. **మీరు నిత్య జీవితంలో కలిసే సామాన్యుల అభిప్రాయాలను పది వాక్యాలు లేదా వంద పదాలలో రాసి 20 డిసెంబర్ 2008 లోపు వీక్షణంకు పంపగలరు.** వీక్షణం చేపట్టిన ఈ ఆలోచనలో మీరు పాల్గొంటారని ఆశిస్తున్నాం.

స్థూలంగా మీరు అడగాల్సిన కొన్ని ప్రశ్నలు :

1. ప్రభుత్వాలు ఎలా ఉన్నాయి? ఎలా ఉండాలనుకుంటున్నారు?
2. జీవనోపాధి, కూడు-గూడు-గుడ్డ, అధిక ధరలు, అవినీతి, నిరుద్యోగం, పర్యావరణం - వీటిపై మీ అభిప్రాయం?
3. పదిహేను సంవత్సరాల ముందు, ఇప్పుడు మీ జీవితంలో, జీవనస్థితిగతులలో వచ్చిన మార్పులు ఏమిటి?
4. మీ చుట్టూ ఉన్న పరిస్థితుల గురించి మీరేమనుకుంటున్నారు?
5. ఈ పరిస్థితులు మారడానికి ఏం చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు?

మీరు అభిప్రాయాలడిగిన వారి పేరు, వయసు, వృత్తి, ఊరు పేరు తదితర వివరాలను సేకరించగలరు. ఈ అభిప్రాయాలను సేకరించి పంపేవారు తమ పూర్తి పేరు, చిరునామాలను కూడా వివరంగా రాయగలరు.

సామాన్యుల అభిప్రాయాలు పంపాల్సిన చిరునామా :


ఎడిటర్, వీక్షణం, సెంటర్ ఫర్ డాక్యుమెంటేషన్, రిసర్చ్ అండ్ కమ్యూనికేషన్


3-6-394, మైత్రీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029. ఫోన్/ఫాక్స్ : 040 - 66843495


email : veekshanam2003@gmail.com; reachcdrc@yahoo.com












- **తల్లి భూదేవి** – చింగీజ్ ఐత్‌మాతోవ్ – అనువాదం వుప్పల లక్ష్మణరావు – హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురణ – 187 పేజీలు, 1/8 క్రౌన్, రు. 75
- **తొలి ఉపాధ్యాయుడు** – చింగీజ్ ఐత్‌మాతోవ్ – అనువాదం వుప్పల లక్ష్మణరావు – హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురణ – 106 పేజీలు, 1/8 క్రౌన్, రు. 50


  పై రెండు ప్రతులకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, ఫ్లాట్ నెం. 85, బాలాజీ నగర్, గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 500067, ఫోన్ : 23521849, 23517401
- **ఒక కత్తుల వంతెన** – కవిత్వం – చం. – 139 పేజీలు, 1/8 క్రౌన్, రు. 80, ప్రతులకు : డి. వసంతలక్ష్మి, తెలుగు పండితులు, జి.ప.ఉ. పాఠశాల, తాడిమర్రి, అనంతపురం – 515630, విశాలాంధ్ర బుక్ హౌస్, దిశ పుస్తక కేంద్రం, ప్రజాశక్తి బుక్ హౌస్, నవోదయ బుక్ హౌస్
- **జీవనోత్సవం** – ఎక్స్‌రే అవార్డు కవితల సంకలనం – సంపాదకుడు : కొల్లూరి – రజతోత్సవ ప్రచురణ – 208 పేజీలు, 1/8 డెమీ, రు. 150, ప్రతులకు : ఎక్స్‌రే పబ్లిషర్స్, పి.బి. నెం. 340, డోర్ నెం. 28–15–2, కొల్లూరి టవర్స్, దాసువారి వీథి, అరండల్‌పేట, విజయవాడ – 2, ఫోన్ : 2434223
- **పుస్తకం సాక్షిగా** – తెలుగు భాషోద్యమ సమితి, తిరుపతి ప్రచురణ – 40 పేజీలు, 1/8 డెమీ, ప్రతులకు : తెలుగు భాషోద్యమ సమితి, తిరుపతి. సెల్ : 9866365827, 9948107872
- **వామనపాదం** – కమండలీకరణ – ఒరిస్సా, భైంసా, వటోలీ ఘటనల విశ్లేషణ– విరసం ప్రచురణ – 44 పేజీలు, 1/8 డెమీ, రు.15, ప్రతులకు : సహచర బుక్‌మార్క్; దిశాపుస్తక కేంద్రం; నవోదయ బుక్‌హౌస్; కుశల పుస్తకనిలయం
- **శ్రీ మధుసూదన శతకము** – మంగ్లారపు దివాకర్ – 25 పేజీలు, 1/8 డెమీ, రు. 20, ప్రతులకు : ఎం. దివాకర్, వెంకటాద్రిపేట్, నిర్మల్, ఆదిలాబాద్; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో
- **తెలంగాణ తెలుగువారు నేల వెలుగువారు** – శతకం – మునుగోటి కృష్ణమూర్తి – నవ్య సాహిత్య పరిషత్ ప్రచురణ – 24 పేజీలు, 1/8 డెమీ, రు. 10, ప్రతులకు : మునుగోటి కృష్ణమూర్తి, మంటప హనుమాన్ మందిర్ వీథి, వేములవాడ, కరీంనగర్ – 505 302
- **స్వప్న సత్యం** – కవితా సంపుటి – డి. రామచంద్రరాజు – 60 పేజీలు, 1/8 డెమీ, ప్రతులకు : శ్రీమతి డి. సుజాత, డోర్ నెం. 4–6–25, మిద్దెమీద, రిజర్వాయర్ కాలని, తిరుపతి. సెల్ : 9908324214, 9849904514
- **వృద్ధాప్యంలో తల్లిదండ్రులు** – వ్యాసాలు, కవితల సంకలనం – సమన్వయం : దోనేపూడి బాలకృష్ణ – దోనేపూడి ప్రచురణలు – 166 పేజీలు, 1/8 డెమీ, రు. 40, ప్రతులకు : దోనేపూడి బాలకృష్ణ, ఇ.నెం. 1–1–345, రోడ్ నెం.3, వినాయకనగర్, నిజామాబాద్. సెల్: 9441631645; ప్రజాశక్తి, దిశ, సహచర, నవోదయ, విశాలాంధ్ర పుస్తక షాపులలో











మన రాష్ట్రంలో గత రెండు దశాబ్దాలుగా ప్రైవేట్ విద్యారంగం విస్తృతంగా పెరుగుతున్నది. ప్రభుత్వ విద్యాలయాల్లో కొరవడిన వసతులు, ప్రభుత్వ ద్వంద్వ విధానాలు, ఉదాసీనత వెరసి ప్రైవేట్ స్కూళ్ల స్థాపనకు దారులు సుగమం కావడం చూస్తున్నాం. ఇక్కడ ఆటపాటల్లేవు, కేవలం పుస్తకాల పురుగుల్ని తయారుచేసి తీవ్ర ఒత్తిళ్ల మధ్య సృజనాత్మకతను కోల్పోయి యంత్రాల్లా తయారవుతున్న విద్యార్థుల్ని చూస్తున్నాం. ప్రభుత్వం స్వయంగా నిర్ణయించిన నియమ నిబంధనలు పాటిస్తే ఈ ప్రైవేట్ స్కూళ్లు ఎనభై శాతం మూతపడతాయి. ప్రభుత్వ పాఠశాలలు ఇంకా అందుబాటులోకి వచ్చి పేద,బడుగు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే అవకాశముంది. విద్యారంగానికి ఉపయుక్తంగా ఉండే వ్యాసాలు 'వీక్షణం'లో రావాలి.

– ఎనిశెట్టి శంకర్
నిజామాబాద్

త్రిభాషా ప్రాంతమైన కుప్పంలో ద్రావిడ భాషీయుల మధ్య భావసమైక్యతను పెంపొందించే లక్ష్యంతో 1997లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పింది. 2005 నుండి ఈ విశ్వవిద్యాలయం అనుసృజన, ప్రసారంగాల పేరిట రెండు విభాగాలను ప్రారంభించి అనువాద ప్రచురణ కార్యక్రమాలను ఉద్యమప్రాయంగా నిర్వహిస్తున్నది. ప్రధాన ద్రావిడ భాషలైన తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటుగా తుళు, ఆంగ్ల భాషలలో సైతం ద్రావిడ భాషా సంబంధితమైన గ్రంథాలను ప్రచురిస్తున్నది. ద్రావిడ సంస్కృతి అధ్యయన, అభ్యసన సంస్కృతి అని నిరూపిస్తున్నది. విశ్వవిద్యాలయ ప్రచురణలుగా ఇటీవలి కాలంలో వెలువడిన గ్రంథాలు మీ పత్రికకు సమీక్షార్థం పంపుతున్నాం. మీ పత్రికకు తెలుగు సమాజంలో ఉన్న గౌరవాదారాలు ఎంతో ప్రత్యేకమైనవి. 'వీక్షణం'కు పంపుతున్న గ్రంథాలను సమీక్షింప చేసి విశ్వవిఖ్యాతులయినవారి కృషిని పదిమందికి తెలియపరచగలరని ఆశిస్తూ....

– డా. ఆర్. సీతారామారావు
కుప్పం

నేను వీక్షణం పాఠకుడినని చెప్పడానికి గర్విస్తున్నాను. స్థానిక, ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ విషయాల గురించి సమగ్ర సమాచార మందించే వీక్షణం పత్రికంటే మాకు చాలా ఇష్టం. అన్ని రంగాలకు సంబంధించిన విశ్లేషణలతో కూడిన వ్యాసాలు, పరిశీలనలతో కూడిన జీవన చిత్రణలు ఎంతో ఉపయోగరంగా ఉంటున్నాయి.

– జొజ్జ సురేష్
వరంగల్

వీక్షణం వీక్షించి ఒకింత ఆశ్చర్యానికీ, ఆలోచనకూ గురయ్యాను. ఇంతకాలం నేను ఈ పత్రికను విశ్లేషణాత్మకంగా చూడనందుకు బాధకు లోనయ్యాను. అద్భుతమైన సామాజిక చైతన్యంతో పాఠకులను ఆలోచింపజేసే విధంగా వ్యాసాలతో సాగిన 'అక్షర వీక్షణం' సమాజాన్ని ఎక్స్‌రే తీసిన విధంగా ఫీలైనాను. నవంబర్ వీక్షణంలో వరవరరావుగారి వ్యాసంలో ముస్లిం మైనారిటీపై, దళిత, క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై స్పందిస్తూ రాజకీయాలు అరాచక శక్తులతో కలిసి దాడులు బహిరంగంగా అధికార పక్షాలు చేయిస్తున్నప్పటికీ ఈ ఘోరాన్ని ఖండించలేని, వీటిని అదుపులో పెట్టలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, నగ్న సత్యాలను ఆవిష్కరించిన తీరు పాఠకులకు విషాదానికి గురిచేస్తోంది. మన దేశంలో ప్రజాస్వామ్యం ఇంకా బతికేఉందా?! అన్న ఆలోచన రాకమానదు. వరవరరావుగారికి నమస్సులు! ఎన్‌జిఒ సమాచారం ఎడిటర్ అనిసెట్టి శాయికుమార్ వ్యాసం 'ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్య వ్యవస్థలు' మన రాష్ట్రంలో ప్రవేశపెట్టవలసిన విప్లవాత్మక మార్పులను సూచించిన విధం గొప్పగా ఉంది. మన రాష్ట్రాన్ని పాలిస్తున్న ఐఏఎస్ అధికారులకు, ప్రభుత్వ ప్రతినిధులకు ఈ ఆలోచనలు ఎందుకు రావు అన్న ప్రశ్న ఉదయిస్తుంది. ఈ మార్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాల అమలు నిండు కుండలా కాక చిల్లుకుండగా మారటాన్ని రచయిత చక్కగా ఆవిష్కరించారు. అదే విధంగా వీక్షణంలోని ప్రతివ్యాసం నాణేనికి రెండోవైపు చూపించిన విధం విశ్లేషణాత్మకంగా, విప్లవాత్మకంగా సాగాయి. పత్రికని ఇంకా ప్రజల్లోకి తీసుకుపోవలిసిన అవసరం ఉంది. అదే విధంగా ఒకటి రెండు పేజీలు అభ్యుదయ కవిత్వానికి, వ్యాసానికి కేటాయిస్తే పాఠకులు పెరిగే అవకాశం ఉంది. ఆలోచించగలరు! ఒక నిబద్ధతతో సామాజిక దృక్పథంతో సాగిన వీక్షణానికి నా ఓటు!

– సిరికొండ నరసింహరాజు
నాగార్జునసాగర్

గమనిక:
వీక్షణం నవంబర్ 2008 సంచికలో కె.వి. కూర్మనాథ్ గారి 'బయటపడ్డ ప్రపంచీకరణ మోసం' వ్యాసంలో 31వపేజీలో రైట్ కాలమ్ 11వ లైన్‌లో 'ద్రవ్యల్బోణాన్ని అమాంతం పెంచింది' అని కాక 'వడ్డీ రేటును అమాంతం పెంచింది' అని సరిచూసుకోగలరు. అలాగే, నవంబర్ సంచికలో సాంకేతిక లోపాలవల్ల అచ్చుతప్పులు ఎక్కువగా దొర్లాయి. పొరపాటుకు చింతిస్తున్నాం.
– సంపాదకులు

హిందూ వర్ణ వ్యవస్థలో, ఒక ప్రధానమైన విష వలయం కులం. అలాంటి అంటరాని కులాల్లో ఆంధ్రప్రదేశ్‌లో దొంబర/దొమ్మర కులం ఒకటి. తరతరాలుగా అవమానించబడుతూ, సమాజం నుండి వెలివేతను మౌనంగా భరిస్తూ వేదనకు గురి అవుతున్న కులం దొమ్మర కులం. వీరు మన రాష్ట్రం అంతా వ్యాపించి ఉన్నారు. పూర్వం వీరి జీవనం దొమ్మర గడి (దొమ్మర ఆటా) వేస్తూ సంచార జీవనం సాగించేవారు. (నేటి ఆధునిక సర్కస్‌కు దొమ్మర ఆట మూలం). క్రమంగా ఆదరణ (దొమ్మర ఆటకు) తగ్గడంతో పొట్ట కూటికోసం దొమ్మర స్త్రీలు వ్యభిచారులుగా మారడం ఒక బాధాకర పరిణామం. కొద్దిమంది ఊరిచివర్లో నివాసం, చెక్క దువ్వెనలు తయారుచేయడం, పందులపెంపకం కూడా చేసేవారు. వృత్తి మానివేసిన వ్యభిచారులనే ముద్రతో నేటికీ పోలీసువేధింపులు మామూలే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకే కులాన్ని రెండుగా విభజించి అత్యధిక శాతం దొమ్మర్లకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అన్యాయం చేసింది. దొంబరను ఎస్.సి. షెడ్యూల్ కులంగా, దొమ్మరను బి.సి.– ఎ. వెనకబడిన తరగతులు గ్రూప్ 'ఎ'గాను గుర్తించింది. ఈ సాంకేతిక లోపం కారణంగా రెవిన్యూ అధికారులు సొంత వ్యాఖ్యానాలు చెపుతూ అభివృద్ధి ఫలాలకు దూరంగా నెడుతున్నారు. వాస్తవానికి ప్రాంతానికి ప్రాంతానికి మధ్య ఉచ్చారణలో తేడా ఉంటుంది అనేది అందరు గుర్తించాల్సిన అంశం. ప్రఖ్యాత చరిత్ర కారుడు సురవరం ప్రతాపరెడ్డి గారు, తన ఆంధ్రుల సాంఘిక చరిత్రలో దొమ్మరి, వారిని దోంబ, దొంబ అని కన్నడులంటారని డోంబర్ అనేదే దొంబర – దొమ్మర – దొమ్మరి అయి ఉండునని పేర్కొన్నారు.

అలాగే సాంకేతిక ఉచ్చారణ దోషాల్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి దొంబర, దొమ్మర రెండు వేరు వేరు కులాలు కాదని, రాష్ట్రం అంతటా వీరిని షెడ్యూల్డ్ కులంగా గుర్తించాలని కోరుతున్నాం.

మా డిమాండ్స్ : 1. రాష్ట్రంలో దొంబర/దొమ్మర కులాన్ని ఒకటిగా గుర్తించి రాష్ట్రం మొత్తం మీద ఈ కులాన్ని ఎస్.సి.లుగా గుర్తిస్తూ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి; 2. దొమ్మర్లలో వ్యభిచారం జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి వ్యభిచారాన్ని నిర్మూలిస్తూ, వారికి ప్రత్యేక పునరావాస కేంద్రాలు స్థాపించి, వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి; 3. దొమ్మర్లకు ప్రత్యేక కార్పోరేషన్ స్థాపించి వారి విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలి; 4. రాష్ట్రంలో ఉన్న దొమ్మర్ల జనాభా సర్వే చేయించి, జనాభా నిష్పత్తి ప్రకారం గ్రామస్థాయి నుండి స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ చట్ట సభలలో నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలి; 5. వ్యభిచారానికి దూరంగా జీవిస్తూన్న వారిపై పోలిస్ వేధింపులు అరికట్టాలి; 6. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న దొమ్మర్లకు రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలి. వ్యవసాయానికి విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలి; 7. దొమ్మర్లందరికి తెల్ల రేషన్‌కార్డులు, ప్రభుత్వ వసతి గృహాల్లో కొన్ని సీట్లు కేటాయించాలి; 8. గ్రామాల్లో వున్న పూరి గుడిసెల్లో నివసించే దొమ్మర్లకు పక్కా గృహాలు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలి; 9. క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్న (గుడుంబ తయారీ, దొంగసారా, వ్యభిచారం, దొంగతనాలు) వారి సంస్కరణకు, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి.

– డి. సుధాకర్
కూడేరు

ఇటీవల కాలంలో మన ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు మానవతా విలువలు కోల్పోయి అసాంఘీకంగా మారిపోతున్నాయి. అందుచేత తిరిగి సాంఘిక, నైతిక విలువల పునరుద్ధరణకు కృషి ప్రారంభం కావాలి. ఆ దృష్టితో నేను ఈ మధ్య వర్ణాంతర వివాహ కుటుంబాలను సమాజానికి పరిచయం చేస్తూ ఒక పుస్తకం ప్రచురించడానికి బాధ్యత తీసుకున్నాను. దీని గురించి నేను ప్రచురించిన విజ్ఞప్తిని

(మిగతా 44వ పేజీలో...)

టీచర్ల సమ్మె

రాష్ట్రంలో ఉపాధ్యాయులు తమ డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ అక్టోబర్ 26 నుంచి సమ్మె చేపట్టారు. తమ ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం నుంచి సానుకూలత కనిపించకపోవడంతో సమ్మె అనివార్యమైనట్లు ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రకటించింది. జాక్టోలో 21 ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. జిల్లా పరిషత్, ప్రభుత్వ, మునిసిపల్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ఈ సమ్మెలో పాల్గొన్నారు. ప్రధాన డిమాండ్లు నెరవేరకుండానే కొన్ని సంఘాలు వైదలగడంతో నవంబర్ 3న సమ్మె విరమించారు.

చేనేత సంక్షోభానికి వ్యతిరేకంగా ధర్నా

చేనేత రంగాన్ని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికలలో ఓడిస్తామంటూ నేత కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు అక్టోబర్ 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేపట్టాయి. చేనేత, జౌళి శాఖను విడగొట్టి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టి.డి.పి., టి.ఆర్.ఎస్., సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి., ఎన్.టి.పి., పి.ఆర్.పి. పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నలుగురు మావోయిస్ట్ నేతల మృతి

రాష్ట్రంలోని విజయనగరం, గుంటూరు జిల్లాలలో అక్టోబర్ 29న జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం రావికోలను ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సిపిఐ (మావోయిస్ట్) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి వల్లూరు వెంకటరావు (50) అలియాస్ మస్తాన్‌రావు అలియాస్ ఎం.ఆర్. అలియాస్ కైలాసంతో పాటు రామతోటి జయకుమార్ అలియాస్ రమణ అలియాస్ రమేష్ చనిపోయారు. గుంటూరు జిల్లా బొల్లపల్లి మండలం రేమిడిచర్ల సమీపంలోని నల్లమల అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తోట గంగాధరరావు అలియాస్ రాంచందర్, అలియాస్ ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు జయ అలియాస్ అరుణలు చనిపోయారు.

విద్రోహ దినంగా నవంబర్ 1

నవంబర్ 1 రాష్ట్ర అవతరణ దినాన్ని తెలంగాణ ప్రాంత ప్రజలకు విద్రోహ దినంగా పేర్కొంటూ తెలంగాణ పార్టీలూ ప్రజాసంఘాలూ రాస్తా రోకోలు, దిగ్బంధాలూ చేపట్టాయి. తెలంగాణకు రాజకీయ పార్టీలన్నీ అనుకూలమని ఇక తేల్చాల్సింది కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి.లతో పాటు తెలంగాణ విద్యావంతుల వేదిక, ఐక్య కార్యాచరణ సమితి, ఆర్య సమాజం తదితర సంస్థలు ఈ ధర్నాలలో పాల్గొన్నాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో సహా జిల్లాల్లో పలుచోట్ల పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జిలు ధరించి మంత్రుల ఘేరావ్‌లు, ప్రదర్శనలు చేపట్టారు.

ఆంధ్రజ్యోతి పై మళ్లీ దాడి

ఆంధ్రజ్యోతి కార్యాలయంపై ఎం.ఆర్.పి.ఎస్. కార్యకర్తల దాడిని మరిచిపోకముందే ఇప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పత్రిక కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఆంధ్రజ్యోతిలో అచ్చవుతున్న 'రాజశేఖర చరిత్రం' కథనానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆంధ్రజ్యోతి కార్యాలయంపై నవంబర్ 2న దాడిచేశారు. పత్రిక ప్రతులను తగులబెట్టడమే కాక, కార్యాలయంలోకి చొరబడే ప్రయత్నం చేశారు. ఇలాంటి కథనాలు ప్రచురిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

తెలుగుదేశం యువగర్జన

గుంటూరు పట్టణానికి పద్నాలుగు కిలోమీటర్ల దూరంలోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న విశాల మైదానంలో నవంబర్ 5న తెలుగుదేశం పార్టీ 'యువగర్జన' సభ నిర్వహించింది. ఈ సభలో హరికృష్ణ, సినీ నటులు బాలకృష్ణ, కళ్యాణ్‌రాం, తారకరత్న, ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో సహా టి.డి.పి. నేతలంతా పాల్గొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలలనుంచి దాదాపు పది లక్షలకు పైగా జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో నలభై శాతం సీట్లు యువతకు కేటాయిస్తామని చంద్రబాబు చెప్పారు. ఇంకా అనేక ఎన్నికల వాగ్దానాలు చేశారు.

తెలంగాణ, రాయలసీమలలో చిరంజీవి పర్యటన

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో రెండోవిడతగా అక్టోబర్ 30న ప్రారంభమైన చిరంజీవి ప్రజాఅంకిత యాత్ర నవంబర్ 6న భద్రాచలంలో ముగిసింది. ఈ ఎనిమిది రోజుల యాత్ర ఇరవై ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆరు వందల కిలోమీటర్ల మేర సాగింది. సామాజిక తెలంగాణ సాధనే ప్రజారాజ్యం అంతిమ లక్ష్యం అన్న ప్రకటనతో చిరంజీవి పర్యటన ముగిసింది. అలాగే నవంబర్ 16 నుంచి 21 వరకు చిరంజీవి రాయలసీమలో పర్యటించారు.

వంద రోజుల్లో తెలంగాణ

బిజెపి విజయ్ సంకల్ప్ యాత్రలో భాగంగా సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నవంబర్ 13న జరిగిన బహిరంగ సభలో ఆ పార్టీ అగ్రనేత, ప్రధాని అభ్యర్థి ఎల్.కె. అద్వాని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'మేం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోపు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెడతామని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తీరుతామని' అన్నారు. ఎన్.డి.ఎ. అధికారంలో ఉన్నప్పుడే ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

వాన్‌పిక్‌ను రద్దు చేయాలి

వాన్‌పిక్ ప్రాజెక్ట్ పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వ సహకారంతో ప్రైవేట్ కంపెనీలు దోపిడీ చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా సెజ్‌లు, కారిడార్‌లకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా వాన్‌పిక్ ప్రాజెక్ట్ రద్దు కోరుతూ ప్రకాశం జిల్లా చీరాలలో నవంబర్ 9న భారీర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో టి.ఆర్.ఎస్., టి.డి.పి., సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి., ఎన్.టి.పి., పి.ఆర్.పి., రిపబ్లికన్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. జి.ఒ. 34 మాత్రమే కాకుండా ప్రభుత్వం అన్ని రకాల భూసేకరణ జి.ఒ. లను రద్దుచేసేంతవరకు పోరాటం కొనసాగించాలని పలువురు అభిప్రాయ పడ్డారు. వీ

వేలాదిమంది ఆదివాసులను, రైతులను నిర్వాసితులను చేయడమే కాకుండా పర్యావరణాన్ని విధ్వంసం చేసే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం గురించి చెపుతున్నారు **ఎం. నాగరత్నం**

బాక్సైట్, కోస్తా కారిడార్ యుద్ధం

ఉత్తరాంధ్రలోని మన్య ప్రాంతంలో ఏడు వందల మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి. వీటిని వెలికితీసే ప్రైవేట్ రంగ పరిశ్రమలకు అప్పగించడానికి కుదుర్చుకున్న పద్దెనిమిది వేల కోట్ల రూపాయల విలువ చేసే ఒప్పందాలు ఒకపక్క 250 ఆదివాసి గ్రామాలు, పర్యావరణానికీ, ఆదివాసుల జాతి సంస్కృతులకూ, అరుదైన గుడ్లగూబలకు ముప్పు మరోపక్క, ఇంకోవైపున కోస్టల్ కారిడార్ పేరిట నాలుగు జిల్లాల తీరప్రాంత పరిధిలో లక్షన్నర ఎకరాల పంటభూములను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుండటంతో నిరసన వ్యక్తమవుతోంది. దీనివల్ల రైతులతో పాటు, మత్స్యకారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం కలుగుతోంది. పరిశ్రమలు ఏర్పాటయి ఉద్యోగాలు లభించే మాట ఎలా ఉన్నా వేలాదిమంది ప్రస్తుత ఉపాధికి ముప్పు కలుగుతుందన్న భయం తీరప్రాంత వాసుల్లో ఉంది. దీంతో కోస్టల్ పెట్రో కారిడార్ ఏర్పాటుకు నిరసనగా ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇవి ఉత్తరాంధ్రలో నెలకొన్న పరిస్థితులు.

సహజ సంపదలకు నిలయమైన తూర్పు కనుమల్లోని మన్య ప్రాంతంలో లభిస్తున్న ఖనిజాల్లో విలువైనది బాక్సైట్. బాక్సైట్ నిక్షేపాలు అనేక సంవత్సరాల కిందట బైటపడ్డాయి. వీటిని వెలికితీయడానికి తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. అయితే ఆదివాసుల నుండి, ప్రజాసంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఈ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. అయితే రాష్ట్రంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రయత్నాలు కార్యరూపం దాల్చాయి. బాక్సైట్ నిక్షేపాలను బయటకు తీయాలన్న పట్టుదలతో ప్రభుత్వం చురుగ్గా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ప్రభుత్వ చర్యలకు ఊహించినట్టుగానే ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం కావడం ప్రారంభించింది. బాక్సైట్ తవ్వకాలను ఆదివాసులు, ప్రజాసంఘాలు, మావోయిస్టులు సైతం తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఏదో విధంగానైనా నచ్చచెప్పవచ్చున్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు కదిలి, బాక్సైట్‌ను ముడి పదార్థంగా ఉపయోగించి పనిచేసే సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకొంది. ఒపి జిందాల్ గ్రూప్‌కి చెందిన జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్ లిమిటెడ్‌తోనూ, సౌదీ అరేబియాకు చెందిన రస్-అల్-ఖైమా తోనూ ప్రభుత్వం అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకొంది. ఈ రెండు ఒప్పందాల విలువ దాదాపు పద్దెనిమిది వేల కోట్ల రూపాయలని అధికార వర్గాలంటున్నాయి. బాక్సైట్ నిక్షేపాలు విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ఉన్న 27 కొండల్లో నిక్షిప్తమై ఉన్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతంలోకి వచ్చే ఈ ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలను చేపట్టడానికి రాజ్యాంగపరంగా ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు ఎలాంటి అధికారం లేదు.

దీంతో ప్రభుత్వం బాక్సైట్ నిక్షేపాలు తవ్వితీయడానికి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు అధికారం ఇచ్చింది. వాస్తవంగా ప్రభుత్వం కూడ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసేతరునిగానే, ప్రైవేట్ వ్యక్తిగానే పరిగణించాలనీ రాజ్యాంగ ధర్మాసనం (సుప్రీం కోర్ట్) పేర్కొంది. తను రూపొందించిన చట్టాలను తానే తుంగలోతొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. పైగా ప్రైవేట్ సంస్థలకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ బాక్సైట్ సరఫరా చేస్తోంది. దీనికోసం ఏర్పాటైన సంస్థల్లో ఖనిజాభివృద్ధి సంస్థకు 51 శాతం వాటా లభిస్తుందని, రాష్ట్రానికి రావలసిన ఆదాయం లభిస్తుందని పాలకవర్గాలంటున్నాయి. అయితే బాక్సైట్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పార్టీలు, సంస్థలు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆదివాసులు దెబ్బతింటారనీ పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని అంటున్నారు.

బాక్సైట్ నిక్షేపాలున్న 27 కొండల్లో దాదాపు 270 ఆదివాసీ గ్రామాలు ఉన్నాయి. తవ్వకాలను ప్రారంభించడానికి ఈ గ్రామాలన్నీ ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ గ్రామాల్లో భగత, కువ్వి, కొండదొర, నూకదొర తెగలకు చెందిన ఆదివాసులు నివసిస్తున్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో జీవించడానికి అలవాటు పడిన వీరిని ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల వారి సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు దెబ్బతింటాయి. బాక్సైట్‌ను వెలికి తీయడానికి కొండలను తవ్వాలి. దీనివల్ల పర్యావరణానికి భంగం కలుగుతుంది. ఆదివాసీ ప్రాంతం నుండి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో జీవనదులు ప్రవహిస్తున్నాయి. తవ్వకాల వల్ల ఈ నదులు కలుషితమయ్యే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో బాక్సైట్ తవ్వకాలు చేపట్టడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ఏజెన్సీ ప్రాంతంలో దట్టంగా పెరిగిన అడవులను తొలగించాల్సి ఉంటుంది. వీటిలో దాదాపు పది వేల వరకు భారీ వృక్షాలు ఉన్నాయని పర్యావరణ నిపుణులు అంచనా వేసారు. నిబంధనల ప్రకారం నాశనమయ్యే అడవుల స్థానంలో కొత్తగా అడవులను పెంచడానికి, నాశనమయ్యే భారీ వృక్షాల విలువ తదితర అంశాల వల్ల రాష్ట్రానికి దాదాపు 1500 కోట్ల రూపాయల

నష్టం వాటిల్లుతుంది. భూసారం తగ్గిపోవడం వల్ల కలిగే నష్టాన్ని అంచనా వేయడం అసాధ్యం. అయితే రాష్ట్ర ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలతో ముందుకు వెళ్ళాలని నిర్ణయించింది. బాక్సైట్ వెలికి తీయడం వల్ల ఆదివాసులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని చెబుతోంది. ఆదివాసులను ఒప్పించి లేదంటే బలప్రయోగం ద్వారానైనా వారిని అడవుల నుంచి బయటకు పంపడానికి రంగం సిద్ధం చేస్తున్నది. ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్న సంఘాలు ఉద్యమాలను ఉధృతం చేయడానికి సిద్ధమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో విశాఖ మన్యం మరోసారి రాజుకుంటోంది. ఎట్టి పరిస్థితిలోనైనా బాక్సైట్ వెలికి తీయాలని ప్రభుత్వం, వాటిని అడ్డుకోవడానికి ఆదివాసులు, ప్రజాసంఘాలు, ఉద్యమ పార్టీలూ సిద్ధమవుతున్నందున పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కోస్టల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నాలు

కోస్తా తీరం పేరు చెబితే – పచ్చదనంతో కళకళ్లాడే పంటపొలాలు, కొబ్బరితోటలు కళ్లముందు కదలాడుతాయి. కోస్టల్ పెట్రో కారిడార్ రూపంలో ఈ అందమైన దృశ్యాలకు ముప్పు ముంచుకొస్తోంది. రెండేళ్ల కిందటనే కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుండి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. వీటన్నింటినీ తోసిపుచ్చి ఫిబ్రవరి రెండవ వారంలో మొదటిదశ నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లోని తీరం వెంబడి నిర్మించి ఈ రోడ్డును మొదటి దశలో విశాఖజిల్లా భీమిలి నుంచి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ వరకూ వేస్తారు. ఇందుకు సంబంధించిన సన్నాహాలు మొదలయ్యాయి. ఇక్కడే కారిడార్ నిర్మించడానికి నీటి లభ్యతే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పెట్రో రసాయన పరిశ్రమలకు నీరు చాలా అవసరం. పోలవరం ఎడమకాల్వ, ఏలేరు, గోదావరి కాల్వల ద్వారా నీరు లభించే అవకాశం ఉండటంతో ఇక్కడ పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపుదిద్దుకుంటున్నాయి.

మరి ఆహార భద్రత

రాష్ట్ర వ్యాప్తంగా 1.07 కోట్ల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగవుతుండగా, ఇందులో ఆహార పంటల విస్తీర్ణం 78.83 లక్షల హెక్టార్లు. కోస్టల్ కారిడార్ పేరిట ఇందులో 1.50 లక్షల ఎకరాలకు ఎసరుపెట్టి వేలాదిమంది రైతులను విస్థాపితులను చేయనున్నారు. ఇవన్నీ వ్యవసాయ భూములే. ఇందులో ప్రధాన పంట వరి. కొబ్బరి, చెరకు పంటలది తర్వాతి స్థానం. ప్రస్తుతం విశాఖ జిల్లాలో 3.31 లక్షల టన్నులు, తూర్పు గోదావరి జిల్లాలో 15.09 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. పెట్రో కారిడార్ నిర్మాణంతో ఈ ఉత్పత్తులు గణనీయంగా తగ్గుముఖం పట్టే ప్రమాదముంది. దీనివల్ల తీవ్రమైన ఆహారధాన్యాల కొరత ఏర్పడి ఆహార భద్రతకు ముప్పు తప్పదు. ఫలితంగా ప్రజలు కరువు కాటకాలకు బలై బతుకు జీవుడా అని పొట్టచేత బట్టుకొని వలసపోయే ప్రమాదం ఉంది.

మత్స్య సంపద మాటేమిటి

ఇప్పటికే కోస్తా తీరంలో వందల సంఖ్యలో రసాయన ఇతర పరిశ్రమలున్నాయి. వీటినుండి వెలువడే కాలుష్యం వ్యర్థాల వల్ల మత్స్యసంపదకు నష్టం వాటిల్లుతోంది. క్రిమిసంహారక అవశేషాలున్నాయంటూ విశాఖ నుంచి ఎగుమతి అయిన రొయ్యలను గతంలో విదేశాలు తిప్పి పంపించాయి. పరిశ్రమలు అధికంగా ఉన్న ప్రాంతంలో లభించే చేపలు తినడానికి ప్రజలు పెద్దగా ఇష్టపడటం లేదని మత్స్యకారులు చెబుతున్నారు. రసాయన పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం, వ్యర్థాల కారణంగా చేపలు, తాబేళ్లు మిగిలిన జీవరాశులు మృత్యువాత పడి ఒడ్డుకు కొట్టుకు వస్తున్నాయి. కారిడార్ నిర్మాణం పూర్తయితే వందల సంఖ్యలో ఉన్న రసాయన పరిశ్రమలు వేలకు చేరతాయి. కాలుష్యం అదే స్థాయిలో పెరిగే ప్రమాదముంది. అప్పుడు మత్స్య సంపద మాటేమిటి? విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల నుంచి మత్స్యసంపద పెద్ద ఎత్తున విదేశాలకు ఎగుమతి అవుతోంది. దీనివల్ల ప్రభుత్వానికి విదేశీ మారకద్రవ్యం సమకూరుతోంది. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందన్నది ప్రశ్నార్థకమే.

ఆహార ఉత్పత్తులకు, మత్స్యసంపదకు, ప్రజలకు ముప్పుగా పరిణమించనున్న కోస్టల్ పెట్రో కారిడార్ ఏర్పాటుపై నిరసన తీవ్రమవుతోంది. రైతులు, మత్స్యకారులు, వివిధ ప్రజాసంఘాలు ఏకమై కోస్టల్ కారిడార్ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా మొదటి దశ కారిడార్ ఏర్పాటవుతున్న గ్రామాల మీదుగా ఇప్పటికే జాతా నిర్వహించారు. అటు మన్యంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా, ఇటు మైదాన ప్రాంతంలో కోస్టల్ కారిడార్ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక సంఘాలు, మేధావులు ఉమ్మడిగా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది. వీ

అసహజ మరణాలు నమోదు చేద్దాం!

ఆగస్ట్ 2006 నుంచి వీక్షణంలో అసహజ మరణాల సూచి ప్రారంభించాం. మన చుట్టూ అసహజంగా చనిపోతున్న రైతులు, చేనేత కార్మికులు, వరకట్న మరణాలు, రకరకాల ప్రమాదాలలో చనిపోతున్నవారు, వైద్యం అందక, ప్రకృతి వైపరీత్యాలతో మరణిస్తున్నవారు, హత్యలు ఇలా అనేక సామాజిక రంగాలనుంచి మరణిస్తున్నవారి సంఖ్యను నమోదు చేయడమే ఈ శీర్షిక ఉద్దేశ్యం. ఏయే సామాజిక, రాజకీయార్థిక కారణాలతో చనిపోతున్నారో పరిశోధన చేయాల్సి ఉంది. ఇప్పటికే 15 జిల్లాల నుంచి మాకు ఈ సమాచారం అందుతోంది. ఇంకా **కడప, కర్నూలు, అనంతపురం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, వరంగల్** జిల్లాల నుంచి అసహజంగా చనిపోతున్న వారి సమాచారం అందాల్సి ఉంది. మేము చేస్తున్న ఈ ప్రయత్నంలో మీరూ పాలుపంచుకోవచ్చు. దీనికి పారితోషికంగా వీక్షణం ప్రతిని పంపిస్తాం.

ఆసక్తి గలవారు వివరాలకై సంప్రదించండి : వై. **రామచంద్రం** (సర్క్యులేషన్ మేనేజర్) ఫోన్ నెం. 9949391028

– సంపాదకులు

ఇప్పటి అమెరికా ఆర్థిక సంక్షోభానికి పునాది పెట్టుబడిదారీ వ్యవస్థేనని చెపుతూ 1930ల నాటి సంక్షోభంతో పోల్చి విశ్లేషిస్తున్నారు **పి. భరత్**

అమెరికా ఆర్థిక పతనం

1930లలో వచ్చిన ఆర్థిక మాంద్యం తరువాత అమెరికా నేడు అత్యంత దుర్భరమైన ఆర్థిక సంక్షోభానికి లోనయింది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుంచి కొనసాగిన స్వేచ్ఛా మార్కెట్ వైఫల్యానికి ఈ సంక్షోభం ప్రాతినిధ్యం వహిస్తుంది. అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ, స్టాక్‌మార్కెట్‌లు కూలిపోవడంతో మరోసారి సుదీర్ఘమైన, లోతైన సంక్షోభానికి తలుపులు తెరుచుకున్నాయి. ఈ సంక్షోభం పెట్టుబడిదారీ వ్యవస్థ తరుచూ ఎదుర్కొనే సాధారణమైన సంక్షోభాల వంటిది కాదు. సరుకుల చలామణికీ, వాణిజ్య పెట్టుబడికీ, ఇతర ఆర్థిక కార్యకలాపాలకూ డబ్బును పంపిణీ చేసే ఫైనాన్స్ రంగంలో ఏర్పడిన సంక్షోభం. దీనికి ప్రత్యామ్నాయం లేదు అని ప్రభోదించిన స్వేచ్ఛామార్కెట్‌కు, ప్రభుత్వపాత్ర, నియంత్రణతప్ప వేరొక ప్రత్యామ్నాయం లేదు అని ఈ సంక్షోభం తెలియజేసింది.

గత నెలలో స్టాక్ మార్కెట్ ఏడు ట్రిలియన్ డాలర్ల కన్న ఎక్కువగా నష్టపోయింది. కేవలం అక్టోబర్ 15 ఒక్క రోజునే 1.1 ట్రిలియన్ డాలర్లలను కోల్పోయింది. అక్టోబర్ మధ్యకాలంలో ఇరవై ఏడు ట్రిలియన్ డాలర్ల నష్టంతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. పెన్షన్ నిధులను 2.5 ట్రిలియన్ డాలర్లను కోల్పోయింది. బ్యాంకులు ప్రస్తుతానికి ఏడు వందల బిలియన్ డాలర్లను నష్టపోయాయి. ఈ నష్టం 1.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆర్థికవేత్తల అంచనా.

ఈ సంక్షోభం వలన అనేక కంపెనీలు దివాలా తీసాయి. ముప్పై నుంచి నలభై బిలియన్ల డాలర్లతో మూలధనీకరించబడిన లెమన్ బ్రదర్స్ దివాలా తీసింది. 150 నుంచి 200 బిలియన్ డాలర్లతో మూల ధనీకరించిన ఎ.ఐ.జి. నష్టపోయి 123 బిలియన్ డాలర్ల ప్రభుత్వ సహాయంతో కొనసాగుతోంది. ఇది పరపతి కోరల మధ్య నలుగుతున్న సంక్షోభం. బ్యాంక్‌లు, ఇతర ఫైనాన్స్ సంస్థలు ఈ విషపూరిత రుణాల (టాక్సిక్ డెట్) వలన నిలబడలేని స్థితికి చేరుకున్నాయి. ఈ పరపతి క్షీణప్రభావం ప్రపంచ ఫైనాన్స్‌రంగంపై తీవ్ర పరిణామాలను చూపుతోంది.

'లాభం' అనే పెట్టుబడిదారీ చలన ప్రేరకంతో వేగంగా వృద్ధిచెందుతూ దూసుకుపోతున్న అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థ గృహమార్కెట్ విఫలమవడంతో నేలకూలింది. ఈ సంక్షోభానికి గృహ మార్కెట్ ఉత్ప్రేరకంలాంటిది. ఇది కొనసాగుతూనే ఉంటుంది, కాని అంతమయ్యేది కాదు. ప్రస్తుతం గృహధరలు 23 శాతానికి పడిపోయాయి. కాలిఫోర్నియా, నెవేడా, ఫ్లోరిడా, డెట్రాయిట్ నగరాలలో మరీ క్షీణస్థితికి చేరుకున్నాయి. దాదాపుగా 1/6వ వంతు గృహాలు నష్టాలలో మునిగిపోయాయి. గృహ విలువ కన్న వాటి తనఖా విలువ ఎక్కువగా ఉండటం వలన మిలియన్ల కొద్ది గృహాలు అమ్ముడుపోలేని స్థితికి చేరుకున్నాయి. నాలుగు మిలియన్ గృహాలు వాటి తనఖా ఆస్తిని విడిపించుకునే హక్కును కోల్పోయాయి.

ఈ తిరోగమనానికి ముందే తాత్కాలిక ఉద్యోగులను తొలిగించి నందున నిరుద్యోగం 6.1 శాతానికి చేరుకుంది. ఇది వచ్చే సంవత్సరానికి ఎనిమిది నుంచి తొమ్మిది శాతానికి పెరుగుతుందని అంచనా. గత సంవత్సరంలో 7.3 మిలియన్ల నుంచి 9.5 మిలియన్ల ప్రజలు నిరుద్యోగులైనారు. అమెరికా లేబర్ డిపార్ట్‌మెంట్ ప్రకారం నిరుద్యోగం పదకొండు శాతం. ఐదు మిలియన్ల కార్మికులు తొలిగించబడి పనికోసం ఎదురు చూస్తుంటే, 6.1 మిలియన్ల ప్రజలు పాక్షిక ఉద్యోగులుగా జీవిస్తున్నారు. ఈ సంక్షోభానికి ముందే వాస్తవిక వేతనాలు క్షీణించినాయి. గత సంవత్సరం వారాంతపు వేతనాలు 2.8 శాతానికి పెరిగితే ద్రవ్యోల్బణ సర్దుబాటు తరువాత 2.5 శాతానికి తగ్గాయి.

బ్యాంక్‌లు తిరిగి తమ కార్యాకలాపాలను కొనసాగించేందుకు అమెరికన్ ప్రభుత్వం 250 బిలియన్ డాలర్ల పన్ను చెల్లింపుదారుల డబ్బుని సహాయం చేస్తుంది. ఈ విషరుణ వలయం నుంచి బయటపడడానికి పరపతి కుదింపు ప్రారంభమైంది.

బ్యాంకులను పాక్షికంగా జాతీయం చేసి ట్రిలియన్ డాలర్ల డబ్బును చొప్పించి కార్యకలాపాలను కొనసాగింపచేసినప్పటికి పరపతి రేషనింగ్ కొనసాగుతూనే ఉంటుంది. బ్యాంకింగ్ వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించడానికి, పునర్ మూలధనీకరించడానికి కొంత సమయం పడుతుంది. ఆ సమయంలో వ్యాపార పెట్టుబడులకు, వినియోగదారుల కొనుగోళ్ల రుణాలకు, బ్యాంకులలో తక్కువ డబ్బు ఉండటం వలన మాంద్యం పెరుగుతుంది. దీని ఫలితంగా అనేక కార్పొరేషన్‌లు దివాలా తీస్తాయి. ఇది నిరుద్యోగ పెరుగుదలకు, సంస్థల మూసివేతలకు దారితీసి మాంద్యపు దశను మరింత ముందుకు తీసుకుపోతోంది.

ఈ సంక్షోభంలో కేవలం బ్యాంకింగ్ వ్యవస్థను పునర్‌నిర్మిస్తే చాలదు. ఆటో, ఎయిర్‌లైన్స్, గృహనిర్మాణం వంటి అనేక పరిశ్రమలు దివాలా అంచున ఉన్నాయి. మెర్జర్స్, ఆక్వీజిషన్స్‌ల ద్వారా కంపెనీ ఆస్తుల అమ్మకం ద్వారా ఈ పరిశ్రమలన్నింటిని పునర్‌నిర్మించాలి. పెట్టుబడిదారీ సంక్షోభానికి మూలధనం విలువ భారీగా తగ్గడం, వేతన వ్యయాలు క్షీణించడం కారణం. దీని నుంచి పెట్టుబడిదారీ వ్యవస్థను

బయటపడేయాలంటే లాభం, పెట్టుబడుల నిష్పత్తులను పునరుద్ధరణ చేయాలి.

జర్మనీ, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్ దేశాలు కూడా తిరోగమనంలోకి ప్రవేశించాయి. 1973 తరువాత అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు మాంద్యంలో కూరుకుపోవడం ఇదే మొదటిసారి. యూరప్ బ్యాంకింగ్ వ్యవస్థ క్షీణించింది. గృహరంగంలో ఏర్పడిన బుడగలు అనేక దేశాలను సంక్షోభంలోనికి నెట్టాయి. అనేక దేశాల కరెన్సీ విలువలు పడిపోయాయి. బ్రెజిల్ కరెన్సీ విలువ నలభై శాతానికి, కొరియా కరెన్సీ విలువ యాభై శాతానికి పడిపోయాయి. ఐస్‌ల్యాండ్ దేశమే దివాలా తీసింది. ఈ సంక్షోభాల మూలంగా ప్రపంచ వాణిజ్య వ్యవస్థే కూలిపోవడానికి సిద్ధంగా ఉంది.

1982లో ప్రారంభమైన నయా ఉదారవాద విజృంభణయే ఈ సంక్షోభానికి కారణం. 1973 నుంచి 1982 మధ్యకాలంలో అమెరికా మూడు మాంద్యలకు లోనైయింది. ఆ సమయంలో అమెరికాలోను, అంతర్జాతీయంగాను జరిగిన పునఃనిర్మాణాలలో భాగంగా నయా ఉదారవాదం స్వేచ్ఛా మార్కెట్ అనే కొలబద్దతో ముందుకు వచ్చింది. ఈ నయా ఉదారవాద చర్యల వైరుధ్యాలే సంక్షోభానికి హేతువు.

క్లింటన్, బుష్ హయాంలోని అదుపులేని రుణం అమెరికాను ఆర్థికపరంగా గట్టి దెబ్బతీసింది. 2007 కు ముందు రెండు దశాబ్దాలలో పరపతి మార్కెట్ నాలుగు రెట్లు పెరిగింది. ఈ మార్కెట్ వృద్ధిరేట్ల కన్న ఎక్కువగా పదకొండు ట్రిలియన్ డాలర్ల నుంచి నలభై ఎనిమిది ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రకారం 1983 నుంచి రుణం సంవత్సరానికి 8.9 శాతం పెరుగుతుంటే స్థూలదేశీయ ఉత్పత్తి మాత్రం 5.9 శాతం మాత్రమే పెరుగుతూవస్తోంది. 1997-98 ఆసియా ఫైనాన్స్ సంక్షోభం మూలంగా ఈ రుణం అపరిమితంగా పెరిగింది. ఆసియా సంక్షోభం విస్తృతమవడంతో అమెరికా అధికమొత్తాన్ని (డబ్బును) బ్యాంకులలో చొప్పించి వడ్డీరేట్లను తగ్గించింది. ద్రవ్య విధానాన్ని తాత్కాలిక ఆర్థిక సమస్యలను పరిష్కరించటానికి ఉపయోగించింది.

క్లింటన్ హయాంలో అమెరికా ప్రభుత్వ బడ్జెట్ మిగులులో ఉండేది. కాని బుష్ హయాంలో పన్నుల కోత, యుద్ధ వ్యయం వలన బడ్జెట్ మిగులు మాయమైంది. 2000-01 లో 250 బిలియన్ డాలర్ల ప్రభుత్వ మిగులు ఉంటే 2002 నాటికి 300 బిలియన్ డాలర్ల లోటుకు లోనైయింది. బడ్జెట్ లోటు అమెరికాను విదేశీ మూలధనం పై ఆధార పడేటట్లుగా చేసింది. నాటి నుంచి అమెరికాలో పొదుపురేటు తగ్గిపోయింది. ముఖ్యంగా అమెరికా రుణానికి చైనా, జపాన్, మధ్య తూర్పు ఆయిల్ ఎగుమతి దేశాలు ఫైనాన్స్ చేశాయి.

2001లో డాట్‌కామ్ బుడగ పేలిపోయి మాంద్య స్థితికి చేరుకున్నప్పుడు అప్పటి ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ అలెన్ గ్రీన్ స్పాన్ మూడు సంవత్సరాల పాటు వడ్డీ రేటును ఒకటి నుంచి రెండు శాతం మేరకు తగ్గించాడు. దీని మూలంగా విస్తృతమైన ఆస్తి ద్రవ్యోల్బణం జరిగింది. ముఖ్యంగా గృహ ధరలలో దీని ప్రభావం అధికమయింది.

ఈ రుణ విస్ఫోటనానికి కారణం ఆదాయ అసమానతలు పెరగటం. నయా ఉదారవాద విజృంభణ వలన దోపిడీ రేటు పెరిగింది. వాస్తవిక వేతనాలు తిరోగమనానికి లోనయ్యాయి. సంపద అంత మూలధన సృష్టికి దారితీసింది. 1973లో ఒకవ్యక్తికి, స్థూలజాతీయోత్పత్తి సంవత్సరానికి 20,000 డాలర్లు కాగా 2006 సంవత్సరానికి 38,000 డాలర్లు అంటే దాదాపుగా 90 శాతం పెరిగింది. ఈ 33 సంవత్సరాల కాలంలో వేతనాలు మాత్రం పూర్తిగా తగ్గిపోయాయి. 1973లో వారానికి 330 డాలర్లు అయితే 2007లో 279 డాలర్లు. అంటే 15 శాతానికి క్షీణించాయి. సంపద శ్రామికవర్గం నుంచి పెట్టుబడిదారీవర్గానికి చేరి సామర్థ్యపు పెట్టుబడిగా రూపాంతరం చెంది ఊహించని మూలధనాన్ని ఉత్పత్తి చేసింది.

2000 సంవత్సరం నుంచి అమెరికాలో పునరుత్పత్తి గాని, పెట్టుబడి సంచయనం గాని జరుగలేదు. నూతన సాంకేతికత అభివృద్ధి, నూతన పరికరాల అభివృద్ధిని మినహాయిస్తే ఇతర ఏ రకమైన ఉత్పత్తి చేయలేదు. పెట్టుబడిదారులు వారి డబ్బును ఇతర దేశాలలో పెట్టుబడి పెట్టారు. స్వదేశీపరంగా అధిక లాభదాయికత అయినటువంటి గృహరంగం, ఫైనాన్స్‌రంగం, నిర్మాణరంగాలలో పెట్టుబడులను కేంద్రీకరించారు. 1983లో బ్యాంకులు, బ్రోకరేజి సంస్థలు కేవలం ఫైనాన్స్ వ్యాపారం వలన 15.8 శాతం స్వదేశీ కార్పొరేట్ లాభాలను ఆర్జించాయి.

ఈ పెట్టుబడులు గృహరంగం, రుణ బుడగలు పెరగటానికి కారణభూతమయ్యాయి. 2000, 2005 మధ్యకాలంలో గృహధరలు యాభై శాతం పైన పెరిగాయి. గృహ నిర్మాణ స్థాయి విస్తృతమయింది. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు సబ్-ప్రైమ్ మార్కెట్‌ను అధికం చేసేందుకు తనఖా రుణాలను వ్యసనంగా మార్చి ప్రోత్సహించాయి. గృహ స్పెక్యులేషన్ అధిక స్థాయిలో పెరిగింది. గృహధరలు పెరిగిన తరువాత వాటిని తక్కువ ధరలకు అమ్ముకుని లాభాలు గడించవచ్చు అనే ఆశతో చిన్న మదుపుదారులు రెండవ, మూడవ శ్రేణికి చెందిన గృహాలను అధిక ధరలకు కొనుగోలుచేశారు. 2005లో మొత్తం ఆర్థిక వృద్ధిలో సగం వృద్ధి కేవలం గృహరంగాల బూమ్ వలన వచ్చిందని మెరిల్ లించ్ పేర్కొంది.

అదే సమయంలో వాస్తవిక వేతనాలు తగ్గినప్పటికి, శ్రామికులు వారి జీవన ప్రమాణస్థాయిని మాత్రం అదేస్థాయిలో కొనసాగించారు. 1980, 1990లలో శ్రామికులు ఎక్కువ గంటల పాటు పనిచేసేవారు. ఒక వృత్తినే కాక అదనపు వృత్తులను స్వీకరించి, పనిలో వారి కుటుంబ సభ్యుల సంఖ్యను పెంచేవారు. దాంతో వారి గృహ ఆదాయ స్థాయి కొంతమేరకు పెరిగింది. 1998 నుంచి గృహ ఆదాయస్థాయి తగ్గటం ప్రారంభించింది. 2000లో వచ్చిన బూమ్ వారి ఆదాయస్థాయిని క్షీణస్థితికి తీసుకువెళ్లింది. అయినప్పటికీ శ్రామికుల జీవన ప్రమాణ స్థాయిలో ఏ మార్పు రాలేదు. దీనికి ప్రధాన కారణం గృహ ఈక్విటీ రుణాల ద్వారా గృహ విలువలు పెరుగుతాయని, తనఖా రుణాల పునః ఫైనాన్స్ శ్రామికులను ఆలోచించనీయకుండా చేసింది. గత సంవత్సరంలో గృహ యజమానులు వారి గృహ ఈక్విటీల నుంచి ఐదు ట్రిలియన్ డాలర్లను తీసుకున్నారు. నిర్విరామంగా కొనసాగిన ఈ ప్రక్రియ చివరకు గృహ రంగంలో ద్రవ్యోల్బణ ఆస్తి ధరలు తగ్గటం వలన బ్యాంకులు ఈ రుణ బరువును మోయలేని స్థాయికి చేరుకుని సంక్షోభంలోకి కూరుకుపోయాయి.

బేర్ స్టెరన్స్ దివాలా తీసినపుడు పాల్ క్రూగ్‌మన్ న్యూయార్క్ టైమ్స్‌లో రాస్తూ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని రక్షించవచ్చునేమోగాని,

రాజ్యాంగ మౌలిక భావనలైన సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యాలకు విరుద్ధంగా వ్యవహరించే రాజకీయ పార్టీలకు అసలు ఎన్నికల్లో పోటీచేసే అర్హత ఉందా అని ప్రశ్నిస్తూ మైనారిటీల రక్షణ బాధ్యత మెజారిటీలదే అంటున్నారు **కె.జి. కన్నబిరాన్**

బహుళత్వం - మతతత్వం

రాజ్యాంగంలోని ప్రవేశికలో స్పష్టంగా ప్రకటించుకున్న విలువల చట్రాన్ని ఆమోదించని రాజకీయ పార్టీకి ఒక ఎన్నికల పార్టీగా నమోదు చేయించుకునే హక్కు, ఎన్నికలలో నిలబడే హక్కు ఉంటుందా అని భారతీయ జనతా పార్టీ గురించి నేను కొన్నాళ్ల కింద ప్రశ్నించాను. దానిమీద అప్పుడు చాల చర్చ జరిగింది. మతతత్వానికి వ్యతిరేకమైన లౌకిక విలువలను రాజ్యాంగం ప్రవేశికలోనూ, ఇతర అధికరణాలలోనూ ప్రతిపాదించిందని, మతతత్వం ఆధారంగా రాజకీయాలు నడిపే పార్టీలు, ఆ రకంగా రాజ్యాంగ వ్యతిరేక పార్టీలు అవుతాయని ఆ వ్యాసంలో నేను వాదించాను. ఆ వాదనను ప్రస్తుతం మరొకసారి కొనసాగించ వలసిన అవసరం వస్తోంది.

రాజ్యాంగ ప్రవేశికలో 'భగవంతుని పేరుమీద' అనే మాట చేర్చాలని ఎచ్.వి.కామత్ ప్రతిపాదించారు. దాన్ని అప్పటి నాయకులందరూ వ్యతిరేకించారు. చాలామంది ఉమ్మడిగా తమ వ్యతిరేకతను తెలియజేసిన అరుదైన సందర్భం అది. కామత్ సూచించిన సవరణ ఓడిపోయింది. అప్పుడు జరిగిన చర్చలో రాజ్యాంగం ప్రవేశిక లోను ప్రాథమిక హక్కులలోనూ హామీ ఇచ్చిన మతవిశ్వాస స్వేచ్ఛకు భగవంతుని పేరెత్తడానికి మధ్య వైరుధ్యం ఉన్నదని చాలామంది అన్నారు. భగవంతుని పేరుమీద అని అనదలచుకున్నట్టయితే 'ఎవరి భగవంతుడు, ఏ భగవంతుడు' అని సమస్యలు కూడా వస్తాయని అన్నారు. దేశంలో ఎన్నో మతాలూ, సమూహాలూ ఉన్నందువల్ల ఏ ఒక్క మతాన్ని ప్రభుత్వ మతంగా గుర్తించడానికి వీలులేని బహుళ సమాజం అయినందువల్ల ఈ సమస్య వస్తుంది. దేశం మొదటినుంచి లౌకిక రాజ్యాంగానే ఉండదలచుకుంది. కాని రాజకీయాధికారం చేపట్టడానికి మతాన్ని రాజకీయ రంగస్థలం మీదికి తెచ్చేవరకు అది సాగింది. క్రమంగా ఎన్నికల రాజకీయాలలో మతం కీలకపాత్ర వహించడం ప్రారంభమైంది. రాజకీయాలలోకి మతప్రవేశం ఇందిరాగాంధీ హత్య తరువాత మెజారిటీ మతపు తీవ్రతగా దుందుడుకుతనంగా మారింది. పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అది మరింతగా ముదిరింది.

ఇందిరాగాంధీ హత్య జరిగిన వెంటనే ఒక మైనారిటీ మతస్తుల మీద పెద్ద ఎత్తున దాడులూ, హత్యాకాండ సాగాయి. ఆ విధంగా రాజకీయ వేదిక మీదికి వచ్చిన మెజారిటీ మతం మైనారిటీ మతస్తుల మీద తన దాడిని నిరాటంకంగా కొనసాగించింది. రెండో దాడి భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో 1992లో ముంబాయిలో, 2001లో గుజరాత్‌లో ముస్లిం మీద సాగింది. ఈ దాడులు, హత్యాకాండ ఎంత పెద్ద ఎత్తున సాగాయంటే వాటిని ఏదో ప్రతిచర్యగానో, మతకల్లోలాలు గానో చూడడం వాటిని చాలా తక్కువ చేసి చూడడం అవుతుంది. ఇక ఇటీవల ఒరిస్సా, కర్ణాటకలలో మైనారిటీ క్రైస్తవులమీద జరిగిన దాడులతో దేశంలోని ప్రధానమైన మైనారిటీ మతస్తులందరి మీదా దాడులు జరిగినట్టే. ప్రస్తుతం ప్రతిరోజూ మనం పత్రికల్లో చదువుతున్న హిందూ టెర్రరిజం ఈ అన్ని సంఘటనలలోనూ ఉంది.

ఈ హింసాకాండను, హిందూ, సిక్కు, ముస్లిం టెర్రరిజాలను ముఖ్యంగా రాజ్యాంగబద్ధ పాలన అవరోధాలుగా అర్థం చేసుకోవలసి ఉంది. ఎవరు ఏమి చర్చించినా రాజ్యాంగ ప్రమాణాల పరిధిలోపలే చర్చించవలసి ఉంటుంది. ఈ దేశంలో నివసించే బహుళ సమూహాలను పాలించడమే రాజ్యాంగ ఉద్దేశం. 1994లో ఎస్.ఆర్. బొమ్మయి కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత ముంబాయి హింసాకాండ నేపథ్యంలో ఇచ్చినదే. 'మైనారిటీ మతస్తులను రెండోస్థాయి పౌరులుగా చూడవచ్చుననే ఆలోచననే మన రాజ్యాంగ నిర్మాతలు సహించి ఉండేవారు కాదు. నిజానికి వారు ఏమనుకున్నారంటే మెజారిటీ మతసమూహమైన హిందూవులు లౌకికవాదం ప్రదర్శించి, మైనారిటీలు

అతి ద్రవ్యోల్బణానికి లోనైన గృహ మార్కెట్‌ను కాపాడలేదు అని పేర్కొన్నాడు. ఈ సంక్షోభం ప్రైవేట్ ఫైనాన్స్ పెట్టుబడిదారీ వ్యవస్థ ముగింపు దశ అనుకుంటే అది పొరపాటే అవుతుంది. ఎందుకంటే అమెరికా ప్రభుత్వమే పెట్టుబడిదారీ ప్రభుత్వం, పెట్టుబడి వర్గానికి చెందిన వ్యక్తులే రాజకీయ నాయకులు, ప్రతినిధులు. ప్రభుత్వ ఆలోచనా విధానం కూడా పెట్టుబడిదారీ వర్గాన్ని రక్షించే విధంగానే ఉంటుంది.

ప్రభుత్వమే అలెన్ గ్రీన్‌స్పాన్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ వ్యవస్థను అనియంత్రిత చేసింది. అనియంత్రిత రుణ వ్యవస్థను అభివృద్ధి చేసి సంపదను శ్రమ నుంచి వేరుచేసి మూలధనానికి తరలించి పునఃపంపిణీ చేస్తుంది. ధనవంతులకు పన్ను రాయితీలను, సులభ పరపతిని, రుణ వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సంక్షోభానికి బాధ్యత అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థే.

అమెరికా ఆధిపత్యానికి చిహ్నమైన 'ట్విన్ టవర్స్' 9/11 న కూలిపోవడం, నేడు అమెరికా అహంకారానికి చిహ్నమైన వాల్‌స్ట్రీట్ పతనం, నిరంకుశమైన పెట్టుబడిదారీ వ్యవస్థను తొలగిస్తుందేమోగాని, శుద్ధ పెట్టుబడిదారీ వ్యవస్థను తొలగించలేదు.

కూడా లౌకికవాదాన్ని అవలంబించడానికి దారి కల్పిస్తారని అనుకున్నారు. ఎందుకంటే ఏ సమాజంలోనైనా మెజారిటీ సమూహమే ఇతర సమూహాలన్నిటికీ భద్రతను కల్పించవలసి ఉంటుంది' అని సుప్రీం కోర్టు ఆ తీర్పులో చెప్పింది.

ఈ దేశంలో శతాబ్దాలుగా విభిన్న మతసమూహాలు సహజీవనం సాగిస్తున్నాయనే దృష్టితోనే మన రాజ్యాంగ ప్రవేశికలో లక్ష్యాలు తయారయ్యాయి. హిందు వ్యవస్థలోపలి బహుళ సమూహాలను మాత్రమేకాక హిందు వ్యవస్థకు బైటి సమూహాలను కూడా సమానంగా సమదృష్టితో పాలించాలని రాజ్యాంగం ఉద్దేశించింది. ఈ సమాజంలోని ఇతర వర్గాలమీద ఇష్టారాజ్యంగా దాడులు సాగించడానికి ఏ ఒక్క రాజకీయ పార్టీకిగానీ, సమూహానికిగానీ అధికారం లేదు. చట్టబద్ధ పాలనను పాక్షికంగా అమలు చేయబోమని కాని, అమలు చేస్తామని కాని అనడానికి వీలులేదు. ప్రభుత్వాధికారంలో ఉన్నవారు మైనారిటీ మతసమూహాల చిన్నా పెద్దా సంస్థలన్నిటినీ నిషేధించి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను, దాని అనుబంధ సంస్థలను నిషేధించబోమని వారు కుట్ర చేయడానికి, నేరాలు పాల్పడడానికి అంగీకరిస్తామని గాని అనడానికి వీలులేదు. కాని 1967 చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధ చట్టం షెడ్యూల్ చట్టబద్ధ పాలనను పాక్షికంగా ఆపివేసిన ఉదాహరణను నగ్నంగా చూపుతుంది. ముంబైలో, ఢిల్లీలో, గుజరాత్‌లో, కొయంబత్తూర్‌లో జరిగిన ప్రధాన ఘర్షణల విషయంలో ఈ విధంగా చట్టబద్ధ పాలనను పాక్షికంగా రద్దు చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధ పాలనను ఏ రకంగా పెంచగలమనే విషయం లోతైన చర్చ జరగవలసి ఉంది. అలా జరగాలంటే ఎన్నికల విధానంలో పాల్గొంటున్న పార్టీలన్నీ రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని తమ క్రమశిక్షణను ప్రకటించాలి. ప్రధాన రాజకీయ పార్టీలలో ఏదో ఒకటి తానే హింసకు పాల్పడుతున్నప్పుడు హింసను ఆపడం సాధ్యం కాదు. హింసాకారుల మీద పోలీసులు ముందుస్తు చర్యలు కాని, శిక్షలు కాని విధించడానికి వీలుకాదు.

ప్రపంచ వ్యాప్తంగా జాతుల మధ్య ఎడతెగని ఘర్షణలు జరుగుతూ ఉండడం చూస్తున్నాం. అందువల్లనే ఆ దూరదృష్టితోనే మన రాజ్యాంగం ఒక బహుళ సమూహాల సమాజంలో పాలన ఎలా జరగాలో నిర్దేశించింది. బహుళ సంస్కృతుల సమాజాలలో పాలన గురించి మనం పునరాలోచించవలసి ఉందని రచయిత బిక్కు పరేఖ్ ఇటీవల వెలువరించిన 'రీథికింగ్ మల్టీ కల్చరలిజం' అనే పుస్తకంలో సూచించారు. ఒక రాజకీయ సమూహం పౌరులను తనలో భాగం చేసుకునే వరకు వారు ఆ సమూహాన్ని తమదిగా భావించజాలరు. అది వారిని తనవాళ్లుగా గుర్తించి సంలీనం చేసుకునేవరకు వారు దాన్ని సొంతం చేసుకోజాలరు. అందువల్ల ఏ రాజకీయ సమూహమైనా తన సభ్యులలో ఏకత్వభావనను కలిగించాలంటే అది వారి వైవిధ్యాన్ని గౌరవించాలి. తన నిర్మాణంలో విధానాలలో, బహిరంగకార్యకలాపాలలో, సొంత అవగాహనలో వారిని భాగం చేసుకోవాలి. ప్రజలందరి మధ్య ఉమ్మడిగా ఏకత్వభావం పెంపొందించడానికి సమానమైన పౌరసత్వం ముఖ్యమైనదే కాని అది సరిపోదు. పౌరసత్వం అంటే హక్కులకు, హోదాకు సంబంధించినది. ఏకత్వం అంటే తమను అంగీకరించారని, తమకు ఆహ్వానం పలుకుతున్నారని అనిపించేలా చేయడం. ఒక సమాజంలో కొందరు వ్యక్తులకుగాని, కొన్ని బృందాలకు గాని మిగిలిన అందరికి ఉన్నటువంటి హక్కులే ఉండవచ్చు. కాని ఆ సమాజం తమను తనలో భాగంగా చూస్తున్నదని, తాము అందులో భాగమని వారికి అనిపించకపోవచ్చు. తాము పూర్తిస్థాయి పౌరులమే కాని ఈ సమాజానికి బైటివాళ్లను ఏ ఒక్కరైనా అనుకున్నపుడు దాన్ని వివరించడమో, విశ్లేషించడమో కష్టమౌతుంది. ఆ భావన చాలా లోతైనది. నిజమైనది. వారి పౌరసత్వ నాణ్యతను అది తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఆ రాజకీయ సమాజం పట్ల వారి నిబద్ధతను అది దెబ్బతీస్తుంది. విశాల సమాజం అందరి మంచి అని చెప్పేదానిలో ఆ కొందరు భాగస్తులు కాజాలరు. ఆ సమాజం తన సభ్యులలోని కొందరి పట్ల అవమానకరంగా వారిని తోసేసినట్టుగా వారిపట్ల ఔదార్యం ప్రకటించినట్లుగా మాట్లాడుతుంది. అలా జరిగినప్పుడు ఆ వ్యక్తులు సామూహిక జీవితంలో స్వేచ్ఛగా ఉన్నట్టే కనిపించినప్పటికి దూరంగా ఉండిపోతారు. తమను ఎవరు నిరాకరిస్తారో, ఎవరు అవమానిస్తారో అని భయపడుతూ పరాయితనంలో కుంచించుకుపోతారు.' ఈ సమస్యలను చాలా తొలిరోజుల్లోనే అంబేద్కర్ గుర్తించారు. అప్పటినించి ఇప్పటివరకు ఆ సమస్యలు మన సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. సమూహాలు కలిసే జీవిస్తున్నప్పటికీ రాజకీయకంగా, ఆర్థికంగా, సామాజికంగా వారి జీవితాలలో నెలకొన్న స్తబ్దత వల్ల ఘర్షణలు రాకుండా చూడడానికి రాజ్యాంగం అన్ని రంగాలలోను సమానత్వం గురించి నొక్కిచెప్పింది.

ఈ సమస్యలను గుర్తించినందువల్లనే మన రాజ్యాంగం ఒకరకమైన క్రమశిక్షణను నిర్దేశించింది. రాజ్యాంగబద్ధమైన పదవి స్వీకరించే ప్రతి ఒక్కరూ తాము రాజ్యాంగాన్ని కాపాడుతానని ప్రమాణం చేయవలసి ఉంటుంది. అలాగే 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం కూడా ఏదైనా ఒక రాజకీయ పార్టీని నమోదు చేసేటప్పుడు ఆ పార్టీ లక్ష్య ప్రకటనలో ఆ పార్టీ రాజ్యాంగానికి బద్ధులై రాజ్యాంగాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని చేర్చవలసి ఉంటుంది. రాజ్యాంగాన్ని అమలు చేయడమంటే ప్రవేశికలో చెప్పిన సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం అనే భావనలను కాపాడడం. వాటితోపాటు భారతదేశపు సార్వభౌమత్వాన్ని, ఐక్యతను, సమగ్రతను కాపాడడం కూడా వాటి బాధ్యత. ఈ నిబంధనలను 1989 జూన్‌లో ప్రవేశపెట్టారు. ఎన్నికల చట్టాన్ని, రాజ్యాంగాన్ని సమన్వయ పరచడానికి ఈ సవరణ చేశారు.

సోషలిజం అనగానే అదేదో స్టాలినిస్ట్ సంపూర్ణవాద పీడకల అనుకోనక్కర్లేదు. సోషలిజం అనేది కోట్లాది పేదప్రజలు వ్యక్తీకరించలేని భావన. వాళ్లు తమకు వ్యతిరేకమైన నాయకులకు ఓట్లు వేయవలసి ఉంటుంది. ఆ రాజకీయ నాయకుల ప్రణాళికలలో ప్రజాసంక్షేమం ఉంటుంది కాని ఎప్పటికీ అమలుకాదు. లౌకికవాదం అంటే దైవం లేదనే భావన కాదు. కేవలం మరణం తరవాతనే మంచి జీవితమూ, మంచి పునర్జన్మో ఉంటుందని చెప్పడం కాక, ఈ లోకంలోనే మంచి బతుకు ఉంటుందని చెప్పడం. నిరూపించడానికి వీలులేని పునర్జన్మ, మోక్షం వంటి స్వర్గజీవనాన్ని చూపి ఇప్పుడు అవసరమైన సామాజిక మార్పును ఆపకండి అని చెప్పడం. ఈ భావనను ఇంగ్లండ్‌లో 19వ శతాబ్దం రెండో అర్ధభాగంలో ఉనికిలోకి తెచ్చారు. పారిశ్రామిక విప్లవపు తొలిరోజుల్లో కార్ఖానాలు పీల్చిపిప్పి చేయడబడిన కార్మికులకు మతం ఏ ఉపశమనాన్ని ఇవ్వనపుడు ఈ భావన పైకి వచ్చింది. దాన్ని నాస్తికత్వంతో సమానం చేయనక్కర్లేదు. దాని అర్థమల్లా ఈ భూమి ప్రజల జీవనాన్ని నడిపే రాజకీయాలను, ఆర్థిక విధానాలను మతం శాసించగూడదని మాత్రమే. బహుళత్వం, లౌకికవాదం, సోషలిజం ఈ భూమిమీద మంచి జీవితానికి, ఆ తర్వాత జీవితమంటూ ఉంటే అది మెరుగుపడడానికి కూడా అవసరం. ✦

ఫాసిజాన్ని ప్రతిఘటించడం - భారత్ భావనను రక్షించుకోవడం అన్న అంశంపై ఢిల్లీలో రెండురోజుల పాటు జరిగిన సదస్సు నివేదికను అందిస్తున్నారు **యోగిందర్ సికంద్**

ఫాసిజాన్ని ఎదుర్కోవడం ఎలా?

న్యూఢిల్లీకి చెందిన మానవ హక్కుల బృందం 'అన్హద్' మరో తొంభై సంస్థలతో కలిసి గత నెల 'ఫాసిజాన్ని ప్రతిఘటించడం – భారత్ భావనను రక్షించుకోవడం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు దానిలో పాల్గొన్నారు. సహజంగానే 'ప్రధాన స్రవంతి'గా చెప్పుకుంటున్న మీడియాలో ఈ సదస్సుకు సంబంధించిన ఏ వార్తా ప్రచురణకు నోచుకోలేదు.

సదస్సు మొదటి సమావేశంలో హిందుత్వపై చర్చలు జరిగాయి. ప్రఖ్యాత సామాజిక శాస్త్రవేత్త రామ్‌పునియానీ తన ప్రారంభోపన్యాసంలో మిగిలిన వక్తలవలె హిందుత్వ భావజాలం, రాజకీయాల గురించి మాట్లాడుతూ దాన్ని భారతదేశపు ఫాసిజంగా వర్ణించారు. హిందుత్వ ఉగ్రవాదానికి పాశ్చాత్య ఆర్థిక, సాంస్కృతిక సామ్రాజ్యవాదం ప్రాతినిధ్యం వహిస్తున్న స్వేచ్ఛా మార్కెట్, ఉగ్రవాదానికి మధ్య గల సంబంధాలను పరిశీలించాలనీ, హిందుత్వ ఫాసిజం ముస్లింలకు, క్రైస్తవులకు మాత్రమే కాక నిజానికి దేశంలోని అన్ని అణగారిన వర్గాలకు నిర్దిష్టంగా దళితులకు, ఆదివాసులకు తీవ్ర ప్రమాదం అనే వాస్తవాన్ని గుర్తించాలని అన్నారు. అది, వేళ్లూనుకునిపోయిన 'అగ్రకుల శిష్టవర్గం ప్రాపంచిక దృక్పథానికి, ప్రయోజనాలకు, ఎజెండాలకు ప్రాతినిధ్యం వహించడమే దీనికి కారణమ'ని ఆయన పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి భా.జ.పా. 'కరుడుగట్టిన' హిందూత్వకి, కాంగ్రెస్ 'సుతిమెత్తని' హిందుత్వకు మధ్య వ్యత్యాసం ఏమీలేదని ఆయన అన్నారు. విద్యారంగం, మీడియాలలో మాత్రమే కాక, బ్యూరోక్రసి, న్యాయ వ్యవస్థలతో సహా అన్ని రాజ్య అంగాలలోకి హిందుత్వ శక్తులు బలంగా చొచ్చుకు పోయాయన్న వాస్తవాన్ని గమనించాలన్నారు.

ప్రఖ్యాత చరిత్రకారుడు కె.ఎన్. పణిక్కర్, హిందుత్వ ఫాసిజాన్ని భావజాలపరంగా విశ్లేషిస్తూ, హిందుత్వ ఎజెండాను ప్రస్తుతం మతకలహాల రూపంలో అంతగా ముందుకు తీసుకెళ్లడం లేదనీ, రాజ్యంతో కుమ్మక్కై 'ముస్లిం, క్రైస్తవులపై నరమేధం లాంటి దాడులకు పథకం ప్రకారం పాల్పడుతూ ముందుకు తీసుకువెళుతున్నాయని' అన్నారు. గతంలో మతకలహాలు ప్రధానంగా స్థానిక విషయాలుగా ఉండేవని, కాని ప్రస్తుతం పథకం ప్రకారం జరుగుతున్న దాడులు దేశంలోని వివిధ ప్రాంతాలలో, నిర్దిష్టంగా భాజపా పాలిత రాష్ట్రాలలో, భాజపా భాగస్వామిగా ఉన్న రాష్ట్రాలలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇంకోరకంగా చెప్పాలంటే 'రాజ్యానికి హిందుత్వ ఫాసిస్ట్ సంస్థలకు మధ్య పొత్తు ఉందనీ, ఆ కారణంగా రాజ్యం ఈ దాడులను ప్రోత్సహిస్తూ, అవి జరగడానికి అవకాశం ఇస్తున్నదని' అన్నారు.

పథకం ప్రకారం జరుగుతున్న ఈ దాడులు గతంలో కంటే మరింత పాశవికంగా మారాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, దాడులకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి గట్టి చర్యలు తీసుకోవడం లేదని ప్రొ.పణిక్కర్ అన్నారు. తనని తాను లౌకిక శక్తిగా అభివర్ణించుకుని కేంద్రంలో అధికారానికి వచ్చిన ఈ ప్రభుత్వం హిందుత్వ ఉగ్రవాదంపై ఎలాంటి కఠినచర్యలు తీసుకోవడం లేదని అన్నారు. 'ఫాసిజానికి సంబంధించి ప్రస్తుత యు.పి.ఎ ప్రభుత్వానికి, భాజపా ఆధ్వర్యంలోని గత ఎన్‌డిఎ ప్రభుత్వానికి చెప్పుకోదగిన వ్యత్యాసం లేదని' ఆయన అన్నారు. ఆ రెండింటి మధ్య ఉన్న ఒకే ఒక తేడా ఏంటంటే భాజపాది దుందుడుకు మతతత్వం అయితే, కాంగ్రెస్‌ది సాత్విక మతతత్వంగా కనిపిస్తుందని అన్నారు. అయితే, ఫాసిజం బలపడడానికి అనువైన అవకాశాలను రెండు పార్టీలూ కల్పిస్తున్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, విఎచ్‌పి వీటి అనుబంధ సాంఘిక, సాంస్కృతిక సంస్థలు దేశమంతటా వేగంగా వ్యాప్తి చెందాయని, అవి పనిచేయని గ్రామం ఒక్కటి కూడా లేదని' అన్నారు. ముస్లింలు, క్రైస్తవులపై దాడులకు సమర్థించుకోవడానికి, హిందూ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి తద్వారా తన ఓటు బ్యాంక్‌ని సుస్థిరం చేసుకోవడానికి, హిందుత్వ బృందాలు భయానక దాడులకు, బాంబు పేలుళ్లకు పాల్పడుతున్నాయని ఆయన వాదించారు.

ప్రసిద్ధ విద్యావేత్త, న్యాయకోవిదుడు ప్రొ. ఉపేంద్ర బక్షి 'భారత దేశ మోడీకరణ' అనే 'తిరోగమన' క్రమం గురించి మాట్లాడారు. గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడి ప్రారంభించిన 'మోడీకరణ' నియంతృత్వ వ్యవస్థకు జవాబుదారీతనం లేకపోవడానికి ప్రాతినిధ్యం వహిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు 'రాజ్యాంగ బద్ధత, జవాబుదారీతనం' లేకుండా తాము చేయదలచుకున్నది చేయడానికి 'నరమేధాన్ని కొనసాగించడానికి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి' మోడీకరణ అవకాశం కల్పిస్తుందని అన్నారు. మోడీకరణ అంటూ 'అభివృద్ధి'కి 'విధ్వంసాని'కి మధ్యగల సంబంధానికి 'ప్రపంచీకరణ' ముసుగులో పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్న, పాశ్చాత్య ఆర్థిక సామ్రాజ్యవాదంతో హిందుత్వ ఫాసిజానికి మధ్య సన్నిహిత స్నేహానికి సూచిక అని ఆయన అన్నారు.

నరమేధానికి వ్యతిరేకంగా ఉన్న అంతర్జాతీయ సూత్రాలను భారత రాజ్యాంగంలోనూ, చట్టాలలోనూ పొందుపర్చాలని, రాజ్యం అనుసరిస్తున్న 'ఉగ్రవాద వ్యతిరేక' విధానానికి 'నైతికత, రాజ్యాంగ బద్ధత' ఉండాలని ప్రొ. బక్షి డిమాండ్ చేశారు. మైనారిటీలపై హింసాకాండకు పాల్పడే వాళ్లని శిక్షించడానికి అవసరమైన రాజకీయ స్థిరనిశ్చిత లేకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. 'భారతదేశంలో న్యాయసంస్కరణలు హాస్యాస్పదంగా తయారయ్యాయనీ' ఆయన అన్నారు. 'న్యాయాన్ని అమలుపరచడాన్ని, అడ్డుకోవడాన్ని తీవ్రంగా శిక్షించ దగిన నేరంగా పరిగణించే రీతిలో న్యాయచట్రాన్ని' రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

'హిందుత్వ, ఫాసిజం ఒకటే' అని ప్రఖ్యాత సామాజిక కార్యకర్త ఆర్యసమాజ్ నాయకుడు స్వామి అగ్నివేష్ ప్రకటించారు. 'దేశ సమైక్యత పురోభివృద్ధికి ఏకైక ప్రమాదకర శక్తి ఆర్ఎస్ఎస్' అని ఆయన అన్నారు. 'అవును హిందుత్వ హిందువులకే ప్రబల శత్రువునీ, ముస్లింలను, క్రైస్తవులను మాత్రమే కాకుండా దేశ జనాభాలో అత్యధిక శాతంగా నిమ్న కులాలను కూడా అణచివేయటం దాని లక్ష్యమని ఆయన అన్నారు. 'భారతదేశ ముఖచిత్రంపైన, హిందూ మతంపైన హిందుత్వ ఉగ్రవాదులు మచ్చ' లాంటివారని ఆయన అన్నారు. హిందుత్వ ఫాసిజానికి రహస్యంగా మద్దతునిస్తున్నందుకు కాంగ్రెస్‌ని ఆయన తూర్పారబట్టారు. 'పెట్టుబడిదారీ నైతిక పతనానికి, హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగానూ, సామాజిక న్యాయానికీ మతసామరస్యానికీ అనుకూలం గాను నూతన, ఐక్య రాజకీయపోరాట అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

కాథలిక్ చర్చ్ ప్రతినిధి జాన్ దయళ్ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. మధ్యతరగతి హిందువులు అనేక మంది తమ పిల్లలని క్రైస్తవ పాఠశాలకు పంపుతున్నారనీ, అయినా హిందుత్వ ఫాసిజాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తున్నారనీ, వారు మౌనంగా ఉంటున్నారనీ అన్నారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకూ, హిందుత్వ లాబీకీ మధ్య మిత్రత్వాన్ని ఆయన ప్రస్తావించారు. శ్రామికుల, ప్రజల ఉద్యమాలు పాశవికంగా అణచివేస్తున్న గుజరాత్, ఒరిస్సా, కర్ణాటక వంటి భాజపా పాలిత రాష్ట్రాలలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ప్రవహించటం యాదృచ్ఛికం కాదని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ ఫాసిజానికి క్రైస్తవులు, ముస్లింలు ఉమ్మడి లక్ష్యం కాబట్టి మతమైనారిటీలకు సామాజిక న్యాయన్ని కలిగించడం కోసం చర్చ్, ముస్లిం బృందాలతో సన్నిహితంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

'నిమ్న' కులాలను, పేదల అణచివేతను కూడా హిందూ ఫాసిజం తన లక్ష్యంగా పెట్టుకున్నది కాబట్టి, సాంఘిక ఆర్థిక న్యాయసాధన ప్రాతిపదికగా, హిందుత్వకు వ్యతిరేకంగా ప్రజా సమీకరణ జరగాలని ప్రసిద్ధ సామాజిక కార్యకర్త, లక్నో విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్స్‌లర్ రూప్‌రేఖ వర్మ అన్నారు. న్యాయవ్యవస్థలోని అన్ని సెక్షన్లకు కూడా మతతత్వం పెచ్చరిల్లడాన్ని ఆమె ప్రస్తావించారు. దాని ఫలితంగా దేశంలో నిజమైన ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు పెను ప్రమాదం రాబోతోందని ఆమె హెచ్చరించారు.

హిందుత్వ రాడికల్స్‌కు - కొన్ని ఉగ్రవాద దాడులకు మధ్య ఉండి ఉండే సంబంధాల గురించి వెంటనే విచారణ జరగాలని మెగసెసె అవార్డ్ గ్రహీత సందీప్ పాండే సూచించారు. ఇండియా, ఇజ్రాయిల్, అమెరికాల మధ్య బలపడుతున్న సైనిక, 'ఉగ్రవాద ప్రతిఘటన' కుమ్మక్కును ఆయన విమర్శించారు. తమ ఆయుధ పరిశ్రమలకు లాభాలు ఆర్జించడం లక్ష్యంగా, ముస్లింలందరూ 'ఉగ్రవాదులు' అని ప్రచారం చేస్తూ దానికి ప్రజల సమ్మతిని పొందడానికి ప్రపంచ శక్తులు చేస్తున్న ప్రయత్నాన్ని కూడా ఆయన విమర్శించారు.

సదస్సు రెండవ సమావేశంలో 'భారతదేశంలో ఫాసిస్ట్ ఉగ్రవాద నెట్‌వర్క్' అనే అంశంపై చర్చలు జరిగాయి. అన్హాద్ సమన్వయకర్త షబ్నమ్ హష్మి తన ప్రారంభోపన్యాసంలో రాజకీయరంగంలోనే కాక, ప్రజాచైతన్యంలో కూడా 'పెద్దఎత్తున' విస్తృతంగా వేళ్లూనుకున్న మతతత్వీకరణ గురించి మాట్లాడారు. హిందుత్వ ఫాసిజం బలపడడానికి భాజపాతో పాటు కాంగ్రెస్‌కి కూడా సమాన బాధ్యత ఉందని ఆమె అన్నారు. ప్రస్తుత కేంద్ర హోంశాఖమంత్రి చేస్తున్న కొన్ని వ్యాఖ్యలు, చర్యలు, ఆర్ఎస్ఎస్ నాయకుడి నుండి మనం ఊహించేదానికన్న భిన్నంగా లేవని ఆమె స్పష్టం చేశారు. క్రైస్తవులపై దాడులను నిరోధించడంలో పూర్తిగా విఫలమైనందుకు, ఉగ్రవాదాన్ని ప్రతిఘటించే నెపంతో అమాయక ముస్లింలను అరెస్ట్ చేస్తున్నందుకు, బూటకపు ఎదురుకాల్పుల్లో చంపుతున్నందుకు తగిన సాక్ష్యాధారాలు ఉన్నా హిందూ ఉగ్రవాదాన్ని కఠినంగా ఎదుర్కొనడానికి అవసరమైన రాజకీయ నిజాయితీని ప్రదర్శించనందుకు ఆమె ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

సుపరిచితుడైన జర్నలిస్ట్ సుభాష్ గటాడె దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన బాంబు పేలుళ్ల ఘటనల్లో హిందుత్వ ఉగ్రవాద బృందాల పాత్ర గురించి ప్రసంగించారు. ఇలాంటి అనేక ఘటనల్లో దాడులకు పాల్పడిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇంటలిజెన్స్ అధికారులు, పోలీసులు ఇలాంటి ఘటనలు వెలుగులోకి రాకుండా చూస్తున్నారని ఆయన అన్నారు. హిందుత్వ ఉగ్రవాదం పట్ల మీడియా అనుసరిస్తున్న నిశ్శబ్ద వైఖరి గురించి కూడా ఆయన మాట్లాడారు. ఉగ్రవాదులనే నెపంతో పోలీసులు అరెస్ట్ చేస్తున్న అమాయక ముస్లింలపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్న మీడియా ఇలాంటి ఘటనల్ని వెలుగులోకి తేవడంలేదు. నాగపూర్‌కు చెందిన రచయిత, మానవహక్కుల కార్యకర్త సురేష్ ఖైర్నార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మీడియా, పోలీసులు, ఇంటలిజెన్స్ అధికారులు ముస్లింలను నిందితులుగా ప్రకటించిన అనేక ఉగ్రవాద దాడులకు, ముస్లిం వ్యతిరేక హిందుత్వ బృందాలే కారకులయ్యుండవచ్చని ఆయన అన్నారు. ఈ దాడులను ముస్లింలకు అంటకట్టడం ద్వారా ముస్లింల పట్ల అసహ్యాన్ని పెంచవచ్చనీ, హిందూ ఓటు బ్యాంకును పటిష్టవంతం చేసుకోవచ్చనీ, తద్వారా ముస్లింలను రాక్షసులుగా చిత్రీకరించడాన్ని, అణచివేయడాన్ని సమర్థించుకునే వాతావరణాన్ని సృష్టించుకోవాలనీ హిందుత్వ బృందాలు భావిస్తున్నాయని ఆయన అన్నారు.

సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది, ఢిల్లీకి చెందిన హ్యూమన్ రైట్స్ లా నెట్‌వర్క్ బాధ్యుడు కోలిన్ గాంన్‌సాల్వ్స్ మాట్లాడుతూ తాము

ఇచ్చిన తీర్పుల ప్రాతిపదికన మతతత్వం, లౌకిక వాదం అనే సమస్యలపై భారతదేశంలోని న్యాయస్థానాలు అనుసరిస్తున్న వైఖరిని పరిశీలించడం అతి ముఖ్యమని అన్నారు. దీనిద్వారా న్యాయమూర్తుల భావజాలాన్ని అర్థంచేసుకోవచ్చునీ, భవిష్యత్తులో రాబోయే తీర్పులను ఊహించవచ్చని ఆయన అన్నారు. వివిధ సుప్రీం కోర్టు తీర్పులను వివరణాత్మకంగా ఉదహరిస్తూ, అవి హిందుత్వ ఎజెండాను, భావజాలాన్ని స్పష్టంగా సమర్థించేవిగా ఉన్నాయని ఆయన నిరాశ వ్యక్తం చేశారు. ఇది న్యాయవ్యవస్థ పునాది బలహీనపడడానికి సూచిక అన్నారు. 'మైనారిటీల దళితుల, కార్మికుల హక్కును కాపాడడంలోనూ, మతహింసకు వ్యతిరేకంగా మనం చేస్తున్న పోరాటాలకు న్యాయస్థానాల మద్దతు లభిస్తుందని అనుకోవడం లేదు' అని అన్నారు. 'అవి క్రమంగా ధనవంతులకు అనుకూలమైన మార్గంలో ప్రయాణిస్తున్నాయని!' ఆయన అన్నారు. 'న్యాయమూర్తులు అందరూ గాని, లేక అత్యధికులుగాని హిందుత్వ అనుకూలురని నేను అనడంలేదు. నేను అంటున్నదల్లా పీడిత హక్కులను కాపాడటంలో చట్టం తలుపులు క్రమంగా మూసుకు పోతున్నాయని మాత్రమే.'

పోలీసులలోనూ, ప్రభుత్వం నియమించిన కమిషన్లలోను మతతత్వం పెరిగిపోవడాన్ని మనం గమనించాలని ఆయన అభిప్రాయం. మైనారిటీలపై జరిగిన ఊచకోత కేసుల్ని పరిశీలించటానికి తాను ఏర్పాటు చేసిన కమిటీలు సూచించినప్పటికీ హిందుత్వ ఉగ్రవాద బృందాలపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అయిష్టతను ఆయన ప్రస్తావించారు. అలాంటి అనేక సంఘటనల్లో మైనారిటీల పై దాడులు చేసిన వాళ్లను వీసమెత్తు నష్టం కూడా కలగకుండా వదిలివేస్తున్నారు. వాళ్లతో కుమ్మక్కయిన పోలీసు అధికారులను శిక్షించడానికి బదులు, వాళ్లకు రక్షణ కల్పిస్తున్నారు. ప్రమోషన్లు ఇస్తున్నారు.

మరో ప్రసిద్ధ న్యాయకోవిదుడు, సుప్రీంకోర్టు న్యాయవాది అయిన ప్రశాంత్ భూషణ్ హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల ప్రమాదకర ఎదుగుదల గురించి మాట్లాడారు. వాళ్లు ఉగ్రవాద బాంబుపేలుళ్లను ప్రారంభించారనీ, మైనారిటీల పై తాము ప్రారంభించిన 'గుజరాత్ నమూనా' నరమేధాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని బెదిరిస్తున్నారనీ అన్నారు. తమకెంత మాత్రమూ బాధ్యతలేని బాంబు దాడుల కేసుల్లో అనేకమంది అమాయక ముస్లింలను అరెస్ట్ చేసి, జైళ్లలో నిర్బంధిస్తున్నారనీ ఈ విషయంలో పోలీసులు, ఇంటలిజెన్స్ వ్యవస్థ, పత్రికారంగం లోని ప్రముఖులు హిందుత్వ శక్తులతోటి, రాజ్యం తోటి కుమ్మక్కయ్యారని చెప్పారు. హిందుత్వ శక్తులు చట్టాలను బహిరంగంగా అతిక్రమిస్తున్నా మైనారిటీలపై దౌర్జన్యం చేస్తున్నా, రాజ్యం మాత్రం వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడం అనే సాకుతో మతతత్వానికి లోబడిన పోలీసులు అమాయక ముస్లిం యువకుల్ని వేటాడడాన్ని నిరోధించాలంటే, పోలీసులతో సంబంధంలేని, కుటిల రాజకీయాలకు లొంగని స్వతంత్ర ప్రతిపత్తి గల చట్టబద్ధమైన విచారణా వ్యవస్థను నెలకొల్పాలని ఆయన ప్రతిపాదించారు. అమాయక ప్రజల్ని 'ఉగ్రవాదులుగా' ముద్రవేసి, వెంటాడుతున్న పోలీసులను విచారించే అధికారం ఆ వ్యవస్థకు ఉండాలని ఆయన అన్నారు. పోలీసులపై వచ్చే ఆరోపణలు విచారించడానికి స్వతంత్ర వ్యవస్థను నెలకొల్పాలని గతంలో సుప్రీం కోర్టు సూచించినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ ఎటువంటి చర్య తీసుకోలేదనీ, దాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఇపుడు ఉందనీ ఆయన అన్నారు.

రాజ్యానికి చెందిన ఇతర విభాగాల వలె న్యాయవ్యవస్థలో కొంత భాగం కూడా మతపరమైన వివక్షతో కూడిన దృష్టికోణంతో ఉందని ఆయన ప్రస్తావించారు. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం లోపించిందనీ, మతసంకుచిత దృష్టితో ప్రభావితుడైన న్యాయమూర్తిని అభిశంసించడం కష్టసాధ్యమని ఆయన అన్నారు. దీన్ని అరికట్టాలంటే న్యాయమూర్తులపై ఆరోపణలను విచారించడానికి స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, దానిమూలంగా న్యాయమూర్తులు మతతత్వ దృష్టికి లోను కావడం కష్టం అవుతుందనీ ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో విడుదలైన నానావతి కమిషన్ నివేదికను ఆయన ప్రస్తావిస్తూ, 'నానావతి చేసిన తప్పుడు పనికి ఆయనను నేరపూరిత కుట్ర' కింద విచారించవచ్చని అన్నారు. భారతదేశం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఒడంబడిక పై సంతకం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలా చేస్తే మైనారిటీలు నిందితులుగా ఉన్న కేసులను న్యాయమూర్తులు మతతత్వానికి లోనవుతారన్న భయాందోళనలు ఉన్నపుడు, వాటిని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. ఆ ఒడంబడిక మీద సంతకం చేయని అతి కొద్ది దేశాలలో ఇండియా ఒకటి. సంతకం చేస్తే నరేంద్ర మోడి గుజరాత్‌లో చేసిన నరమేధం వంటి కేసులను ఆ కోర్టుకు తీసుకువెళ్లి న్యాయాన్ని పొందే అవకాశం ఉంటుంది.

సదస్సు మూడవ సమావేశంలో 'ఫాసిజం – నయా ఉదారవాద ఆర్థిక విధానాలు' అనే అంశంపై చర్చ సాగింది. హిందుత్వ ఫాసిజాన్ని కేవలం మత, సాంస్కృతిక, రాజకీయ ధోరణిగా మాత్రమే పరిగణించడం తప్పు అని సామాజిక కార్యకర్త, వైద్యులు అయిన అభయ్ శుక్లా అన్నారు. హిందుత్వ ముసుగులో ఉన్న, ఫాసిజాన్ని అణచివేత స్వభావం కల్గిన వ్యవస్థీకృతమైన స్థానిక ప్రపంచ వ్యాపిత శిష్టవర్గం ప్రతిపాదిస్తున్న ఆర్థిక ఎజెండా కోణం నుండి కూడా అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆ ఫాసిజానికి అత్యంత దురాశపూరితమైన నయా ఉదారవాద పెట్టుబడి దారీ దోపిడీ వ్యవస్థకు మధ్య సంక్లిష్టమైన సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. అణచివేతకు గురి అవుతున్న వర్గాలు, కులాల దృష్టిని నిజమైన వర్గ, కుల పీడకుల నుండి మళ్లించి, ముస్లింలు, క్రైస్తవులు వంటి 'ఊహజనితమైన, సృష్టించబడిన' శత్రువులవైపు మళ్లించడానికి మత హింసాకాండ ఫాసిజం ఉపకరిస్తుందనే వాస్తవాన్ని గుజరాత్ నిరూపించిందని ఆయన ప్రతిపాదించారు. భారత శిష్టవర్గం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా నిరుద్యోగం విస్తృతమవుతున్నది. పేదలు అడుక్కుతినే స్థితికి దిగజారుతున్నారు. ఇలాంటి సన్నివేశంలో అణగారిన వర్గాల నిరసనను, ప్రతిఘటనను బలహీనపరచడానికి హిందుత్వ ఫాసిజం ఒక సాధనంగా ఉపయోగపడుతుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్త పరిచారు.

ఇదే అంశాన్ని మరింత వివరిస్తూ సుప్రసిద్ధ అభివృద్ధి అర్థశాస్త్రవేత్త, డాక్యుమెంటరీ సినీ నిర్మాత జయమెహతా నయా ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా పెచ్చు పెరుగుతున్న ఆర్థిక అభద్రతా భావం సామాజిక మానసిక సంక్షోభాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించారు. పేద, మధ్యతరగతి ప్రజలలో ఉంటూ ఈ అభద్రతాభావాన్ని సాకుగా

వస్తు వినియోగ సంస్కృతితో, పతనమవుతున్న విలువలతో తయారైన, తయారవుతున్న ఒక నయా మధ్యతరగతి గురించి వివరిస్తున్నారు **వి. హనుమంతరావు**

ఉన్నత మధ్యతరగతి ఆవిర్భావం

దేశంలో 1991లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్థికరంగంలో వచ్చిన మార్పుల గురించి, అవి దేశ సార్వభౌమత్వానికి తెచ్చిపెట్టిన ప్రమాదం గురించి పుంఖానుపంఖాలుగా పుస్తకాలు, వ్యాసాలు, పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయి. రాజకీయ ఉద్యమాలు నడిచాయి కాని సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆ సంస్కరణలు ఎటువంటి మార్పు తీసుకు వచ్చాయి అనే విషయం గురించి సమగ్రంగా లోతైన పరిశీలన జరగలేదు. ఆ మార్పును మనం రోజూ చూస్తున్నాం, స్పందిస్తున్నాం కాని ఆ మార్పు సమాజాన్ని ఎలా ప్రభావితం చేసిందో, గ్రంథస్తం జరిగిందో దాని స్వరూపస్వభావాలేమిటో గ్రంథస్తం చేసిన తెలుగు పుస్తకం ప్రచురితమైనదేమో నాకు తెలియదు. నిజానికి విశ్వ విద్యాలయాల్లో పి.ఎచ్.డి. చేసే విద్యార్థులు ఈ విషయాన్ని తమ పరిశోధనకు ఎంపిక చేసుకుని ఉండాల్సింది. కనీసం పి.ఎచ్.డి. చేసే విద్యార్థులకు గైడ్స్ ఉంటారు కాబట్టి వారయినా విద్యార్థులకు సూచించి ఉండాల్సింది. అటువంటి అధ్యయనాన్ని నా ఈ వ్యాసం ప్రేరేపిస్తుందేమోనని నా ఆశ.

1991లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టిన తర్వాత ఒక కొత్త మధ్యతరగతి వర్గం ఆవిర్భవించింది. బ్రిటిష్ పరిపాలనా కాలంలో ఆంగ్ల భాష చదవటం, రాయటం, మాట్లాడటం నేర్చిన వారికే ఉద్యోగాలు లభించేవి. అప్పట్లో, ఆ తర్వాత స్వతంత్రం వచ్చేవరకూ వారే మధ్య తరగతి జీవులు. వారు ఇటు పేదవారూ కాదు, అటు ధనికులూ కాదు. వారి జీవితం మధ్యస్త స్థాయిలో ఉంటుంది. కాగా వారి ఆలోచనలు కూడా మధ్యస్తంగానే ఉంటాయి. బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులు కావటంతో పాలకుల అదుపాజ్ఞల్లో వినయ విధేయతలతో ఉండేవారు. అయితే, అదే సమయంలో ఆంగ్ల భాషనభ్యసించిన అనేక మంది మేధావులుగా రూపొందారు. పరపాలకుల పాలనను, విధానాలను, నిర్ణయాలను విమర్శించేవారు. గాంధీజీ రాజకీయ ప్రవేశంతో వారికో మార్గం, వేదిక లభించింది. గాంధీజీ పిలుపును గ్రామాలకు తీసుకునిపోయి ప్రచారం చేసింది ఈ మధ్య తరగతే. అదే సమయంలో అధికారంలో ఉన్న తెల్ల దొరల మెప్పు పొందటానికి పాలకులకు గులాములుగా వ్యవహరిస్తూ, అధికార నిచ్చెన

తీసుకుని వాళ్లకు ముస్లిం వ్యతిరేకతను, ఇప్పుడు క్రైస్తవ వ్యతిరేకతను, రెచ్చగొట్టి, హింసాకాండకు పాల్పడడానికి – శిష్టవర్గాల ప్రయోజనాలను ప్రతిబింబించే హిందుత్వ శక్తులకు అవకాశం లభిస్తోందని ఆయన అన్నారు. ఇలాంటి ఆర్థిక, అభద్రతా భావనలో మత మౌఢ్యశక్తులు బలం పుంజుకోవడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుందని సామాజిక కార్యకర్త జర్నలిస్టు అయిన సత్యశివరామన్ అన్నారు. ఆ శక్తులు, ఇలాంటి నిరాశపూరితమైన వాతావరణంలో ఒకవైపు అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తూ, మరోవైపు మత వ్యాపారీకరణనీ, రాజకీయీకరణను ఇనుమడింప చేస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఢిల్లీకి చెందిన కార్యకర్తల బృందం ఇన్సాఫ్ (ఐ.ఎన్.ఎస్.ఎ.ఎఫ్.) సమన్వయకర్త అనిల్ చౌదరి ఈ వాదనను మరింత విపులీకరిస్తూ ఫాసిజం, పెట్టుపడిదారీ వ్యవస్థ, యుద్ధం చెట్టాపట్టాలేసుకుని ముందుకు పోతున్నాయనీ, ఫాసిజాన్ని ఒక 'ఆర్థిక అంశం' గా చూడాలనీ అన్నారు. ప్రస్తుత స్థితికి భారతదేశంలో రాజ్యం పేదప్రజల పట్ల తన విధ్యుక్త ధర్మాన్ని చాలావరకు వదిలి వేసిందనీ, ప్రపంచ పెట్టుబడి రాజ్యంపై పట్టు సాధించిందని, రాజ్యం దాని ఉనికికి సంబంధించిన నైతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ ఆయన అన్నారు. ప్రపంచ పెట్టుబడి ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షేమ దశ నేపథ్యంలో హిందుత్వ ఫాసిజాన్ని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాజ్యం కొనసాగడానికి ఉన్న ఒకే ఒక హేతుబద్ధ కారణం ఏమిటంటే నయా ఉదారవాద ఆర్థిక విధానాలు సృష్టించిన అంతర్యుద్ధం లాంటి పరిస్థితులలో 'రక్షణ' బాధ్యతను నిర్వహించడం. 'ముస్లింలందరూ ఉగ్రవాదులే' అని సృష్టించబడిన భావనను ఈ నేపథ్యంలో పరిశీలించాలి. ఎందుకంటే 'ముస్లిం ఉగ్రవాదాన్ని' ఎదుర్కోవడం అనే ఒక అంశంపైననే అనేక రాజ్యాలు తమ హేతుబద్ధతను, న్యాయబద్ధతను చాటుకుంటున్నాయి కాబట్టి, లెనిన్ చెప్పినట్లుగా రాజ్యం పాలకవర్గాలకు చెందిన సాయుధ విభాగమని చౌదరి అన్నారు. రాజ్య ఉగ్రవాదానికి ఇతర ఉగ్రవాదాలకు మధ్య ఉండే సంబంధాన్ని ప్రస్తావిస్తూ, ఆ రెండిటిలో ఏ ఒక్కటీ విడిగా మనలేదు ఆయన అన్నారు.

మతతత్వ ఫాసిజాన్ని వ్యతిరేకించే పోరాటాన్ని పదునెక్కించడానికి తీసుకోవలసిన అనేక చర్యల ప్రకటనతో ఈ సదస్సు ముగిసింది. అయితే ఈ కార్యాచరణకు ఎవరు, ఎప్పుడు, ఎలా నడుం బిగిస్తారో వేచి చూడవలసిందే.

(తెలుగుసేత: సి.ఎస్.ఆర్. ప్రసాద్) వీ

ఎక్కి పైకి పైపైకి పోయి ఉన్నత పదవులనధిరోహించి స్వాతంత్ర్యోద్యమం పట్ల క్రూరాతి క్రూరంగా ప్రవర్తించినవారు లేకపోలేదు. వీరు ఉన్నత మధ్యతరగతివర్గానికి చెందినా, వారి సంఖ్య అత్యల్పం. గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి రైతాంగం, ఫ్యూడల్ భావాలు కల భూస్వాములుండగా మధ్యతరగతి రైతాంగం ఎక్కువలో ఎక్కువగా స్వతంత్ర పోరాటంలో పాల్గొనటం లేదా సానుభూతితో ఉండటం జరిగేది. ఆదాయం దృష్ట్యా చూస్తే అటు మధ్యతరగతి రైతాంగం కాని ఇటు పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారుకాని, ఏవో అనుకోని పరిణామాలు వస్తే తప్ప బొటాబొటీగా సంసారాలు చేస్తూ వచ్చారు. హైదరాబాద్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినినాటికి మధ్య తరగతి అనేది లేనే లేదు. మధ్యతరగతి జీవుల ఉనికిని చాటే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల జాడేలేదు. విలాస జీవితం గడిపే వారికి అబిడ్స్ ప్రాంతం, ఇతరులకు సుల్తాన్ బజార్ ప్రాంతం మార్కెటింగ్ స్థలాలు. భారీ కొనుగోళ్లు, వివాహ వస్త్రాలు కావాల్సి వస్తే అటు మద్రాస్ నగరం, ఇటు తెలంగాణ ప్రాంత వాసులు బొంబాయికి వెళ్లేవారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ పరిపాలనా పగ్గాలను కాంగ్రెస్ నాయకుల చేతుల్లో పెట్టి వెళ్లిపోయిన తర్వాత మెల్లగా నిదానంగా మధ్యతరగతి వర్గం రూపు దిద్దుకోవటం ప్రారంభమైంది. పరిశ్రమలు వెలిసాయి. బాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలు ప్రభుత్వరంగంలో చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాలు మధ్యతరగతి విస్తరణకు దారితీసాయి. మధ్యతరగతి వర్గంలో కాస్త పై స్థాయిలో నివసించటం ప్రారంభమైంది. అప్పట్లో ఆడపిల్లల తండ్రులు ప్రభుత్వోద్యోగి అయితే ఫర్వాలేదు. తమ బిడ్డనిచ్చి వివాహం జరిపించేవారు. ప్రభుత్వరంగంలో బాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల అవతరణతో పిల్లల తల్లితండ్రుల దృష్టి వారి వైపు మళ్లింది. పెళ్లిళ్లలో మార్కెట్ కట్నాల డిమాండ్ పెరిగింది. హెచ్చు కట్నాలే కాక స్కూటర్లు, రిఫ్రిజిరేటర్లు అదనంగా కోరటం జరిగింది. మధ్యతరగతి యూనియన్లలో చేరటం జీతనాతాల కోసం ఆందోళనలు చేయటం ప్రారంభించినా, కార్మికవర్గాన్ని వారి పోరాటాలను, ఉద్యమాలను చిన్నచూపు చూసేవారు. వారి దృష్టి ఆర్థికంగా ఇంకా పైపైకి పోవాలనే ఉండేది. ఇటు కార్మికవర్గంతో చేతులు కలపలేదు. అటు పైకిపోయే అవకాశాలూ తక్కువ. ఒకరకంగా వారు త్రిశంకు స్వర్గంలో నివసించేవారు.

అప్పటికి కుటుంబ నియంత్రణ ఇపుడున్నంత ప్రాచుర్యంలోకి రాకపోవటంతో, వారికి విద్యా బుద్ధులు గరపటం, ఆరోగ్య సమస్యలు తలెత్తటం, పెళ్లిళ్లు పేరంటాలు జరపాల్సిరావటంతో వారి ఆదాయాలు సరిపోక అనేకమంది మధ్య తరగతిలో కింది స్థాయికి దిగజారిపోవటం, అతి కొద్దిమంది మాత్రం పైకి ఎగబాకటం జరిగేది. ఆర్థికంగా కుటుంబ పోషణ కష్టం కావటంతో బల్లకింద చేతులు చాచటం ప్రారంభమైంది. ఆర్థికంగా కాస్త పై స్థాయికి చేరుకున్న వారిని చూసి, తాము కూడా ఆ స్థాయికి చేరుకోవాలనే తహతహ వారిలో కనిపించింది. ఇదే సమయంలో ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, పాప్యులిస్ట్ కార్యక్రమాలు చేపట్టడంలో అవినీతి, లంచగొండి తనం, ప్రభుత్వ కార్యాలయాల్లో చోటు చేసుకుంది. మొత్తం మధ్య తరగతినంతా అదే బ్రష్‌తో పెయింట్ చేస్తున్నానని అనుకోకండి. ఇంత శాతం మంది ఇలా దిగజారిపోతున్నారని కూడా అంచనా వెయ్యబోవటం లేదు. ఈ ధోరణులు మధ్యతరగతిని మెల్లమెల్లగా తమ విషకౌగిలిలో ఇముడ్చు కుంటున్నాయని మాత్రమే చెప్పగలను.

ఈ నేపథ్యంలో ఉద్భవించింది నూతన మధ్యతరగతి లేదా నయా మధ్యతరగతి. 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, కంప్యూటర్ టెక్నాలజీ, బహుళ జాతి సంస్థల కార్యాలయాలకు పుట్టిన బిడ్డ ఈ నూతన మధ్యతరగతి. వీరంతా ఉన్నత విద్యనభ్యసించిన వారు. ఉన్నత విద్యాస్థాయికి చేరుకోగలిగింది ధనిక, సంపన్న రైతాంగం కాబట్టి వారు ఉన్నతస్థాయి వర్గానికి చెందినవారు. వీరిలో ఎక్కువలో ఎక్కువ మంది సేవా రంగంలో పనిచేస్తున్నవారు. వీరిలో తక్కువ మోతాదులో నైపుణ్యత కలిగిన కార్మికవర్గం కూడా ఉంది. కార్లు, మోటారు సైకిళ్ళు, ఖరీదైన ఫ్లాట్స్, అంతే ఖరీదైన క్లబ్బుల్లో సభ్యత్వం, విదేశాలకు కుటుంబ సమేతంగా విహార యాత్రలు, అర్ధరాత్రి నృత్యాలు, కేబరేలు, దిగజారిన నీతి నియమాలు – ఇవి ఈ తరగతికి చిహ్నాలు. సంపన్న కుటుంబాలంటే ఉన్నత వర్గాలు కాబట్టి వీరంతా ఆ వర్గానికి చెందిన వారే. ఆ వర్గాలకున్న అవలక్షణాలన్నీ వీరికీ అబ్బాయి. ఇంకో మెట్టు ఎక్కితే వీరు అత్యంత సంపన్నుల జాబితాలో (ఆ జాబితాలో అట్టడుగునే కావచ్చు) చేరిపోతారు. వీరి బిడ్డలు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలకే వెళ్తారు. ఉన్నత విద్యలనభ్యసిస్తారు. సామాన్య ప్రజలు పన్నులద్వారా చెల్లించే ధనంతో వారు ఉన్నత విద్యనభ్యసించి అమెరికాకు, యురోపియన్ దేశాలకు మరింత డబ్బు సంపాదించటానికి ఎగిరి పోతారు.

దేశాన్ని ప్రపంచబ్యాంక్‌కు తాకట్టు పెట్టటానికి కారణమైన నూతన ఆర్థిక సంస్కరణలను వీరు గట్టిగా బలపరుస్తారు. కారణం స్పష్టం. వీరు వారి ప్రస్తుత ఉన్నత స్థాయికి చేరడానికి ఈ సంస్కరణలే అంతులేని అవకాశమిచ్చాయి. మన స్థూల జాతీయాదాయంలో సగానికి సగం సేవలరంగం నుంచి వస్తుందంటే, అందుకు వీరు, వీరి ఆదాయాలే కారణం. వీరికొచ్చే జీతాలు లక్షల్లో ఉంటున్నాయి. సేవలరంగంలో ముఖ్యంగా ఐ.టి.రంగంలో పనిచేసే వారు సంపాదించే డబ్బు ఎలా ఖర్చు పెట్టాలో వారికే తెలియదు. వీరు మహా అయితే షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడతారు. ఒక ఫ్లాట్ కొంటారు. ఖరీదైన ఫర్నిచర్, ఫ్రిజ్, టి.వి. ఇతర ఎలక్ట్రానిక్, వినియోగ విలాస వస్తువులు కొంటారు. ఈ వస్తువులకు గిరాకీ ఏర్పడ్డంతో మాల్స్, బిగ్ బజార్లు కిటకిట లాడుతున్నాయి. అదే వస్తువు కొత్త మోడల్ వస్తే పాత మోడల్ ఇంట్లో ఉన్నా, కొత్త దానిని కూడా కొంటారు. కారు ఉంటే, కొత్త మోడల్ వస్తే అది కూడా కొంటారు, షాపింగ్ చేస్తారు, క్లబ్బులలో కాలక్షేపం చేస్తారు. చెప్పొచ్చేదేమిటంటే వీరు ఉత్పత్తి కార్యక్రమాల్లో పాల్గొనరు. వినియోగ సంస్కృతి విస్తరించటానికి కారణం వీరే. పరిశ్రమల విస్తరణ వినియోగ, విలాస వస్తువుల తయారీ బాటలో జరుగుతోంది. ఇందువల్ల స్థూల జాతీయాదాయం పెరుగుతుంది కాని దాని ఫలితాలు యావన్మంది ప్రజలకు (ఇన్‌క్లూజివ్ గ్రోత్) అందటం లేదు. ప్రపంచంలో అభివృద్ధికి టెక్నాలజీ కీలక పాత్ర వహిస్తుంది. పశ్చిమ దేశాల అభివృద్ధికి టెక్నాలజీయే కారణం. కాని అదే సమయంలో ఉత్పత్తిలో అధునాతన టెక్నాలజీ ఉపయోగించటంతో అదే పనిని, అదే ఉత్పత్తిని తక్కువ మంది కార్మికులతో సాధించే వీలు కలిగింది. ఫలితం నిరుద్యోగం. ప్రభుత్వంలో, పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కుంచించుకుపోతున్నాయి. చేతుల్లో

టెక్నాలజీ ఉన్నా, అలాంటి వారి సంఖ్య పెరుగుతూ ఉండటంతో బహుళజాతి సంస్థలు, కార్పోరేట్ సంస్థలు ఉద్యోగులకు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తున్నారు. ఆ ఉద్యోగులను ఏరోజునైనా బయటకు పంపివేయవచ్చు. ఆ సంస్థ ఏ బట్టల మాల్ అయితే, తొలగించబడిన కార్మికులు తోపుడు బళ్ల వ్యాపారానికి మళ్లుతున్నారు. మానవ సంపదను దుర్వినియోగం చేయటమే అవుతోంది.

రాజీవ్‌గాంధీ ప్రధాని అయిన తర్వాత '21వ శతాబ్దంలోకి' అనే నినాదాన్ని ఆచరణలో పెట్టటంతో నయా మధ్యతరగతి వ్యవస్థ అవతరించింది. హై టెక్నాలజీ, యాజమాన్య నైపుణ్యం, పోటీ ప్రపంచంలో ప్రవేశించాలనే పిలుపు, ప్రభుత్వ రంగంపై విమర్శలాంటివాటిపై శ్రద్ధ కేంద్రీకరించడంతో దేశం 1991లో ఒక మూల మలుపు తిరగడానికి ప్రాతిపదిక ఏర్పాటైంది. సోషలిజం, గరీబీ హఠావో కార్యక్రమాలు, ఆలోచనలు నిలువు లోతున పాతిపెట్టబడ్డాయి. అప్పటి వరకు భారీ పరిశ్రమలు, స్వయం పోషకత్వం వైపు దేశాన్ని నడిపించే పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ వస్తే, ఆ తరువాత కాలంలో కార్లు, మోటారు సైకిళ్లు, స్కూటర్లు, రిఫ్రిజిరేటర్లు, వినిమయ విలాస వస్తువులు తయారు చేసే పరిశ్రమల మీదకు దృష్టి మళ్లింది. దేశంలో వినిమయ సంస్కృతి విస్తరిల్లింది. విదేశీ పెట్టుబడులు, విదేశాల నుంచి దిగుమతులు, ఆ దిగుమతుల మీద ఆంక్షల తొలగింపు వంటి పరిణామాలకు దారితీసింది. ఇది నయా మధ్యతరగతి విస్తరణకు తోడ్పడింది, వారే మార్కెట్ ధరలకు నిర్దేశకులయ్యారు. మామూలు మధ్యతరగతికి, నూతన మధ్యతరగతికి మధ్య ఆ సరిహద్దు రేఖ ఏర్పడింది.

ప్రభుత్వం తమకనుకూలమైన, తమ ప్రయోజనాలకనుగుణమైన విధానాలను అవలంబించాలని నయా మధ్యతరగతి కోరుకోవటం ఆశ్చర్యపడాల్సిన విషయం ఏమీ కాదు. ప్రభుత్వం కూడా ఈ నూతన మధ్యతరగతి ఆవిర్భావాన్ని ఆహ్వానించింది. మామూలు మధ్య తరగతి నుంచి నూతన మధ్య తరగతి వర్గం రూపుదిద్దుకోకపోతే, వారు కార్మిక వర్గ స్థాయికి దిగజారిపోతారు, కార్మిక వర్గ బలం పెరుగుతుంది. ఇది ప్రభుత్వంలో ఉన్న వర్గాల ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. అందుకనే బ్యాంకులు, వినియోగ విలాస వస్తువుల కొనుగోలుకు, గృహ నిర్మాణాలకు అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే ఏర్పాటు చేసింది. దేశానికి తిండి పెట్టే రైతాంగానికిచ్చే రుణాలపై 9 నుండి 11 శాతం వడ్డీ విధిస్తే, వినియోగ విలాస వస్తువులకు కావలసిన నిధులు మీద వడ్డీ 5 శాతానికే తగ్గించింది. విదేశీ యాత్రలకు డాలర్లు పుష్కలంగా లభించే ఏర్పాట్లు చేసింది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ప్రభుత్వ విధానాల ఫలితంగా ఇప్పటికే సమాజంలో పేద, సంపన్న వర్గాల మధ్య అంతరం పెరుగుతూ వస్తోంది. లంచగొండితనం ఈ అంతరాలను మరింత పెంచింది. ఇప్పుడు నయా మధ్య తరగతి అనే మరో దొంతరను సృష్టించింది. సమాజ శ్రేయస్సు స్థానే వ్యక్తిగత శ్రేయస్సు చోటుచేసుకుంది. నేటి పరిస్థితిలో డబ్బు సంపాదించడమే భద్రతను గ్యారంటీ చేస్తుందనే అభిప్రాయం బలపడింది.

స్వాతంత్ర పోరాటంలో మధ్యతరగతి వర్గం గణనీయమైన పాత్ర వహించింది. స్వాతంత్ర్యోద్యమ పిలుపును గ్రామ గ్రామాలకు తీసుకుని వెళ్ళింది. తమ ఆస్తులను పోగొట్టుకున్నారు. గాంధీజీకి తమ వంటి మీది ఆభరణాలను స్త్రీలు అర్పించుకున్నారు. జైళ్ల పాలయ్యారు. ఆ విధంగా వారొక కీలక పాత్ర వహించారు. స్వతంత్ర్యం వచ్చిందే తడవుగా వారిలో ఉద్యమ స్ఫూర్తి సడలింది. కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం వేట ప్రారంభించారు. మధ్యతరగతి వర్గం ఉద్యోగాల్లో చేరారు. వారి ఆలోచనలు మారాయి. ధనస్వామ్యం విస్తరిస్తున్న వాతావరణంలో జీవిస్తున్న వారి లక్ష్యం కూడా ఆ వైపే మళ్లింది. తమ జీత భత్యాల పెంపుదల ఉద్యోగాల్లో ప్రమోషన్లు, తమ బిడ్డల చదువులు, వారిని అమెరికా పంపాలనే తహతహ – ఈ ఝంఝూటనలో పడ్డారు. అయితే ఆర్థిక పరిస్థితులు వారికి సహకరించలేదు. ఉద్యమాల్లో పాల్గొని సమ్మెలు చేశారు. వారు తమ జీత భత్యాల కోసమే కాక వారు పనిచేసే సంస్థల ప్రయోజనాల గురించి పట్టించుకోవటం ప్రారంభించారు. ఈ మార్పును ప్రభుత్వం హర్షించాల్సింది పోయి ప్రమాద సంకేతాన్ని చూసింది. వారు ఆక్టివిజ్ అయి ఉద్యమాలను విస్తరించటం ప్రారంభిస్తే తమ పీఠాలు కదిలిపోతాయి. అటు గ్రామాల్లో ఇటు పట్టణాల్లో ప్రజలు, మధ్య తరగతి వర్గం ఉద్యమాల్లో చేరితే వాటినుంచి ఉద్భవించే సునామీలో తమ ప్రభుత్వం కొట్టుకుపోతుంది కాబట్టి వారిని బుజ్జగించాలి, దువ్వాలి, జోకొట్టాలి, నాలుగు రొట్టెముక్కలు పారేస్తే వారే సద్దు మణుగుతారు. ఈ ఆలోచనకు ఆచరణ స్వరూపం ఇవ్వడమే నూతన మధ్యతరగతి సృష్టి. బ్రిటిష్ పాలకుల్లాగే విభజించి పాలించు అనే సూత్రాన్ని అమలు పరిచారు. మధ్యతరగతిని కిందిస్థాయి, పై స్థాయి ఉద్యోగులుగా విభజించారు. పై స్థాయి వారికి పెట్రోలు ధర పెరిగినా, ఇతర ధరలు చుక్కలు చూస్తున్నా భరించే స్తోమతను ఏర్పాటు చేసింది. వారు ఉద్యమాలలో పాల్గొనకపోవటమే కాక వాటిని నిరసించే పరిస్థితిని కల్పించారు. ఇందులో ప్రపంచబ్యాంక్ ప్రమేయం కూడా ఉంది. రాయల్ జీవితాలకు అలవాటు పడినవారు నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉంటారు కాబట్టి వారిని లోబర్చుకుని తన విధానాలను వీరి ద్వారా నిర్ణయ వ్యవస్థలో చొప్పించటం. ఇదేదో పెద్ద కుట్ర అని అనుకోవల్సిన పని లేదు; బూర్జువా ప్రభుత్వాల, సంస్థల స్వభావమే అది. అటు కార్మిక వర్గ నాయకత్వంలో లేబర్, అరిస్టోక్రసీ వృద్ధి చెంది వర్గేతర పథంలో నడిపిస్తున్నారు. గొప్ప విప్లవకారులుగా ఉపన్యాసిస్తూ ఆచరణలో కార్మికోద్యమాలను విచ్ఛిన్నం చేస్తున్నారు. ఇటువంటి వారు ప్రభుత్వానికి దగ్గిర చుట్టాలు. వీరు కూడా ఉన్నత మధ్య తరగతిలో చేరుతారు.

మధ్యతరగతి ముఖ్యంగా యువతను, వారి ఆలోచనలను పక్కదారి పట్టించడానికి పాలకవర్గం సినిమా, టి.వి.లను ఒక పదునైన ఆయుధంగా ఉపయోగిస్తోంది. స్త్రీలపై అణచివేతలు, అవమానాలు, వేధింపులు పెరగడానికి పరోక్షంగా దోహదపడుతోంది. పేదలు తమ బాధలను మర్చిపోవడానికి, తాత్కాలిక ఉపశమనం పొందడానికి కల్లు, సారాయి తాగితే, విద్యాధికులమనుకునే తరగతి మనుషులు ఆ కారణమైన లేకుండానే మద్యానికి, మగువకు బానిసలవుతున్నారు; గృహిణులు హింసకు గురవుతున్నారు. కుటుంబాల్లో చిచ్చు రగులుతోంది. ఇదంతా ప్రభుత్వ విధానాల చలవే.

నయా మధ్య తరగతి ఆవిర్భావం సమాజంలో ఎటువంటి మార్పులకు దారితీస్తుందో ఒక పరిమితమైన ప్రయత్నమే ఈ వ్యాసం. ఈ విషయమే సామాజిక మార్పులను అధ్యయనం చేసేవారు మరింత లోతుగా విశ్లేషించటం అవసరం. వీ

ఎన్నికల ద్వారా ఏమీరాదనే విషయాన్ని గ్రహించి ప్రజాపోరాటాలకు సమస్త తెలంగాణ ప్రజానీకాన్ని సమాయత్తం చేసి, ప్రజాస్వామిక తెలంగాణ సాధన దిశగా సాగాలని అంటున్నారు **ఆకుల భూమయ్య**

ఎన్నికల అంశంగా ప్రత్యేక తెలంగాణ

తెలంగాణ ఉద్యమం పునఃప్రారంభమయి పుష్కరకాలం గడిచింది. ఈ ఉద్యమం అనేక మలుపులు తిరిగి కీలక దశకు చేరింది. చిత్తశుద్ధితో, నిజాయితీగా తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పనిచేసే వాళ్లతో పాటు ఈ ఉద్యమంలోకి స్వప్రయోజనపరులు చాలామందే చేరారని గమనించగలం. మొదట మేధావులు, కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు ఈ ఉద్యమాన్ని ప్రారంభించినప్పటికీ అనతి కాలంలోనే ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి లాంటి రాజకీయ నాయకులు చేరి ఎన్నికలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఆ సందర్భంలోనే వరంగల్ డిక్లరేషన్ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పింది. భౌగోళిక తెలంగాణ మాత్రమేకాదు ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజల ఆకాంక్షలు ముందుకు వచ్చాయి. తర్వాత ఏర్పడిన తెలంగాణ జనసభ, తెలంగాణ మహాసభలు– ప్రజాస్వామిక తెలంగాణ, బహుజన తెలంగాణ నినాదాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడం జరిగింది. నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యమంపై ఉక్కుపాదం మోపి అణిచివేతకు గురిచేసింది.

1968–69 ఉద్యమంలో అమరులయిన విద్యార్థి యువకులకు తోడు బెల్లి లలిత, అలువెల్లి రవీందర్‌రెడ్డి, పొన్నాల చంద్రమౌళి, అయిలన్న లాంటి ఉద్యమకారులను పొట్టనపెట్టుకుంది. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సుదర్శన్, నల్లవసంత్, కనకాచారిలను చంపించి తెలంగాణ ఉద్యమం పట్ల తన నిజస్వరూపం ప్రదర్శించింది. తెలంగాణ నినాదం ఎత్తుకున్న గద్దర్‌పై కాల్పులు, వీరన్నలను చంపి తెలంగాణ ఉద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచే ప్రయత్నం చేసిన తెలుగుదేశం ప్రభుత్వం చివరికి తెలంగాణ పేరు ఉచ్చరించకుండా వెనుకబడిన ప్రాంతాలుగా పిలవాలని రూలింగ్‌లు యిచ్చేదాకా వెళ్లింది. 2000 మే, జూన్, జూలైలలో ఆరు జిల్లాల్లో ప్రజాచైతన్య యాత్ర జరిపి ఎనిమిది వందల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తెలంగాణ సమస్యపట్ల ఉద్యమ ఆవశ్యకత పట్ల చేసిన ప్రచారం, తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చింది.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకు వరంగల్‌లో శ్రీకాంత్, నర్రా రాంరెడ్డి, మహబూబ్‌నగర్‌లో టిఎస్ఎఫ్ విద్యార్థులను రాడికల్స్ అని అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేశారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంకు చెందిన పెంటయ్యపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేశారు. మెదక్ సత్తయ్య, జహంగీర్, పాటలు పాడడం మానుకోవాలని వారి కుటుంబ సభ్యులను బెదిరించారు. కరీంనగర్‌లో సూర తిరుపతిరెడ్డిని ఉద్యమంలో పాల్గొన్నందుకు నిర్బంధానికి గురిచేశారు. నల్లగొండలో టీచర్లపై అక్రమ హత్యకేసులు బనాయించారు. నిజామాబాద్‌లో బీడీ కార్మికులను వేధింపులకు గురిచేశారు. అదిలాబాద్‌లో ఏబూషి ఆగయ్య, స్వయం చిన్నయ్యలను తెలంగాణ సభలకు వచ్చినందుకు చిత్రహింసలకు గురిచేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడుతున్న ఉద్యమ నాయకులను హత్య చేస్తామని హెచ్చరికలు చేశారు. ఉద్యమ శక్తులు అణిచి వేయబడడంతో పాటు వందలాది మందిని అక్రమకేసుల్లో ఇరికించి, చిత్రహింసల పాలు చేసిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి భౌగోళిక తెలంగాణ నినాదం ఇచ్చింది. ఉద్యమపార్టీగా ముందు చెప్పుకున్న వెనువెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ ప్రభావాన్ని ఓట్లుగా మల్చుకుంది. ఈ నేపథ్యంలోనే కొంతమంది మేధావులు తెరాసకు బాసటగా నిలిచి సిద్ధాంతాల్ని వల్లించారు. లాబీయింగ్ ద్వారానే తెలంగాణ అంటూ ఒక్క రక్తపు చుక్క రాకుండా తెలంగాణ తెస్తామని చెప్పారు. విద్యార్థులు, కార్మికులు, రైతులెవరూ రోడ్లమీదకు రావాల్సిన పనిలేదు, ఓట్లు వేయిస్తే చాలని పోరాటాలు అవసరంలేదని ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు.

2004 ఎన్నికలు వచ్చాయి. పొత్తులు, ఎత్తులు, జిత్తులు ముమ్మరంగా చోటుచేసుకున్నాయి. తెలుగుదేశం పార్టీ సమైక్యవాదం, ప్రపంచబ్యాంక్ నమూనా అభివృద్ధి, నక్సలిజం నిర్మూలన అంశాల్ని ఎన్నికల ఎజెండాగా పెట్టింది. కాంగ్రెస్ తెరాసలు, సిపిఐ, సిపిఎంలు పొత్తుపెట్టుకొన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకొస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పరుస్తానని వాగ్దానం చేసింది. అయితే ఆ ఎన్నికల సందర్భంలో సిపిఐ (ఎం) కేంద్రకమిటీ సభ్యుడు కొరటాల సత్యనారాయణ మాత్రం తెలంగాణ వచ్చేదా, పోయేదా తర్వాత చూసుకుందాం, అధికారమైతే రాని అని ఆనాడే అన్నారు. నాడు సిపిఐ తటస్థంగా ఉంది. ఈ కూటమి గెలిచింది. తెలంగాణ వస్తుందని అందరూ ఆశించారు. కాంగ్రెస్ మాట మార్చి రెండవ ఎస్ఆర్‌సి అంటూ సాగదీసింది.

తెరాస లాబియింగ్ పని చేయడం లేదని తెల్సినా ఈనాలుగున్నరేళ్లుగా యిదిగో, అదిగో తెలంగాణ అంటూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో మంత్రివర్గంలో చేరి తెరాస పార్టీవారు పదవులు అనుభవించారు. తెలంగాణను పక్కనపెట్టారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమసంస్థలు ఐక్యకార్యాచరణ కమిటీగా ఏర్పడి 'ఉద్యమం ద్వారానే తెలంగాణ సాధ్యం' అని విస్తృత ప్రచారం చేసింది. అధికార పంపకాల్లో పొసగక రాష్ట్రంలో, కేంద్రంలో తెరాస మంత్రిపదవుల నుండి తప్పుకుంది. ఉద్యమాన్ని ఎన్నికల చుట్టూ తింపే ప్రయత్నంలో భాగంగా తెరాస

కరీంనగర్ ఉప ఎన్నిక (2006) తెచ్చిపెట్టింది. రాజశేఖరరెడ్డి రిఫరెండం అనడంతో తెరాసను ప్రజలు మళ్లీ పెద్ద మెజార్టీతో గెలిపించడం విశేషం. తెలంగాణ నినాదమే లేదని విర్రవీగిన రాజశేఖరరెడ్డి లాంటి వాళ్లకు ఇది చెంప పెట్టులాంటిది. అయితే పదేపదే ఎన్నికల అంశంగానే తెలంగాణ నినాదాన్ని ఉపయోగించుకుంటున్నా తెరాస మళ్లీ మూకుమ్మడి రాజీనామాలకు పాల్పడి మరోసారి ఉపఎన్నికలు తెచ్చింది. తెరాస ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడకుండా ఉద్యమాలు నిర్వహించకుండా, నినాదాన్ని ఎన్నికలకు ఉపయోగించుకుంటూ చేస్తున్న మోసాన్ని కనిపెట్టిన ప్రజలు ఘోరంగా ఓడించారు. అప్పటికి యింకా అధికారికంగా నిర్ణయం తీసుకోనప్పటికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఉపఎన్నికలలో తెలంగాణ అనుకూల నినాదం చేసి ఓట్లు పొందడం గమనార్హం. కాంగ్రెస్ కూడ త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో ఓట్లు పడ్డాయి. ఇలా అందరూ తెలంగాణ పాట నెత్తుకోవడం ప్రారంభమయింది. దీంతో తెలంగాణ పూర్తిగా ఒక ఎన్నికల అంశంగానే మారిపోయింది తప్ప ఇక్కడి ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలు ఏ పార్టీలు కూడ పట్టించుకోవడంలేదు.

1969 ఉద్యమం నడుస్తున్న సందర్భంలో సిద్ధిపేట నియోజకవర్గానికి ఉపఎన్నికలు రావడం – మదన్‌మోహన్ పెద్ద మెజారిటీతో గెలవడం వలన తెలంగాణ నినాదం మొట్టమొదటగా ఎన్నికల అంశంగా మారింది. దాంతోనే చెన్నారెడ్డి లాంటి రాజకీయ నాయకులు ఈ నినాదాన్ని ఎన్నికలకు ఉపయోగించుకొని 1972లో విజయం సాధించి తెలంగాణ ప్రజాసమితి తరపున గెలిచిన అభ్యర్థులందరూ కాంగ్రెస్‌లో చేరి ద్రోహం చేశారు. అయితే ఆ విద్రోహం తర్వాత తెలంగాణ ప్రజలు తెలంగాణ ప్రజాసమితికి ఓటువేయలేదనే విషయం కూడ గుర్తుకు తెచ్చుకోవాలి. ఆ తర్వాత 1997లో ఇంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ప్రయత్నం చేసినా ఎన్నికల అంశంగా తెలంగాణ నినాదం వారికి ఉపయోగపడలేదు. కాని 1996 నుండి 2001 దాకా జరిగిన ఉద్యమాలు తెరాసకు ఉపయోగపడ్డాయి. 2004 ఎన్నికల్లో కూడ కొంత ఉపయోగపడింది. 2006 కరీంనగర్ ఉపఎన్నిక నిజంగానే రిఫరెండంగా ప్రజలు భావించారా అనే పద్ధతిలో జరిగింది. తర్వాత ఉపఎన్నికల్లో మరోసారి మోసం జరుగుతుందని తెలుసుకున్న తెలంగాణ ప్రజలు పెద్దగా స్పందించలేదు. ఎవరైతేనేమిలే అంతా ఒక గూటి పక్షులే. అందరూ తెలంగాణ అంటున్నా ఎవరికీ నిజాయితీ లేదని తెలిసి ఉదాసీనతకు గురయినట్లు కనపడుతోంది. ఉద్యమం తీవ్రంగా జరిగితేనే ఎన్నికల్లో ఉపయోగపడుతుందనే విషయం ఎన్నికల పార్టీలు గుర్తించాలి. రక్తం పారితేనే ఓట్లు కూడా రాలాయనే విషయం గమనించాలి.

1946–51 దాకా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తర్వాత 1952 ఎన్నికల్లో ఆ ఉద్యమం ప్రభావంతో పెద్ద ఎత్తున ఓట్లు సిపిఐ సంపాదించింది. 1969 ఉద్యమం టిపిఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించింది. 1996–2001 దాకా జరిగిన ఉద్యమాలు తెరాసను కూడా గెలిపించాయి. ఎలాంటి ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఎన్నికల్లో గెలవలేమనే విషయం పాలకవర్గ బూర్జువా పార్టీలు యింకా గమనంలోకి తీసుకోవడం లేదు. పోరాటాలు లేకుండా తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యం కాదు – ఓట్లు కూడా రాలవు అనే విషయాన్ని స్పష్టంగా తెరాస లాంటిపార్టీలు అర్థం చేసుకోవాలి. తెరాస మొదట అన్నట్లుగానే ఎన్.టి.పి. కూడ ఉద్యమం ద్వారానే తెలంగాణ సాధ్యం అంటున్నప్పటికీ అక్కడక్కడా ప్లేట్లు మార్చడం తప్ప ఉద్యమం నిర్వహించిందేమీలేదు. ప్రజారాజ్యం పార్టీ, బిజెపి పొత్తుల కోసం పాకులాడుతున్నది. ఇక తెలంగాణ మేధావుల పాత్ర చాలా శోచనీయంగా మారింది. తెలంగాణ కోసం ఉద్యమాలు నిర్మాణం చేసి పోరాటాలు నిర్వహించాలని సలహా ఇచ్చే బదులుగా తెలంగాణ పార్టీలను ఎన్నికల్లో వివిధ పార్టీలతో జతకట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెరాస మేధావులు, ఎన్‌టిపి మేధావులు ఆయా కూటముల్లో ఆ పార్టీలను చేర్చడానికి చేస్తున్న ప్రయత్నంలో కొంతైనా తెలంగాణ ఉద్యమం ఉధృతం చేయడానికి ఆ పార్టీలకు సలహాలు ఇస్తే బాగుండును.

మళ్లీ ఎన్నికలు సమీపించాయి. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల అంశంగా ఒక హాట్‌కేక్‌లా అమ్ముడుపోతున్నది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన, ఉద్యమ నిర్మాణం, ప్రజల ఆకాంక్షలు, వనరులు తరలిపోకుండా ఆపడం అనేవి తెలంగాణ కోసం ఏర్పడ్డ పార్టీల్లోనే లేవు. ఇక ఇతరపార్టీలు ఎన్నికల్లో గట్టెక్కించే అంశంగా తెలంగాణను వాడుకోవాలనుకుంటుండంగా, తెలంగాణ కోసం ఏ పార్టీలు ఎక్కువ సీట్లు ఎలా రాబట్టాలని యోచిస్తున్నాయి. ఉద్యమం ఎలాగూ తీవ్రం చేయలేరు కాబట్టి ఎన్నికల్లో గెలవాలంటే పొత్తులు, ఎత్తులు, జిత్తులు తప్పవు. 2004లో సమైక్యవాదానికి, తెలంగాణకు మధ్య పోటీ జరిగింది. కాని నేడు అన్ని పార్టీలు తెలంగాణకు అనుకూలంగా మాట్లాడుతున్నాయి. కాంగ్రెస్ త్వరలోనే మేం నిర్ణయం తీసుకుంటామని చెబుతోంది. బిజెపి అయితే అధికారంలో కొస్తే వంద రోజుల్లో తెలంగాణ ఇస్తామని ఇటీవల ప్రకటించింది. తెలుగుదేశం తెలంగాణ కనుకూలంగా తీర్మానించింది. సిపిఐ అనుకూలమే. సిపిఐ(ఎం) మాత్రం తెలంగాణ వ్యతిరేకిస్తున్నప్పటికీ మాకు యిచ్చేశక్తి గాని, ఆపేశక్తి గాని లేవంటుంది. ఆ శక్తి ఉంటే తెలంగాణను ఆపుతుందనే విషయం స్పష్టం అవుతుంది. పిఆర్‌పి తాను తెలంగాణకు అనుకూలమే అంటున్నది. ఇటీవలి ఉప ఎన్నికల్లో జరిగినట్లుగానే తెలంగాణ అనుకూలురు మధ్య ఓట్లు తప్పక చీలుతాయి.

తెలంగాణ అంశాన్ని ఇంకో రెండు నెలలు దాటవేస్తే ఓట్లు చీలడం వలన కాంగ్రెస్ లాభపడగలదని రాజశేఖరరెడ్డి అనుకుంటున్నారు. తెలంగాణ ఓట్లు చీలి తెలంగాణ పేర ఏర్పడిన పార్టీలకు ఎక్కువ సీట్లు రాకపోతే తెలంగాణ ఉద్యమం లేదు. కొంతమంది రాజకీయ నిరుద్యోగుల కార్యక్రమంగా ప్రచారం చేసుకోవచ్చని, తద్వారా తెలంగాణ రాకుండా అడ్డుకోవచ్చని ముఖ్యమంత్రి ఆలోచన. ఇటీవల ఉపఎన్నికల సందర్భంగా తెరాస ఓటమిని తెలంగాణ నినాదం బలహీనపడింద నడానికి రుజువుగా ఇప్పటికే రాజశేఖరరెడ్డి వాడుకుంటున్నారు. రాజకీయ పార్టీలన్నీ తెలంగాణ కనుకూలమనే నినాదం ఇచ్చి మరోసారి తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టి, మోసం చేయడానికి కుట్ర జరుగుతోంది. ఎన్నికల్లో ఎవరు గెల్చినా, ఎవరు ఓడినా తెలంగాణకు ఒరిగేది ఏమీలేదనే విషయం ప్రజలు గ్రహిస్తున్నారు. కాని మేధావులు ఈ విషయం గ్రహించడం లేదు. అదే తెలంగాణ దౌర్భాగ్యం. ఈ కుహనా మేధావులను తరిమికొట్టకుండా, వీరికి బుద్ధి చెప్పకుండా తెలంగాణ ఉద్యమం ముందుకుపోదని తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారు. ఈ విషయాలు

గమనించి అయినా మేధావులు ప్రజల వైపు నిలబడాలి. ప్రజలవైపు నిలబడే వారే మేధావులు అవుతారు. కాంగ్రెస్ త్వరలోనే ఏదో నిర్ణయం తీసుకోగలదని చాలామంది భావిస్తున్నారు. అయితే తెలంగాణ అనుకూలంగా నిర్ణయం తీసుకోకుండా రాజశేఖరరెడ్డి తన పూర్తి శక్తియుక్తులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యమంత్రిని కాదని నిర్ణయం ప్రకటించే సత్తా అధిష్టానంకుంటుందా? అంటే సందేహమే. ముఖ్యమంత్రి వెనుక చాలాబలమైన కోస్తాంధ్ర భూస్వామ్య పెట్టుబడిదారీ శక్తులు మోహరించి ఉన్నాయి. ఈ లాబీని తట్టుకోవడం కాంగ్రెస్ అధిష్టానానికి సాధ్యమా?

మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లోనే ఐక్యతలేదు. వాళ్ల వాదనకు అంతగా బలంలేదు. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ ఏదన్నా నిర్ణయం తీసుకున్నా అసెంబ్లీ తీర్మానమనో, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టో మహిళా బిల్లులాగా దాటవేయడమో ఉంటుంది. ఈ అసెంబ్లీ, పార్లమెంట్ ఇపుడు బిల్లుతెచ్చి తెలంగాణ ఏర్పాటు చేయకపోతే, ఏవో తీర్మానాలతో సరిపుచ్చితే ఈ తీర్మానాలు వచ్చే అసెంబ్లీ పార్లమెంట్‌లో విలువలేనివి అవుతాయి. అలా మరోసారి తెలంగాణ ప్రజల్ని మోసం చేయడమే తప్ప అంతగా జరిగేదేమీ ఉండదని అర్థం చేసుకోవాలి. ఈ విషయాలు పరిశీలించినపుడు తెలంగాణ అంశానికి ఈ ఎన్నికల్లో న్యాయం జరగదనేది ఖాయం. అయితే ఈ నినాదం కొందరికి ఉపయోగపడ వచ్చును. కాబట్టి ప్రజలు, మేధావులు తెలంగాణ ఉద్యమానికి, ప్రజల ఆకాంక్షలకు ఈ ఎన్నికలకు ఏమాత్రం సంబంధం లేదనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. భౌగోళిక తెలంగాణకే ఈ ఎన్నికల్లో రెలవెన్సులేదంటే ప్రజాస్వామిక తెలంగాణకు లేదా సామాజిక తెలంగాణకు రెలవెన్సు అసలే ఉండదు.

తెలంగాణ వనరులు నిరంతరంగా తరలిపోతున్నాయి. ఏ అర్హత, అధికారం లేకున్నా పోతిరెడ్డిపాడు నుండి నీరు తరలిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పోలవరం నిర్మాణం జరుగుతున్నది. లక్షలాది మంది నిర్వాసితులవుతున్నారు. తెలంగాణ ప్రాంతపు ప్రతిష్ఠాత్మక పరిశ్రమ సింగరేణి బొగ్గుగనుల్లో ఒపెన్ కాస్ట్ విధానం తేవడం వల్ల ఉద్యోగాలు కోల్పోవడంతో పాటు కయ్యలు, బొందలు ఏర్పడి ఆ భూమి దేనికీ పనికిరాకుండా పోతోంది. అక్కడి ప్రజలంతా నిర్వాసితులవు తున్నారు. సెజ్‌ల పేర తెలంగాణలో పేదప్రజల భూములు లాక్కున్నారు. నష్టపరిహారం కూడ ఇవ్వడం లేదు. వేలకోట్ల రూపాయల విలువైన తెలంగాణ (హైదరాబాద్ నగర) భూములను అమ్మేసి ఆంధ్రప్రాంత ప్రాజెక్టులకు ఖర్చు పెట్టడం జరిగింది. ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణంలో పేద ప్రజల భూములు అక్రమంగా లాక్కున్నారు. తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్ట్‌ల్లో విపరీత జాప్యం జరుగుతోంది. కొత్తగా పెట్టిన యూనివర్సిటీల్లో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన నిధులు కేటాయించడంలేదు. రాజ్యహింసకు అంతుపొంతులేకుండా పోయింది. ఎన్‌కౌంటర్లు నిత్యకృత్యమైనాయి. తెలంగాణలో ప్రజా ఉద్యమకారుల, నాయకుల నిర్మూలన పద్ధతి ప్రకారం జరుగుతున్నది. నిర్వాసితుల సమస్యలు తీవ్రమవుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో విషజ్వరాల బారినపడి వేలాదిమంది మరణిస్తున్నారు. 610 జిఒ అమలు సమైక్య రాష్ట్రంలో సాధ్యం కాదని తేలిపోయింది.

వనరుల దోపిడీ, తరలింపు ఆపడానికి ఉద్యమాలను ఉధృతం చేయాలి. పోరాటాలు తీవ్రతరం చేయాలి. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఎన్నికలచుట్టూ తిప్పటం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన ఎట్టిపరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ఈ ఎన్నికల సందర్భంగా మరోసారి తెలంగాణ ప్రజలు మోసపోరాదు. ఈ ఎన్నికల ద్వారా తెలంగాణ కొరిగేది ఏమీలేదని గ్రహించి పోరాటాలకుద్యుక్తులు కావాలి. మేధావులు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇదంతా ప్రత్యేక తెలంగాణ సాధనకే. ఇంకా ఉన్నతమైన సమాజానికి ప్రజాస్వామిక తెలంగాణ కోసం మరింత తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుంది. ఒక బలమైన ప్రజాఉద్యమం నిర్మించి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను స్తంభింపజేసే స్థాయి పోరాటాలు నిర్వహించకుండా తెలంగాణ సాధించలేం. మూడున్నర కోట్ల మంది ప్రజలు ఇది గమనించి ముందుకు వస్తున్నారు. వారికి నాయకత్వం అందించడానికి యువత, విద్యార్థి, మేధావి వర్గాలు సిద్ధం కావాలి. ఎన్నికల ద్వారా ఏమీరాదనే విషయాన్ని గ్రహించి ప్రజాపోరాటాలకు సమస్త తెలంగాణ ప్రజానీకాన్ని సమాయత్తం చేసి ప్రజాస్వామిక తెలంగాణ సాధన దిశగా సాగిపోదాం. వీ

దేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకొనే శక్తి ఏదీ లేదని, కాంగ్రెస్ పార్టీ కూడా తన నిర్ణయాన్ని ప్రకటించక తప్పని స్థితిలో ఉందని చెపుతూ, కాంగ్రెస్ వంచనా చరిత్రను గుర్తుచేస్తున్నారు నాగోబా

ఎన్నికల్లో తెలంగాణనే కీలకం

ఫిబ్రవరి 2009లో ఎన్నికలు జరుగుతాయన్న సంకేతాలు ఢిల్లీ నుండి వెలువడుతున్న సమయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు డిసెంబర్ 15 తర్వాత రాష్ట్ర అసెంబ్లీ రద్దవుతుందని ప్రకటించి ఢిల్లీ నుండి వస్తున్న సంకేతాలు ధృవీకరించారు. లోక్‌సభకు, రాష్ట్ర అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగనున్నందున కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు అందరికంటే ఎక్కువ కీలకమైనవి. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావడం వారికి ప్రధానం కనుక వారి వ్యూహాలు నిర్ణయాలు రాష్ట్రంలో ఎన్నికల పొత్తులను ప్రభావితం చేయగలవు. పదహారు అసెంబ్లీ, నాలుగు పార్లమెంట్ నియోజవర్గాలకు మే నెలలో జరిగిన ఉపఎన్నికల్లో టి.ఆర్.ఎస్. సగం సీట్లను కోల్పోయినప్పటికీ, ఓట్ల శాతంలో మొదటి స్థానం నిలుపుకుని తెలంగాణలో అన్ని పక్షాలకన్నా బలమైన పార్టీగా గుర్తింపు పొందింది. సగం సీట్లను కోల్పోయినప్పటికీ ముప్పై అయిదు శాతం ఓట్లను పొందిన కారణంగా తెలంగాణలో రాజకీయాలను, ఎన్నికల పొత్తులను ప్రభావితం చేయగలిగే స్థితిలో ఉంది. ఈ ఆరునెలల్లో టి.ఆర్.ఎస్. రాష్ట్ర రాజకీయాలలో తెలంగాణ అంశాన్ని ప్రధానమైన అంశంగా, గెలుపు ఓటములను ప్రభావితం చేసే అంశంగా మార్చడంలో సఫలం అయ్యింది. గడిచిన ఆరు నెలల్లో అత్యంత కీలకమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో అతి ముఖ్యమైన పరిణామం తెలుగుదేశం పార్టీ తెలంగాణ అనుకూల నిర్ణయం చేయడం.

తెలంగాణ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తాను తెలంగాణకు వ్యతిరేకం కాదు అని ప్రజలకు చెప్పి ఓట్లడిగింది. పార్టీ అభ్యర్థులు మరింత ముందుకుపోయి జై తెలంగాణ నినాదాలతో కరపత్రాలు, బ్యానర్లు గోడమీద రాతలతో ప్రజలని ఆకట్టుకున్నారు. అట్లా తెలంగాణ నినాదాన్ని ఎత్తుకున్న కారణంగా నాలుగు అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. తెలంగాణను కాదని అధికారాన్ని కోల్పోయిన తెలుగుదేశం తెలంగాణ నినాదంతోనే తిరిగి అధికారంలోకి రాగలమన్న నమ్మకాన్ని ఉప ఎన్నికలు వారిలో కలిగించాయి. ఉప ఎన్నికలు వారికి రిహార్సల్‌గా ఉపకరించాయి. మే ఉపఎన్నికల తర్వాత తెలంగాణ నిర్ణయం కోసం పార్టీ కోర్ కమిటీ వేసి సంప్రదింపులు మొదలుపెట్టింది. అక్టోబర్‌లో తెలంగాణ అనుకూల నిర్ణయాన్ని తీసుకొని పార్టీ తీర్మానాన్ని ప్రణబ్ ముఖర్జీకి అందజేసింది. ఈ సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా మొదటి సమావేశం తర్వాత దేవేందర్‌గౌడ్ పార్టీని వీడి నవ తెలంగాణ పార్టీని ఏర్పాటు చేయడం పార్టీని షాక్‌కు గురిచేసింది. ఆయనతోపాటు పార్టీ సీనియర్ నాయకులైన కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గుత్తా సుఖేందర్ రెడ్డి, ముత్యంరెడ్డి, సి.ఎచ్. రాజేశ్వరరావులు దేవేందర్ గౌడ్ బాటలో నడుస్తారన్న అనుమానాలు కలిగాయి. వారు వెళితే పార్టీ ఎదుర్కొనే సంక్షోభాన్ని ముందే పసిగట్టి వారిని పార్టీ వీడకుండా చేసుకోవడమే కాక తెలంగాణ సంప్రదింపుల ప్రక్రియను వేగవంతం చేసి అక్టోబర్ కల్లా తెలంగాణ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపింది. అయితే తెలంగాణ ప్రజానీకంలో ముఖ్యంగా మధ్యతరగతి, ఉద్యోగవర్గం, మేధావి వర్గంలో చంద్రబాబుపై ఉన్న అనుమానాలను తొలగించలేకపోయింది. ఇది రాజకీయ అనివార్యతలోంచి తీసుకున్నది తప్ప, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాదు అన్నది వారి నిశ్చితాభిప్రాయం. రేపు అధికారంలోకి వస్తే తెలంగాణను అడ్డుకోబోరన్న గ్యారంటీ లేదు.

ఇదంతా జరుగుతుండగానే చిరంజీవి రాజకీయ రంగప్రవేశం జరిగిపోయింది. చిరంజీవి తిరుపతి సభ తర్వాత ఉత్తరాంధ్ర, కోస్తా, తెలంగాణ పర్యటనలు విజయవంతమైయాయి. ఇపుడు రాయలసీమ పర్యటన సాగిస్తున్నారు. తిరుపతి సభలోనే తాను తెలంగాణను ఆత్మగౌరవ సమస్యగా గుర్తిస్తున్నట్లు, తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటే తమ పార్టీ వ్యతిరేకించదని ప్రకటించారు. అయితే తాము తెలంగాణ కోసం ఉద్యమించమని ప్రకటించారు. తెలంగాణ పర్యటనలో తెలంగాణ ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం, కేంద్రం ఇవ్వాలని నిర్ణయిస్తే తాము అడ్డుకోమని, తమకు అధికారమిస్తే తెలంగాణ ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని ప్రకటించారు. ఈ ప్రకటనల్లో స్పష్టత లోపించగా టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి.లు ఆయన ప్రకటనలను వ్యూహాత్మకంగా సమర్థిస్తూ హర్షం వెలిబుచ్చాయి. తెలంగాణ ప్రజలు మాత్రం మరింత స్పష్టత కావాలని ఆయన పర్యటన కొనసాగినన్ని రోజులు నిలదీసారు. నర్సంపేటలో కొందరు యువకులు అసహనంతో కోడిగుడ్లతో దాడికి కూడా పాల్పడ్డారు. అయినా ఇంతకంటె స్పష్టత ఇవ్వలేమని పార్టీ చేతులెత్తేసింది. స్థూలంగా చూసినపుడు చిరంజీవి పార్టీ తెలంగాణకు వ్యతిరేకం కాదని తేలిపోయింది.

తెలుగుదేశం, ప్రజారాజ్యం పార్టీలు పందెం వేసుకున్నట్లుగా తెలంగాణ అనుకూల నిర్ణయాలు తీసుకోవడంలో టి.ఆర్.ఎస్. వ్యూహాత్మక ఒత్తిడి పనిచేసింది. తెలంగాణలో టి.ఆర్.ఎస్.తో పొత్తుతో తప్ప కాంగ్రెస్‌ని ఓడించలేమన్న స్పృహ వారికి ఉన్నది. అందుకనే

టి.ఆర్.ఎస్.తో పొత్తుకోసం రెండు పార్టీలూ తహతహలాడాయి. తెలంగాణ నిర్ణయాన్ని వెలువరించడంలో తాము వెనుకబడితే టి.ఆర్.ఎస్.తో పొత్తు అవకాశాన్ని కోల్పోతామేమో అన్న ఆతృతలో వారు పడిపోయారు. ఆ పరుగుపందెంలో తెలుగుదేశం మొదట గమ్యం చేరింది. ప్రజారాజ్యం కంటే స్పష్టతతోనే (తెలంగాణ నినాదం బలాన్ని ఉపఎన్నికల్లో రుచి చూసిన అనుభవంతో) తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆలస్యం అయినా, అస్పష్టంగానైనా ప్రజారాజ్యం కూడా తెలంగాణ జెండా ఎత్తుకోవాల్సి వచ్చింది. ఇద్దరిదీ అధికారకాంక్ష, ముఖ్యమంత్రి పదవిపై చూపు. అధికార పీఠంపై కూర్చోవడానికి చేదు గుళికను మింగడానికి వారు సిద్ధపడ్డారు.

ఇపుడు దేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకొనేశక్తి ఏదీలేదు. రాష్ట్రంలో మజ్లిస్‌పార్టీ తప్ప తెలంగాణను వ్యతిరేకించే పార్టీలేదు. మజ్లిస్‌పార్టీ ప్రభావం హైదరాబాద్ నగరంలో నాలుగు నియోజకవర్గాలకే పరిమితం కనుక అది వ్యతిరేకించినా తెలంగాణ ఏర్పాటును అడ్డుకోజాలదు. తెలంగాణకు తాను అడ్డుకాదూ, నిలువు కాదూ అని వ్యగ్యంగా ప్రకటించిన ముఖ్యమంత్రే తెలంగాణకు అడ్డంగా నిలబడ్డారు. అయితే దేశంలో, రాష్ట్రంలో ఏర్పడుతున్న రాజకీయ పరిణామాలు కేంద్రాన్ని ఒత్తిడికి లోను చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ నిర్ణయంతో కాంగ్రెస్‌లో వణుకు మొదలయ్యింది. ఇది తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., వామపక్షాలకు పొత్తుకు ప్రాతిపదిక అయ్యింది. గ్రామస్థాయి వరకు నిర్మాణం కలిగి ఉన్న పార్టీ, తెలంగాణ ఆకాంక్షకు ప్రతీకగా ప్రజల ఆదరణ పొందిన పార్టీ టి.ఆర్.ఎస్. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో బలమైన వామపక్షాల కలయిక తమ ఓట్లను, సీట్లను గండి కొడుతుందని కాంగ్రెస్‌కు తెలియందికాదు. రెండోవైపు ప్రజారాజ్యంకు ఉత్తరాంధ్రలో, కోస్తాలో, తెలంగాణలో లభించిన ప్రజాదరణ చూసి తమ పునాదులు కదలిపోతున్నాయన్న గ్రహింపు వారికి కలిగింది. ప్రజారాజ్యం తెలంగాణ అనుకూల నిర్ణయంతో పి.ఆర్.పి., టి.ఆర్.ఎస్., వామపక్షాల పొత్తుకు కూడా అవకాశాలు మెరుగుపడ్డాయి. ఈ కూటమి కూడా కాంగ్రెస్‌ని అధికారంలోంచి దించగలిగేదే. వై.ఎస్. ప్రభుత్వం ఊదరగొడ్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు ఏవీ తమను కాపాడలేవని వారికి తెల్సివచ్చింది. దేశ స్థాయిలో చూసినపుడు కాంగ్రెస్‌కు అధికారం నిలుపుకోవడం రోజురోజుకీ కష్టసాధ్యమవుతోంది. బిజెపి సమరోత్సాహం తో ముందుకు పోతోంది. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో తెలంగాణ ఇస్తాననీ ప్రకటించింది. డిసెంబర్ మొదటివారంలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేస్తే కాంగ్రెస్ కేంద్రంలో అధికారం నిలుపుకోవడం ఇక సాధ్యంకాదని తేలిపోతుంది.

ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారాన్ని తిరిగి చేపట్టాలంటే తెలంగాణ కీలకమైన అంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ చేజార్చుకుంటే ఇక కేంద్రంలో అధికారంపై ఆశ వదులుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఏర్పడిన వాతావరణం చూస్తే తమకు గండికొట్టే ప్రమాదం స్పష్టంగానే కనిపిస్తున్నది. అందుకే కాంగ్రెస్ అధిష్ఠానంలో కదలికలు వేగవంత మైనాయి. ఇదే సరి అయిన సమయమని, తెలంగాణపై అనుకూల నిర్ణయం వెలువరించాలని పిసిసి అధ్యక్షుడు డి. శ్రీనివాస్ అధిష్ఠానానికి చెబుతూ వస్తున్నారు. కాకా, ఎమ్మెస్, మధుయాష్కీ, జైపాల్‌రెడ్డి తదితరులు ఈ పైరవీలో చేతులు కలుపుతున్నారు. దేవేందర్‌గౌడ్ నాయకత్వంలో 18 ప్రజాసంఘాల ప్రతినిధుల బృందం ఢిల్లీ పర్యటన కూడా సత్ఫలితాలను ఇచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. వారి పర్యటన అనంతరం కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశాలు తరచుగా జరుగుతున్నాయి. రెండుసార్లు ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి సంప్రదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వచ్చే సమస్యలని ఆయన ప్రస్తావించినపుడు ఆ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చూసుకుంటాయని వారు జవాబిచ్చారు. ఒంటరిగానైనా గెలువగలం అన్న ధీమాను ముఖ్యమంత్రి వ్యక్తం చేస్తే తమరిది అతి విశ్వాసం అని, రాష్ట్రంలో ఏర్పడుతున్న రాజకీయ పరిణామాలని చూస్తే పొత్తులు లేకుండా కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి వాదనలని పూర్వపక్షం చేసినట్లుగా పత్రికలు ఢిల్లీ నుండి వార్తలు రాశాయి. ఈ నాలుగున్నరేండ్లలో మొదటిసారి తెలంగాణపై అధిష్ఠానం దగ్గర తన వాదనని ముఖ్యమంత్రి నెగ్గించుకోలేక పోయారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన చివరికి మీ ఇష్టం, మీ నిర్ణయం శిరోధార్యం అని చెప్పి వాపసు వచ్చేశారు.

అధిష్ఠానం దగ్గర చేతులెత్తేసినా తెలంగాణ అడ్డుకునేందుకు కొత్త ఎత్తులు, కొత్తవ్యూహాలతో ముందుకు కదులుతున్నారు. ముస్లింలు సమైక్య రాష్ట్రాన్నే కోరుతున్నారు కనుక ముస్లింల మనోభావాలు తెల్సుకోకుండా తెలంగాణపై నిర్ణయం సరికాదంటూ ఎం.ఐ.ఎం. పార్టీతో అదే విషయాన్ని చెప్పిస్తున్నారు. హైదరాబాద్ నగరం ఎవరికి చెందాలన్న విషయం కూడా వారినే తేల్చుమంటున్నారు. దానం నాగేందర్ లాంటి వారిని ఏగేసి హైదరాబాద్ నగరాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడితే ఖమ్మం జిల్లాలోని భద్రాచలం డివిజన్ తమకే చెందాలని కోస్తా నాయకులతో ప్రకటనలు ఇప్పిస్తున్నారు. తెలంగాణని అడ్డుకునే ఈ కుట్రలను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఈ అభ్యంతరాలను పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు.

కాంగ్రెస్ దృష్టి అంతా ఆంధ్రప్రదేశ్‌లో మెజారిటీ పార్లమెంట్ సీట్లు, అధికారానికి సరిపడేన్ని అసెంబ్లీ సీట్లు గెల్చుకోవడం ఎట్లా అన్న విషయాలపైనే. పొత్తులు లేకుండా ఇది సాధ్యపడే విషయం కాదన్నది వారికి స్పష్టమైంది. రాష్ట్రంలో పొత్తులు ఎవరితో సాధ్యం? టి.డి.పి., పి.ఆర్.పి., సి.పి.ఐ., సి.పి.ఎం. అందుకు సిద్ధపడే అవకాశం లేదు. టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి. లాంటి తెలంగాణ పార్టీలతో పొత్తు కుదరాలంటే వారు 2004 ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలి. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి మాత్రమే తమతో పొత్తుల గురించి సంప్రదించాలని టి.ఆర్.ఎస్. స్పష్టం చేసినట్లు పత్రికలు రాసాయి. టి.ఆర్.ఎస్.తో, ఎవరితో పొత్తులు ఖరారు చేసుకోలేదని, అందుకు సమయం ఉందని, తెలంగాణకు ఎవరితో ఎక్కువ ప్రయోజనం ఉంటుందో వారితోనే పొత్తుకు సిద్ధపడతామని, ఒకవేళ 2009 ఎన్నికలలోపే కాంగ్రెస్ తెలంగాణ ప్రకటిస్తే కాంగ్రెస్‌తో కూడా పొత్తుకు అవకాశాలున్నాయని టి.ఆర్.ఎస్. తన వైఖరిని స్పష్టం చేసింది. కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధపడే పార్టీ ఒక్క టి.ఆర్.ఎస్. కనుక తెలంగాణ ఏర్పాటు తాము ప్రజలకిచ్చిన వాగ్దానమే కనుక, తెలంగాణకు అన్ని

***రాజకీయ పార్టీలు ఇంకా వంచించే రాజకీయాలతో కాక తెలంగాణ ప్రజల చైతన్యానికి తలవంచి ఆచరణాత్మక సమాధానం చెప్పకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదంటున్నారు* కోదండరామ్**

తెలంగాణ అనుకూల పరిస్థితి

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ అంశమే కీలకమైన ఫలితాలను నిర్ధారిస్తుందా లేక ఇతర విషయాలు ప్రధానమై తెలంగాణ డిమాండ్ మరుగున పడిపోనున్నదా అన్న మీమాంస రాజకీయ విశ్లేషకులల్లో తలెత్తింది. భవిష్యత్తు పరిణామాలను చూడగల శాస్త్రం ఏదీలేదు కాని నడుస్తున్న చరిత్ర ఆధారంగా పరిస్థితిని అంచనా వేసే అవకాశం ఉన్నది.

గత దశాబ్ద కాలంలో రాష్ట్ర రాజకీయాలలో రెండు మార్పులు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. ఇంతవరకు రాజకీయాలలో భాగస్వామ్యం లేని వర్గాలు సంఘటితమైన రాజకీయావకాశాల కొరకు ప్రయత్నిస్తుండటం వల్ల రాష్ట్రంలో బహుళపార్టీ వ్యవస్థ ఆవిర్భవించింది. రాష్ట్రంలో చాలా సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యం చెలాయించింది. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ఏర్పడడం వల్ల రెండు పార్టీల మధ్య పోటీ సాగింది. తమ నిరసనను వ్యక్తం చేయడానికి ప్రజలు ఏదో ఒకపార్టీని ఆశ్రయించారు.

అయితే ఈ రెండు పార్టీలు కూడా ప్రజల ఆకాంక్షలకనుగుణంగా విధానాలను తయారు చేయడంలోనూ, ప్రభుత్వాన్ని నడుపడంలోనూ విఫలమయ్యాయి. అంతేకాక సరళీకరణ విధానాల ఫలితంగా గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వాలు వనరులను సంపన్న వర్గాలకు తరలించడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించాయి. ఈ విధానాలను వ్యతిరేకించే క్రమంలో ప్రజల చైతన్యస్థాయి పెరిగింది. అందుకే ప్రజల డిమాండ్ల పరిష్కారానికి కొత్త పార్టీలు ఏర్పడినాయి. ఈ పార్టీలు కొత్త అంశాలను రాష్ట్ర రాజకీయాల ఎజెండా మీదికి తెచ్చినాయి.

పార్టీలు రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో మద్దతిస్తున్నాయి కనుక కాంగ్రెస్ తెలంగాణను ఇవ్వడానికే సిద్ధపడినట్లు ఢిల్లీ నుండి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. డిసెంబర్ మొదటివారంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. అనంతరం కాంగ్రెస్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు మాత్రం కాంగ్రెస్ తెలంగాణను ప్రకటిస్తే నమ్మేటట్టు లేదు. ఎందుకంటే తెలంగాణపట్ల కాంగ్రెస్ వంచనా చరిత్ర అటువంటిది.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల పొత్తులు ఎట్లా ఉండ బోతున్నాయో ఊహించడం కష్టం. స్పష్టత లేదు. అంతా అనిశ్చితి. ఇవ్వాళ ఉన్న పరిస్థితి రేపుండదు. ఎన్నికల ప్రకటన వెలువడే వరకు ఈ అనిశ్చితి కొనసాగవచ్చు. కాంగ్రెస్ తెలంగాణపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తే కూడా పొత్తులపై స్పష్టత రావచ్చు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఎన్నికల పొత్తులు బహుశా ఈ విధంగా ఉండవచ్చు. 1) కాంగ్రెస్, టి.ఆర్.ఎస్; 2) టి.డి.పి., సి.పి.ఐ., సి.పి.ఎం; 3) పి.ఆర్.పి., ఎన్.టి.పి., బి.జె.పి. అంటే త్రిముఖ పోటీ తప్పదు. కోస్తా, రాయలసీమల్లో ఏ కూటమి విజయం సాధిస్తుందో చెప్పడం కష్టమే. అయితే తెలంగాణలో కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. కూటమికే ఆధిక్యం లభిస్తుంది. ఇందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి ఏడేండ్లుగా తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న టి.ఆర్.ఎస్.కు ముప్పై ఐదు శాతం ఓటు బలం తెలంగాణలో ఉంది. రెండు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్‌పై ప్రజలు కృతజ్ఞతతో ఓటు వెయ్యవచ్చు.

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించకపోతే కూటముల కలయిక ఊహించడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఒక ప్రయత్నం చేస్తే ఈ విధంగా కూటములు ఏర్పడవచ్చు. 1) కాంగ్రెస్; 2) టి.ఆర్.ఎస్., టి.డి.పి., సి.పి.ఐ., సి.పి.ఎం; 3) పి.ఆర్.పి., ఎన్.టి.పి., బి.జె.పి. ఈ కూటముల్లో కోస్తా, రాయలసీమల్లో ఎవరిది ఆధిక్యమో చెప్పలేని స్థితి. తెలంగాణలో మాత్రం టి.డి.పి., టి.ఆర్.ఎస్., వామపక్షాల కూటమికే ఆధిక్యం పొందే అవకాశాలు ఎక్కువ. అయితే పి.ఆర్.పి., ఎన్.టి.పి. కూటమి కూడా గణనీయమైన సంఖ్యలో ఓట్లు చీల్చగలిగితే మాత్రం దానివల్ల ఎక్కువ నష్టం కాంగ్రెస్ కే ఉంటుంది. ఎందుకంటే పై కూటముల్లో తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసుకున్నది కాంగ్రెస్ ఒక్కటే.

పై కూటములతో పాటు మరోరకమైన కూటములు కూడా ఏర్పడే అవకాశాలున్నాయి. ఆ కూటములు ఇట్లా ఉండవచ్చు. 1) కాంగ్రెస్; 2) టి.డి.పి., వామపక్షాలు; 3) పి.ఆర్.పి., టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి., బి.జె.పి. ఈ కూటముల్లో పి.ఆర్.పి., టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి., బి.జె.పి. కూటమి తెలంగాణలో తిరుగులేని ఆధిక్యాన్ని సంపాదించగలదని చెప్పడానికి సందేహించవలసిన అవసరం లేదు. కోస్తా, రాయలసీమల్లో పరిస్థితిని అంచనా వేయలేము.

ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో తిరిగి తెలంగాణ అంశం కీలకం కాబోతున్నదనేది నిస్సందేహం. తెలంగాణనే రాష్ట్రంలో, కేంద్రంలో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని తేల్చబోతున్నది. ఎవరు ముఖ్యమంత్రో, ఎవరు ప్రధానమంత్రో తెలంగాణే నిర్ణయించబోతోంది. వీ

ఈ పరిస్థితిలో తెలంగాణ పోరాటం ప్రధానమైన అంశంగా మారింది. ఇది రాష్ట్ర రాజకీయాలలో తలెత్తిన రెండవ మార్పు. తెలంగాణ పై నిర్ణయం తీసుకోకుండా రాజకీయ మనుగడ ఉండదు కనుక అన్ని పార్టీలు తెలంగాణ ఏర్పాటుకు అంగీకరించక తప్పడం లేదు. ఇది తెలంగాణ ప్రజల చైతన్యస్థాయికి నిదర్శనం.

అన్ని పార్టీలు తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే వెంటనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలి. కాని అట్లా జరగడం లేదు. అందుకు రెండు కారణాలున్నాయి. తెలంగాణ ఏర్పాటుకు కావలసిన ప్రక్రియను నడిపించవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. మరొకవైపు తెలంగాణ డిమాండ్‌ను అంగీకరించిన రాజకీయ పార్టీలు రాష్ట్ర సాధనకై ఉద్యమించడానికి సిద్ధంగా లేవు. తెలంగాణ ఇస్తే అడ్డుపడం అని అంటున్నాయి తప్ప తెలంగాణ తెస్తామంటున్న పార్టీలు లేవు.

ఈ పరిస్థితిలో ఎన్నికల్లో తెలంగాణ అంశానికున్న ప్రాముఖ్యత తగ్గిపోవచ్చును. కనుక తెలంగాణ డిమాండ్ ఆధారంగా రాజకీయ సమీకరణకు అవకాశం ఉండదు. తెలంగాణ అప్రధానమై ఇతర అంశాలు ఎజెండా మీదకు రావచ్చును. ఈ పరిణామాలు తెలంగాణ శక్తుల అనైక్యతకు దారితీస్తాయి. అందువలన తెలంగాణ ఉద్యమమే నీరుగారిపోయే ప్రమాదమున్నది.

అయితే మరొక కోణం నుండి చూస్తే పరిస్థితి కొంచెం భిన్నంగా కనబడుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోని సమిష్టి వనరుల ఆధారంగా ఎదిగిన ఆంధ్ర సంపన్నవర్గాలు రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏదో ఒక పార్టీ ఆంధ్ర సంపన్న వర్గాల పక్షాన నిలిచి వారి కోరికను నెరవేర్చింది. 1956లో ఆంధ్ర సంపన్నవర్గాల ఒత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసింది. కాంగ్రెస్ పార్టీయే 1968లో తలెత్తిన తెలంగాణ ఉద్యమాన్ని పాశవికంగా అణచివేసి ఉమ్మడి వనరులపై ఆంధ్ర సంపన్నవర్గాల గుత్తాధిపత్యాన్ని నిలిపింది. ఆ తరువాత ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని సాకుగా చూపి తెలంగాణకున్న రక్షణలను రద్దుచేసి ఆంధ్రపాలకుల ప్రయోజనాలను కాపాడటానికి చర్యలు తీసుకున్నది కూడా కాంగ్రెస్ పార్టీయే. 1985 నుండి 2004 వరకు ప్రభుత్వ వనరులతో ఆంధ్ర సంపన్నవర్గాలు కాంట్రాక్టర్లుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి తెలుగుదేశం సహకరించింది. ఈ పార్టీ ఒత్తిడి కారణంగానే బి.జె.పి. మూడు రాష్ట్రాలను ఏర్పాటుచేసినా తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేకపోయింది. ఇవ్వాళ మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రపాలకులకు అండగా నిలుస్తున్నది. ఆంధ్ర పాలకులు ఏ పార్టీ ఉపయోగపడితే ఆ పార్టీని ఉపయోగించుకున్నారు. నడిచే రైలింజన్‌కు తగిలిస్తే డబ్బాలు వాటికవే సాగిపోతుంటాయి. అదే విధంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీని ఉపయోగించుకున్నారు. ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రపాలకుల అడ్డాగా మారిపోయింది.

అయితే అన్ని పార్టీలు తెలంగాణకు అనుకూలంగా నిర్ణయించడం తో తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ నాయకులలో ఓటమి భయం పట్టుకున్నది. తెలంగాణపై నిర్ణయం తీసుకోకుంటే రాబోయే ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతింటామన్న నిర్ణయానికి కాంగ్రెస్ నాయకులు వచ్చినారు. ఈ భయం వల్లనే రాష్ట్రపార్టీ నాయకత్వంపై, అధిష్టానంపై తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు ఏకాకిగా మారిన ప్రజారాజ్యం కూడా తెలంగాణపై స్పష్టమైన వైఖరితో ముందుకు రావలసి వస్తున్నది. తెలుగుదేశం పార్టీ ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తులు ఏర్పరచుకున్న పరిస్థితిలో తెలంగాణపై స్పష్టమైన విధానాన్ని ఖరారు చేసుకొని తెలంగాణ పార్టీలతో పొత్తులు పెట్టుకోకుండా ప్రజారాజ్యం పార్టీకి భవిష్యత్తు లేదు. రాష్ట్రంలో నెలకొన్న ఈ బహుళపార్టీ వ్యవస్థ కారణంగా ఎన్నికల్లో తీవ్రమైన పోటీ తలెత్తనున్నది. కనుక తెలంగాణ అంశం ఎన్నికల్లో ప్రధానం కాకతప్పదు.

అయితే ఎవరో ఒకరు వచ్చి తెలంగాణ డిమాండ్‌ను నెరవేరుస్తారని ఎదురుచూస్తూ తెలంగాణవాదులు, తెలంగాణ పార్టీలు ఎదురు చూసుకుంటూ ఉంటే ఆంధ్ర పాలకులే చరిత్రను శాసిస్తారు. వైరుధ్యాలను తీవ్రతరం చేసి తెలంగాణ అంశాన్ని సజీవంగా నిలబెట్టడానికి తెలంగాణ శక్తులు రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసి ఉంటుంది.

స్థూలంగా రాజకీయ పరిస్థితి తెలంగాణకు అనుకూలంగా ఉంది. అన్ని పార్టీలు తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో సమైక్యవాద నినాదాన్ని, విశాలాంధ్ర భావజాలాన్ని మోసే రాజకీయ శక్తులు లేవు. ఇది తెలంగాణ ప్రజలు సాధించిన విజయం. ఈ దశలో తెలంగాణను అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ప్రజలలో ఎండగట్టడం ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రతరం చేయవచ్చును. నిజానికి ఏ స్కీంలూ కాంగ్రెస్ పార్టీని నిలబెట్టే స్థితిలో లేవు. ధరల పెరుగుదల, వ్యవసాయం, చేనేత రంగాల్లో ఉన్న సంక్షోభం కారణంగా ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నది. తెలంగాణ ఏర్పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎట్లా పరిష్కారం చూపగలదో కొంత ప్రచారం ఇప్పటికే జరిగింది. ఈ అనుకూల పరిస్థితిని తెలంగాణ పార్టీలు సంఘటితమైతే సక్రమంగా వినియోగించుకోవచ్చు. ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోవచ్చు. ఆ దిశలోనే ప్రయాణించ వలసిన పరిస్థితిలోకి తెలంగాణ పార్టీలు నెట్టబడుతున్నాయి.

కనుక ఎన్నికల్లో తెలంగాణ అంశం ప్రభావం గణనీయంగా ఉంటుంది. అయితే అది సజీవంగా నిలబడాలన్నా, బలమైన అంశంగా రాజకీయ ఎజెండా మీదికి రావాలన్నా తెలంగాణ పార్టీలు సంఘటితంగా ప్రజలను కదిలించాలి. వీ

వీక్షణంకు ఉత్తరాలు రాసేవాళ్లు, మనీఆర్డర్లు పంపేవాళ్లు తమ వివరాలను పూర్తిగా రాయవలసిందిగా కోరుతున్నాం. అలాంటి వివరాలు లేనందువల్ల ఉత్తరాలకు జవాబు రాయడంగాని, మనీ ఆర్డర్ల మేరకు పుస్తకాలు, పత్రికలు పంపడం గాని వీలు కావడం లేదు.

- వై. రామచంద్రం (సర్క్యులేషన్ మేనేజర్) 9949 391028

Email : yatelliram@gmail.com

గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు లేక మలేరియాతోపాటు టి.బి., ఎచ్.ఐ.వి.లు కూడా ఉధృతం అవుతున్నాయంటున్నారు **ఈదుల చంద్రమౌళి, శ్రీధర్‌కుమార్ లోధ్, ఆకులపల్లి మధు**

ఏజెన్సీలో గిరిజన ఆరోగ్యం

డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం ప్రకారం భూమిపై ఉద్భవించిన జీవ జాతుల్లో మానవజాతి విలక్షణమైనది. పరిణామక్రమంలో వానర జాతి నుండి రూపాంతరం చెందిన పూర్వీకులంతా మొదట తెగల సముదాయమే. అభివృద్ధిలో భాగంగా అడవుల్లో, కొండల్లో తెగల సమూహాల నుండే క్రమంగా మనుగడ కోసం ఆధునికత అలవరుచుకుంటూ 'గిరి'జన లక్షణాలు పోగొట్టుకుంటున్నారు. ఇలా ప్రకృతినుండి వేరై జీవన విధానం, ఆర్థిక, భాషా సంస్కృతులు మారాయి. కొన్ని తెగల జీవనంలో మార్పేమి లేక ఒక నిర్దిష్ట చోట గుంపులుగాచేరి గిరిజనంగా స్థిరపడ్డారు. హెర్బర్ రిస్లే అనే ఆంత్రోపాలజిస్ట్ భారతదేశంలో ఆస్ట్రలాయిడ్, మాంగోలాయిడ్ జాతికి చెందిన వారే ఆదివాసులని గుర్తించినట్లు ఒక చారిత్రక ఆధారం చూపించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులు (ఆబోరిజన్లు) ఉత్తర-దక్షిణ (రెడ్ ఇండియన్లు), ఉత్తర యూరప్ (సామీలు), ఆఫ్రికా (బుష్‌మన్), ధృవప్రాంతం (ఇన్‌విత్), అరేబియా, మలేషియా, అమేజాన్, సూడాన్, రొడీషియా, ఇండోనేషియా, అండమాన్, లక్షద్వీప్ మొదలైన 70 ప్రాంతాలలో 30 కోట్ల మంది ఉన్నట్లు అంచనా. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, కేరళ, బీహార్ రాష్ట్రాల్లో ఆరవ షెడ్యూల్‌లోని మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, మిజోరాం, సిక్కిం, గోవా, మేఘాలయ రాష్ట్రాలలో మొత్తం 698 తెగలకు చెందిన ఆదివాసులు జనాభాలో 8.5 శాతం (పది కోట్ల) మంది ఉన్నారు. వీరిలో సంతాల్, తోడా, బోటియా, హో, నాగా, ఓరావన్లు, ముండా, గోండు, కోయ, సవర, చెంచు ముఖ్యమైన తెగలు. నేటికీ వీరంతా జీవన స్రవంతికి దూరంగా జీవిస్తున్నారు.

2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా సుమారు 7.60 కోట్లుకాగా అందులో గిరిజన జనాభా 50.24 లక్షలు ఉంటుంది. ఇటీవల అంచనాల ప్రకారం వీరు సుమారు 60 లక్షల వరకు ఉండొచ్చు. రాష్ట్రంలోని గిరిజనుల్లో సగానికి పైగా అంటే 30.47 లక్షల మంది ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలిన వారు వివిధ ప్రాంతాలకు విస్తరించారు. రాష్ట్రంలో 31,485.34 చదరపు కిలో మీటర్ల షెడ్యూల్డ్ ప్రాంతం ఉండగా అందులో 5,968 గ్రామాలున్నాయి. రాష్ట్ర సాధారణ అక్షరాస్యత 61.11 శాతం కాగా గిరిజనుల అక్షరాస్యత 37.03 శాతం. వారిలో మహిళలు కేవలం 26.10 శాతంగా ఉన్నారు. దేశంలోని 8.43 కోట్ల గిరిజనులకుగాను మన రాష్ట్రంలో 50.24 లక్షల మంది ఉన్నారు. 35 గిరిజన తెగలతో 2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం దేశంలో 8వ స్థానంలో ఉంది. ఆదివాసులు అనాటి నుండి నేటి వరకు అడవి ఉత్పత్తులను వారసత్వంగా అనుభవిస్తూ పశుపోషణ, పోడు వ్యవసాయంతో బతుకుతున్నారు. రాష్ట్ర జనాభాలో గిరిజనులు 7.9 శాతం ఉన్నారు. వీరి సంస్కృతీ సంప్రదాయాలు సమాజిక హక్కులను, చట్టాలను రాజ్యాంగంలో చేర్చినా పాలకులు కాలరాస్తున్నారు.

ప్రధానంగా ఏజెన్సీలో వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెటుకుని బతుకులు వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వర్షాకాలం ఒక గండంగా ఏజెన్సీవాసులు భావిస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా జ్వరం, వాంతులు, విరేచనాలు తదితర వ్యాధులతో మంచం పట్టి కన్పిస్తున్నారు. ఇలాంటి వారికి ఇంటి వద్దకు వైద్యం చేరాల్సి ఉంది. కానీ అది వారికి అందడం లేదు. కలుషితమైన నీరు, దోమల ఉధృతి కారణంగా అనేక రోగాల బారినపడి చనిపోతున్నారు. అవి మలేరియా, విషజ్వరాలు కావని, అస్పత్రుల్లో నిర్వహించిన రోగ నిర్ధారణ పరీక్షల నివేదికల్లో చూపుతున్నారు.

జబ్బుపడిన వైద్య రంగం

1956-57 తొలినాళ్లలో 396 ఉన్న ప్రభుత్వాసుపత్రులు 1990-91 నాటికి 4022కి పెరిగి 2004-05 నాటికి 3278కి తగ్గాయి. దీని ద్వారా ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి గిరిజన ఆరోగ్య సంక్షేమానికి తోడ్పడలేదని అవగాహన అవుతుంది. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్వచ్ఛంద సంస్థలకు ఇస్తోంది. ప్రభుత్వ అసమర్థ చర్యల వల్ల పేద ప్రజలందరికి వైద్యం అందుబాటులోకి రాక ప్రతి సంవత్సరం వ్యాధులు, విషజ్వరాలతో వందలాదిమంది గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 1572 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి.

ఈ వర్షాకాలం ప్రారంభం నుండి ఏజెన్సీ ప్రాంతాల్లో జిల్లాల వారిగా మృతుల సంఖ్య : వరంగల్ - 47, ఆదిలాబాద్ - 11, ఖమ్మం - 6, విశాఖపట్నం - 2.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	1514	అల్లోపతి వైద్యులు రాష్ట్రంలో	7415
తెలంగాణలో	577	తెలంగాణలో	3058
దక్షిణ కోస్తాలో	428	రాయలసీమలో	1475
ఉత్తర కోస్తాలో	208	ఉత్తర కోస్తాలో	960

వాస్తవంగా విశాఖ జిల్లా పాడేరు ఏజెన్సీలో ప్రతి గిరిజన గ్రామం మలేరియాతో తల్లడిల్లుతోంది. ఏటూరునాగారం ఏజెన్సీ పరిధిలోని వివిధ మండలాల్లో కేవలం 15 రోజుల వ్యవధిలో అంటే ఆగస్ట్ మాసం ఆరంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 48 మంది వివిధ రకాల వ్యాధులతో మృతి చెందారు. చనిపోయిన వారిలో ఎక్కువగా 18 ఏళ్ల నుండి మొదలుకొని 40 ఏళ్ల వయసున్నవారు ఉండడం విశేషం. అందులోనూ జ్వరంతో అస్వస్థతకు గురై మృతి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. ప్రధానంగా ఏటూరునాగారం మండలంలో ఇప్పటి వరకు 28 మంది మృతి చెందారు. ఆదిలాబాద్‌లోని ఉట్నూరు ఏజెన్సీలో వివిధ మండలాల్లో జూన్ – జూలై మాసాల్లో 12 మంది చనిపోయారు. మలేరియా జ్వరాలతో పాటు వైరల్ జ్వరాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఖమ్మం జిల్లా భద్రాచలం ఏజెన్సీలోని 25 ఇళ్లు ఉన్న గ్రామంలో ముగ్గురు చనిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. అందులో ఒకే ఇంటికి చెందిన వారు ఇద్దరు. కమ్యూనిటీ హెల్త్‌వర్కర్‌కు, మండల పరిషత్ సభ్యురాలికి మలేరియా సోకడం గమనార్హం. 2004 నుండి తీవ్ర మరణాలతో పాడేరు అట్టుడికి పోతోంది. నాలుగు సంవత్సరాలుగా వందలాది మంది మలేరియాతో చనిపోతున్నారు. రంపచోడవరం, కెఆర్‌పురం, సీతంపేట, పార్వతీపురం, శ్రీశైలంలలో మృతిచెందిన దాఖలాలున్నాయి. ఐటిడిఎ ఇచ్చిన రిపోర్టు ప్రకారం పాడేరు ఏజెన్సీలో మలేరియా పీడితులు 602 మాత్రమే. వాస్తవానికి వర్షాకాలంలో ప్రతి ఆవాసమూ మలేరియా, వైరల్ జ్వరాలతో తల్లడిల్లిపోతోంది.

గిరిజన మహిళల ఆరోగ్యం మరీ అధ్వాన్నం

గిరిజన మహిళలు, బాలికలు అనేక కష్టాలు ఎదుర్కొంటూ దుర్భర జీవనాన్ని అనుభవిస్తున్నారని భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థ సర్వేలో వెల్లడైంది. తమలో వస్తున్న శారీరక మార్పులు, సమస్యలను వారి తల్లితో, స్నేహితురాళ్లతో పంచుకొంటున్నది కేవలం 34 శాతం మందేనని తేటతెల్లం చేసింది. రుతుక్రమం సమయంలో ఏం చేయాలో 79 శాతం మంది మహిళలకు తెలియదని తెలుస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వైద్యసలహాలిచ్చే ఎ.ఎన్.ఎమ్.ల్లోను 3 శాతం మందికే వీటిపై అవగాహన ఉందని తెలిసింది. లైంగిక దోపిడికి గురైన మహిళలు, బాలికలు గర్భం ధరిస్తే డాక్టరు ద్వారాగానీ, సంప్రదాయ పద్ధతుల ద్వారాగానీ అబార్షన్ చేయించుకొంటున్నారు. బాలికలను పాఠశాల సిబ్బందే ఆసుపత్రికి తీసుకెళ్లి గర్భస్రావం చేయించిన సందర్భాలనేకం.

స్త్రీలో సహజమైన రుతుక్రమంపై తల్లులు, ఎ.ఎన్.ఎమ్‌లు బాలికల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర సర్వే సంస్థ నొక్కి చెప్పింది. మహిళలకు ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఆరోగ్య విద్యా కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయాలి.

మారుతున్న జబ్బుల సరళి

గిరిజన ప్రాంతాల్లో జబ్బుల సరళిలో మార్పు వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలంటేనే మలేరియా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య కాని నేడు దానికి తోడు టిబి, హెచ్ఐవి కూడా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యలుగా మారుతున్నాయి. అతిసార, వైరల్ జ్వరాలు, శ్వాస కోస, టైఫాయిడ్ లాంటి అసాధారణ ఇన్ఫెక్షన్‌లు గిరిజన ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో గున్యా, డెంగ్యూ వ్యాధులు విస్తృతంగా పెరిగిపోతున్నాయి. నగరాలు మొదలు గిరిజన ప్రాంతాల వరకు గున్యా మలేరియా జ్వరాలు వ్యాపించినా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకుండా మిన్నకుండి పోతోంది. ఈ సంవత్సరంలో ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో లేక జ్వరాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మన రాష్ట్రంలో ఆరోగ్య, వైద్య రంగానికి స్థూల రాష్ట్ర ఆదాయంలో కేవలం 0.58 శాతమే కేటాయించడాన్ని బట్టి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం మీద ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లోనూ 80 శాతం గిరిజనులలో పౌష్టికాహార లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో 80 శాతం అనిమియా (రక్తహీనత) ఉందని, 55 శాతం పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారని ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయి.

గిరిజన ప్రాంతాల్లో వైద్య కల్పనకు తీసుకొంటున్న చర్యలు

గిరిజన ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటైన 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో కలిపి మొత్తం 244 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలను అందిస్తున్నాయి. శిశు మరణాలు అరికట్టేందుకు 38 బర్త్ వెయిటింగ్ హోమ్స్ (ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు) నెలకొల్పారు. మంచినీరు అందని కొండ ప్రాంత గ్రామాలు 701 ఉన్నాయి. 5542 జనావాసాలకు నేటికి రహదారి సదుపాయం లేదు.

సత్వర చర్యలు అవసరం

ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో ప్రభుత్వం ఆరోగ్యరంగం మీద శ్రద్ధ చూపాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వం తక్షణమే మలేరియా, టి.బి, ఎచ్.ఐ.విలను ఎదుర్కొనడానికి ఒక గిరిజన ప్రాంత కార్యాచరణ పథకం రూపొందించాలి. దాని అమలుకు ఒక ప్రత్యేక అథారిటీని నియమించాలి. గిరిజన ఆసుపత్రులకు నిధుల కొరత లేకుండా చూసి మందులను సరఫరా చేయాలి. అట్లాగే గిరిజనులకు సంక్రమించే వ్యాధులను ప్రభుత్వం అన్ని శాఖలూ సమిష్టి బాధ్యతతో శాశ్వతంగా పరిష్కరించేందుకు పూనుకోవాలి. అంతేకాకుండా పౌష్టికాహారలోపాల్ని సరిదిద్ది, అందుకోసం ప్రతి ఆవాస ప్రాంతంలోనూ అంగన్‌వాడీ కేంద్రాన్ని నెలకొల్పి పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాలి. అంతేకాకుండా ప్రజల్లో ఎక్కువ మంది నాటు వైద్యాలను పాటిస్తున్నారు. గిరిజనులు ఆశించిన మేర అభివృద్ధి చెందేందుకు ప్రస్తుత చర్యలు చాలవు. నూతన విధానాల రూపకల్పన చేయాలి. గిరిజన ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా నిధుల కేటాయింపును పెంచకపోతే ఈ అసమానతలు కొనసాగుతూనే ఉంటాయి. వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిని చైతన్య పర్చి వారిలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించవచ్చు. ఈ దిశగా మేధావులు, విద్యావేత్తలు, ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి.

ఉపాధ్యాయులు కేవలం ఆర్థిక, వృత్తిపరమైన సమస్యలపైనే కాక, మొత్తంగా విద్యారంగం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలన్నిటిపైనా సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందంటున్నారు **పి. కృష్ణారావు**

ఉపాధ్యాయుల సమ్మె - గుణపాఠాలు

ఇరవై రెండు సంవత్సరాల తరువాత ఆంధ్రప్రదేశ్ గడ్డపై పదమూడు రోజుల పాటు విజయవంతంగా జరిగిన టీచర్ల సమ్మె ఒక్క డిమాండ్‌నూ సాధించకుండానే కేవలం హామీలతోనే విరమించడం జరిగింది. 'జాక్టో' నాయకత్వంలోని ఇరవై రెండు ఉపాధ్యాయ సంఘాలు కలసికట్టుగా పోరాడినా సమ్మె ఎందుకు విఫలమైంది అన్న ప్రశ్న ముందుకు వచ్చింది. అందుకు అనేక సమాధానాలు, ప్రశ్నలు వస్తున్నాయి. ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐ.ఆర్. ఇచ్చిన తరువాత 'జాక్టో' సమ్మె చేయడం సరికాదని ఒక వాదన. ప్రభుత్వం మొండివైఖరి కారణమని మరో వాదన. టీచర్ ఎం.ఎల్.సి.లు, కొన్ని సంఘాల అవకాశవాద రాజకీయాలు కారణమని కొందరంటే, ప్రతిపక్షాలతో ఉపాధ్యాయ సంఘాలు అంటకాగడం వలన ముఖ్యమంత్రికి కోపం తెచ్చిందని మరో వాదన. హైకోర్టులోని ప్రజా ప్రయోజన వ్యాజ్యం తీర్పు నవంబర్ 7న జాక్టోకి వ్యతిరేకంగా వస్తే, అప్పుడు చచ్చినట్లుగా సమ్మె విరమించక తప్పదని, అందుకే ఎం.ఎల్.సి.లు కొందరు రాయబారంతో గౌరవప్రదంగా సమ్మె విరమణ జరిగిందని కొందరి వాదన.

ఈ వాదనలన్నింటిల్లో పాక్షిక నిజాలు లేకపోలేదు. ఏ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘానికైనా పోరాటంలో ఆఖరి అస్త్రం సమ్మె. అందులోనికి దిగిన తరువాత ఇవన్ని ఆలోచించరాదు. సమ్మెకి వెళ్లకముందే అన్నీ ఆలోచించాలి. అలా ఆలోచించే జాక్టో నాయకత్వం సమ్మెకి వెళ్లింది. అయితే ఎక్కడ పొరపాటు జరిగిందో ఇంతవరకు టీచర్లు గానీ, జాక్టో నాయకత్వం గానీ స్వయం విమర్శ చేసుకున్నట్లు దాఖలాలు లేవు. 1986లో 19 రోజులు ఎన్.టి.రామారావు గారి ప్రభుత్వంలో 'ఫ్యాప్టో' బ్యానర్‌పై ఇదే టీచర్ల సంఘాలు సమ్మె చేసినపుడు ప్రస్తుత పరిస్థితే ఎదురైంది. అయినా 22 సంవత్సరాలుగా నేర్చుకున్న గుణపాఠాలు ఏమీలేవు. కారణం, అవే ఆర్థిక, వృత్తిపరమైన సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు నడపడమే అన్న ప్రధాన విమర్శ ఉంది. ఇది వాస్తవమే. టీచర్ల ఆలోచనా విధానం కూడా ఆర్థిక సమస్యలపైన, వృత్తిపరమైన సమస్యలు పైనే ఉంటోంది. ఉపాధ్యాయ ఉద్యమం విద్యారంగపరమైన సమస్యలపై ఎప్పుడూ మాట్లాడిన దాఖలాలు గానీ, పోరాటాలు నడిపిన ఘటనలుగానీ లేవు. ఒకటి, రెండు సంఘాలు కొన్ని కార్యక్రమాలు నిర్వహించినా అవి అంతగా ప్రాచుర్యం లోనికి రాలేదు. ఫ్యాప్టో, జాక్టో లాంటి ఉద్యమ వేదికలు కేవలం ఆర్థిక, వృత్తిపరమైన డిమాండ్ల మీదనే పోరాటాలు జరుపుతున్నాయి. అందువల్లనే పాలకవర్గాలు సులువుగా ఉపాధ్యాయులను ప్రజల నుంచి దూరం చేయగలుగుతున్నాయి. ఫలితంగా టీచర్లు సమ్మె చేసినప్పుడు జీతాలు పెంపుకోసమే అన్న ఆరోపణ ప్రజల నుంచి వస్తుంది. ఇది సరైనది కాదని ప్రజలకు నచ్చ చెప్పడానికి ఉపాధ్యాయులు వద్ద సరైన కార్యక్రమం గత ఆరు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో లేదనే చెప్పవచ్చు. ఈ భౌతిక పరిస్థితి పాలకవర్గాలకు బాగా ఉపయోపడుతోంది. కావున ఇప్పటికైనా జాక్టోలోని సభ్య సంఘాలన్నీ స్వయం విమర్శ చేసుకోవాలి. విద్యారంగ సమస్యలపై టీచర్లను కూడగట్టి పోరాటాలు నడపాలి. అందులో భాగంగానే ఆర్థిక, వృత్తిపరమైన సమస్యలపై కూడా పోరాటాలు చేయాలి.

విద్యారంగ సమస్యలు – సంఘాల బాధ్యత

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో విద్య ప్రైవేటీకరించబడింది. ప్రభుత్వ పాఠశాలలు మూతవేయ బడుతున్నాయి. ఫలితంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. కావున వీటిపైన ఉపాధ్యాయ సంఘాలు గురిపెట్టాలి. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కోసం పోరాటాలు చేయాలి. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40 మేరకు ఖాళీలను నింపడం కోసం, పాఠశాలలకు వసతి, తాగునీటి సదుపాయాలు మరుగుదొడ్లు కల్పన, విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు, సైన్సు ప్రయోగశాలలు, గ్రంథాలయాలు మొదలైనవాటి కల్పనకోసం పోరాటాలు నిర్వహించాలి. ఇక ప్రైవేట్ పాఠశాలలను నియంత్రించటం కోసం ప్రభుత్వ పాఠశాలల వలే ఒకే సిలబస్, సెలవుల విధానం, ఫీజుల నియంత్రణ కోసం ఉన్న ప్రభుత్వ ఉత్వర్వులు అమలు జరిగే విధంగా ప్రభుత్వంపైన, విద్యాశాఖాధికారులు పైన ఒత్తిడి తీసుకొని రావాలి. వీటిపై ఉపాధ్యాయ సంఘాలన్నీ ఒక వేదికపైకి వచ్చి విస్తృత ప్రచారం చేయాలి. ప్రజలను, ప్రజాసంఘాలను కదిలించాలి. సభలు, సమావేశాలు గ్రామ స్థాయి వరకు నిర్వహించాలి. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ల ఆర్థికపరమైన, వృత్తిపరమైన సమస్యలపై కూడా వారిని కదిలించి, ప్రభుత్వ ప్రైవేట్ టీచర్లందరు కలిసికట్టుగా ఐక్య పోరాటాలు నిర్వహించాలి. ఇలా చేయగలిగిన నాడు ఉపాధ్యాయ ఉద్యమం ఒక కొత్త మలుపు తిరుగుతుంది. ప్రజలకు మేలు చేసిన వారవుతారు. ఫలితంగా టీచర్లు కూడా లాభపడతారు. పాలకులు దిగి వస్తారు. అందువలన విద్యారంగ సమస్యలు ఏ ఒక్క సంఘం బాధ్యతగానో కాకుండా అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యతగా తీసుకోవాలి.

ఉపాధ్యాయ సంఘాలు – టీచర్ల పాత్ర

ఇప్పటి వరకు సామాన్య టీచర్లు సంఘాల పట్ల, వాటి కార్యక్రమాల పట్ల నిర్లిప్తంగాను, యాంత్రికంగాను ఉంటున్నారు. వారికి సంబంధించిన ఆర్థిక సమస్యలు ఉంటే తప్ప కదలడంలేదు. సంఘ సభ్యత్వం విషయంలో కూడా బహుళ సంఘాలకు సభ్యత్వ రుసుం చెల్లిస్తున్నారు. సభ్యత్వ రుసుంను విరాళంగా భావిస్తున్నారు. ఫలితంగా సంఘ నాయకత్వాలు చెప్పేదే వేదంగా భావిస్తున్నారు. మండల, జిల్లా స్థాయిలలో జరిగే సమావేశాలకు టీచర్ల హాజరు తక్కువగా ఉండడం, చర్చలు జరగకుండానే నిర్ణయాలు ప్రకటించడం, అంతా నాయకత్వ స్థాయిలో ఉంటే వారి చిత్తప్రకారంగా జరుగుతున్నాయి. ఉపాధ్యాయ ఉద్యమం మూడు నాలుగు పదులు కాలం క్రితం జిల్లా స్థాయిలో రెండు మూడు రోజులు జిల్లా జనరల్ బాడీ సమావేశాలు జరిగేవి. జిల్లా నలుమూలల నుంచి టీచర్లు, సంఘ కార్యకర్తలు వచ్చి పాల్గొనేవారు. చర్చలు చాలా లోతుగా జరిగేవి. నేడవి మచ్చుకు కానరావడం లేదు. కొత్తతరం ఉపాధ్యాయులలో ఆ ఓపిక సహనం ఉండడం లేదు. పట్టుమని ఒకపూట కూర్చొని విద్యారంగ సమస్యలపైన, ఆర్థిక, వృత్తిపరమైన సమస్యలపై చర్చించడం లేదు. ఒకవేళ చర్చలు జరిగినా నిర్ణయాలు తీసుకొనే సరికి నాయకులు మాత్రమే మిగులుతున్నారు. ఇదీ ఉపాధ్యాయుల స్వీయాత్మక పరిస్థితి. ఈ పరిస్థితి అవకాశవాద నాయకులకు చాలా ఉపయోగపడుతోంది. పైరవీలు చేసుకొని, డబ్బు సంపాదించుకుని, పదవులు పొందడానికి చాలా ఉపయోగపడుతుంది. ఇందుకు ఉదాహరణగా 2007లో జరిగిన ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఆయా అభ్యర్థులు ఖర్చు పెట్టిన లక్షలాది రూపాయలు ఇందుకు నిదర్శనం. అందుకే ఉద్యమాలు సంక్లిష్ట పరిస్థితులలో ఆయా సంఘాల నాయకత్వాలు టీచర్ల పక్షపాతంగా దృఢంగా నిలబడలేక పోతున్నారు. పాలకుల ప్రాపకం కోసం దారులు వెతుకుతున్నారు. ఉద్యమాలను నీరుగార్చుతున్నారు. ఈ పరిస్థితులు మారాలంటే టీచర్లలో గల లోపాలు సరిదిద్దుకోవాలి. చైతన్యవంతంగా ఆయా సంఘ కార్యక్రమాలలో పాల్గొనాలి. నిర్ణయాలు తీసుకోవడంలో చొరవ చూపించాలి. అవకాశవాద నాయకత్వాలను తొలగించి, సమర్థులను ఎన్నుకోవాలి. అవసరం అయితే తామే నాయకత్వ స్థానాలను చేజిక్కించుకోవాలి. అప్పటివరకు ఇదే పరిస్థితి కొనసాగకమానదు. ఉద్యమ ద్రోహచరిత్ర పునరావృతం కాకమానదు.

సమ్మెలు – న్యాయస్థానాలు

2004లో తమిళనాడులోని ఉద్యోగుల సమ్మె అనుభవంతో మన రాష్ట్రంలో జరిగిన ఆర్.టి.సి. కార్మికుల సమ్మె, జూనియర్ డాక్టర్ల సమ్మె సందర్భంలోను, ఇప్పుడు టీచర్ల సమ్మె సందర్భంలో కొందరు ప్రభుత్వ అనుకూల పౌరులు, న్యాయవాదులు హైకోర్టులో ప్రజావ్యాజ్య పిటిషన్లు వేశారు. పాలకవర్గంలో భాగమైన న్యాయమూర్తులు ఆయాయ ప్రభుత్వ హామీలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించకుండా, సమ్మె చేస్తున్న వారిని సమ్మెలు విరమించమని చెప్పడం పరిపాటి అయిపోయింది. 2004లో సుప్రీం కోర్టు సమ్మె హక్కును చట్టవిరుద్ధమని ప్రకటించిన తరువాత, దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు (కేవలం వామపక్ష భావజాలం గల సంఘాలు) ప్రతి సంవత్సరం ఒకరోజు సమ్మె పిలుపునివ్వడం, అవికూడా తూతూ మంత్రంగా జరగడం జరుగుతోంది తప్ప, ఒక ధిక్కారస్వరంతో నిరవధికంగా జరగడం లేదు. దీని నుంచి మన రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమం కూడా గుణపాఠాలు నేర్చుకోవాలి. అవసరమయితే ఆయా ఉపాధ్యాయ సంఘాలు కోర్టు ఉత్తర్వులను ధిక్కరించే విధంగా తమ తమ సభ్యులను మానసికంగా తయారుచేయవలసిన అవసరం ఉంది. లేదంటే సమ్మె జరుగుతున్నప్పుడు కోర్టు సూచనలు, హెచ్చరికలు, ఉత్తర్వులు సమ్మెలో పాల్గొన్న వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇదే పరిస్థితి ఆర్.టి.సి. సమ్మెలోను, జుడాల సమ్మెలోను, టీచర్ల సమ్మెలోను ఎదురయింది. అవకాశవాద నాయకులకు, ప్రభుత్వానికి ఇది చాలా ఉపయోగపడు తుంది.

ఇంతవరకు పైన చర్చించిన, ప్రస్తావించిన అంశాలన్నీ టీచర్ల సమ్మె వైఫల్యం చెందడానికి దోహద పడ్డాయని చెప్పవచ్చు. సమ్మె ఫలితంగా ఉపాధ్యాయ సంఘాలలో వచ్చిన విభేదాలు గానీ, 1.71 లక్షల అప్రంటిస్ టీచర్లలో కలిగిన నిరాశ, నిస్పృహలు కానీ మారి కొంతకాలంపాటు ఐక్య ఉద్యమాలు జరిగే పరిస్థితులు కనబడడంలేదు. ఒకవేళ ఉద్యమాలు జరిగినా పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొనే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. అప్రంటిస్ టీచర్లు ఒక కొత్త సంఘం పెట్టినా పెట్టవచ్చు. ఇదంతా పాలకవర్గాలకు లాభంగానూ, ఉపాధ్యాయులకు నష్టంగాను ఉంటోంది. ఇటువంటి పరిస్థితులలోనే నిజమైన ఉద్యమ శక్తులు ఓర్పుతోనూ, సహనంతోనూ వ్యవహరించి, జరిగిన లోపాలను దిద్దుకొని, మళ్లీ ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టడానికి ప్రయత్నించాలి. అదే విధంగా ఉపాధ్యాయ సంఘాల పట్ల సాధారణ టీచర్లకు విశ్వాసం కలిగించాలి. ప్రజలకు చేరువ కావడానికి ఒక సామాజిక బాధ్యతతో విద్యారంగ సమస్యలు పై పోరాట కార్యక్రమాలు – చేపట్టాలి. అప్పుడు మాత్రమే ప్రజా వ్యతిరేక పాలకవర్గాలకు గుణపాఠం చెప్పడం సాధ్యమవుతోంది. ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం తలెత్తుకొని తిరగగలుగుతుంది. ఆ దిశగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయగలవని ఆశిద్దాం! వీ

వచ్చే సంచికలలో...

- **ఫోకస్ - జనవరి 2009 : కొత్త సంవత్సరం, కొత్త ప్రభుత్వం - సామాన్యుల ఆశలు, కలలు**
- **ఫోకస్ - ఫిబ్రవరి 2009 : మతోన్మాదం - కొత్తరంగులు, కొత్త హింసా రూపాలు**
- **ఛిద్రమౌతున్న జీవిత ఖైదీల బతుకులు - విచ్ఛిన్నమౌతున్న కుటుంబాలు - ఎ. కొండయ్య**
- **అహింసా జ్యోతి డా. రామనోహర్ లోహియా - నిరంజన్ రామకృష్ణన్**

ఉత్తర్వులు, విధానాలు ఎన్ని ఉన్నా ఆచరణలో విఫలమై, లాభాపేక్షే ధ్యేయంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల స్థితిగతులను వివరిస్తున్నారు **తుర్లపాటి లక్ష్మి, ఎనిశెట్టి శంకర్**

ప్రైవేట్ పాఠశాలల తీరుతెన్నులు

రాజ్యాలు మారుతున్నాయి. రాజులు మారారు. ప్రపంచమంతా ప్రజాస్వామ్యం వైపు వడివడిగా ప్రయాణం చేస్తున్నది. ఒక సమాజం గాని, ప్రాంతంగాని, దేశంగాని అభివృద్ధికి కొలమానం చూసేప్పుడు సంబంధిత విద్యాప్రగతే ప్రధానం. ఇంతటి ప్రాధాన్యత గల 'విద్య' ప్రస్తుతం ఒక అంగడి సరుకుగా మారి లాభసాటిగా తయారై మౌలిక లక్ష్యాలనే మార్చుకొని రివర్స్‌గేర్‌లో పయనిస్తూ విద్యా ప్రదాతల ఆశలు, ఆశయాలను అపహాస్యం చేస్తున్న వైనం మనం చూడొచ్చు. విద్య సామాజిక మార్పునకు ప్రధాన వాహిక. ప్రాచీన కాలం నుండి 'విద్య'కు ఎప్పుడూ ప్రాధాన్యతనే కల్పించారు. ప్రస్తుతం విద్య పట్ల బడుగు బలహీన వర్గాలతోపాటు మధ్యతరగతి వారికి కూడా ఆసక్తి పెరుగుతోంది.

విద్య, అక్షరాస్యతలు వేరు, వేరు అయినప్పటికీ ఓ మూడు దశాబ్దాల క్రితం ప్రచారం మోతాదులో ఇప్పుడు అవసరం పడడం లేదు. అయితే విద్య పట్ల పెరిగిన ఆకాంక్షలకు అనుగుణంగా 'నాణ్యత లేమి' కొట్టొచ్చినట్లు కనబడుతోంది.

విద్య పొందడానికి రెండు స్థానాలు ముఖ్యమైనవి. ఒకటి గురువు, రెండు ప్రదేశం(విద్యాలయం). ప్రస్తుతం 'విద్య' పలు సంస్థల ద్వారా గరుపబడ్డప్పటికీ విశాలంగా చూస్తే ప్రభుత్వ, ప్రైవేట్ అని రెండు యాజమాన్యాలుగా చూడొచ్చు. ఈ రెండు యాజమాన్యాల కింద నడుస్తున్నవే ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు. మన రాష్ట్రంలో విద్యారంగ సమగ్రాభివృద్ధికోసం వచ్చినదే 'విద్యాచట్టం 1982'. ఇది బండగుర్తుగా పెట్టుకొని విద్యాలయాల గూర్చి చర్చించాలనుకున్నప్పుడు ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాల కింద స్కూళ్ల ఏర్పాటుకు చాలా ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఉత్తర్వు 1/1.1.1994 చాలా ప్రధానమైనది. ప్రైవేట్‌గా పాఠశాలలు ఏర్పాటు చేసుకోవడానికి ముఖ్యమైన, ప్రాధానమైన నియమ నిబంధనలున్నవి ఈ ఉత్తర్వులోనే. అలాగే ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల ఏర్పాటుకు కరదీపికగా చెప్పబడే ప్రభుత్వ ఉత్తర్వు 524 అనేది 1988లో జారీ చేయబడింది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్యాల్లో 3.5 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వివిధ యాజమాన్యాల కింద 96,277 పాఠశాలలు, వీటిలో 1 కోటి 38 లక్షల 51 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకే శాఖ కింద పనిచేసేవారు ఇంతమంది మరే శాఖలో లేరనేది వంద శాతం వాస్తవం. విచిత్రమేమంటే ప్రభుత్వమే 524 ఉత్తర్వులో పొందు పరిచిన చాలా చాలా విషయాలను ప్రభుత్వ ఉత్తర్వు 01లో జాగ్రత్తగా స్థానభ్రంశం చెందించి ప్రైవేట్ యాజమాన్యాలకు ఈ విద్యాలయాలను కొంగుబంగారంలా చేసింది.

కాగితాల మీద నియమ నిబంధనలు, పద్ధతులు, విధివిధానాలు చాలా విషయాలు ఈ రెండు ప్రభుత్వ ఉత్తర్వుల్లో కనబడతాయి. వాస్తవానికి ఈ ఉత్తర్వు (01) ను తు.చ.తప్పకుండా పాటిస్తే ఇప్పుడున్న ప్రైవేట్ పాఠశాలల్లో 85 శాతం స్కూళ్లను మూసివేయవలసిందే. అంటే ఒక ప్రైవేట్ పాఠశాలను ప్రారంభించడానికి, గుర్తింపు పొందడానికి అన్ని కోణాలనుండి ఆలోచించి కఠిన నియమ నిబంధనలను పొందు పరిచినప్పటికీ అవేవీ చాలా విద్యా సంస్థల్లో లేకపోవడం మనం చూస్తున్నదే. తగిన అర్హతలున్న ఉపాధ్యాయుల నియామకంలో గాని, తరగతి గదుల విషయంలో గాని, జీతాల చెల్లింపులో గాని, ఆటస్థలం, గ్రంథాలయం, ప్రయోగశాలలు, వస్తువులు, విధి విధానాల పాటింపు ఇలా ఏ విషయం చూసినా ప్రభుత్వ ఉత్తర్వు 01కి అన్నీ మినహాయింపులే. విధివిధానాలకు తూట్లు పొడవడం కూడా మనం చూస్తున్నదే.

ప్రస్తుతం ప్రభుత్వాలు కనీస అక్షర జ్ఞానంకోసం, సంతకాలు చేసే అక్షరాస్యత కోసం తంటాలు పడడం-దీన్ని ఆసరాగా చేసుకొని ఇబ్బడి ముబ్బడిగా ప్రవేట్ పాఠశాలలు మొలుస్తున్నాయి. ఏ నిబంధననైనా వంద శాతం పాటించకపోవచ్చు. కాని ప్రభుత్వ ఉత్తర్వులో పొందుపరిచిన మెజారిటీ అంశాలను పాటించాల్సిందే గదా;

ఈనాడు ప్రరంభమవుతున్న ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువగా రాజకీయ నాయకులు, వ్యాపారవర్గాలు, బ్యూరోక్రాట్లు, లెక్చరర్లు, టీచర్ల హయాంలో నడుస్తున్నవే. పై నుండి కింది వరకు క్యాన్సర్‌లా తయారైన అవినీతి చెదలును ఆధారం చేసుకొని, చట్టాలలోని లొసుగులను ఆసరా చేసుకొని ప్రైవేట్ పాఠశాలలు 'విద్య' గరిపేది తక్కువా, డబ్బు సంపాదించేది ఎక్కువా.

పాత కాలంలో సంప్రదాయ బద్ధంగా వచ్చిన కొన్ని ధర్మ సంస్థలు, క్రైస్తవ మిషనరీల ద్వారా నడిచే విద్యాలయాలు కొంత 'కమిట్‌మెంట్'తో నడిచేవి. అలా కాని మిగతా స్కూళ్లలో 'విద్య' అంగడి సరుకుగా మారి చదువు 'కొనే' దశకు చేరింది.

ఈ ప్రైవేట్ పాఠశాలల పెరుగుదలకు కారణాలేమిటి?

పెరిగే జనాభా కనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు రావడం

లేదనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత లేదనే విషయం (కొంత వరకు ఒప్పుకోవాల్సిన అంశమే). సరియైన పర్యవేక్షణ, అజమాయిషీ లేకపోవడం, 'ఇంగ్లిష్' భాషపట్ల విపరీతమైన మోజు పెరగడం, ఉన్న నిబంధనలు కచ్చితంగా అమలు పరిచే దృఢ సంకల్పంలేని ప్రభుత్వాలు, పై నుండి కింది స్థాయివరకు విశ్వవ్యాప్తమైన అవినీతి విధానం, 'విద్య' సేవా దృక్పథం నుండి లాభసాటి 'సరుకు' రూపం తీసుకోవడం, రకరకాల జిమ్మిక్కులతో, ప్రచారాలతో ప్రైవేట్ సంస్థలు తల్లిదండ్రులు, విద్యార్థులను ఆకర్షించడం-ఇవి మచ్చుకు కొన్ని హేతుబద్ధ కారణాలుగా పేర్కొనవచ్చు.

ప్రభుత్వ ఉత్తర్వు 01లో గల ప్రధానాంశాలేమిటి?

1. భౌతిక వసతుల గూర్చి: ఏ పాఠశాలకైనా విద్యార్థులు కూర్చుండేందుకు తగినన్ని గదులుండాలి. ఉదా: ఒక విద్యార్థికి 6-8 చదరపు అడుగుల స్థలంతో బాటు ప్రతి తరగతి గది 15X21 అడుగుల కొలతలతో వుండాలి. మరి తడకలతో నడిచే పాఠశాలల్లో ఈ 'స్థలం' వున్నట్లా? లేనట్లా?
2. ఆటస్థలం: తక్కువలో తక్కువ ఒక ప్రాథమిక పాఠశాలకు 1000 చ.మీటర్లు, ఒక ఉచ్చతర ప్రాథమిక పాఠశాలకు 2000 చ.మీటర్లు, ఒక ఉన్నత పాఠశాలకు 4000 చ. మీటర్ల ఆట స్థలం ఉండాలి. పాఠ(ఫ్లాట్)శాల ముందు సైకిల్ పెట్టడమంటే రోడ్డే శరణ్యమనుకునే స్కూళ్లకు ఈ పాటి ఆటస్థలాలు ఉండాలంటే వింతగానే ఉంటదేమో?

   ఈ ఆటస్థలం విషయంలో సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారి సిఫారసులను మనం ఇక్కడ ప్రస్తావించడం సబబుగా ఉంటుంది. దీని ప్రకారం : 160 మంది విద్యార్థులుంటే 3200 చ.మీ భవనం, 2.30 ఎకరాల ఆటస్థలం; 320 మంది విద్యార్థులుంటే 4800 చ.మీ భవనం, 4.5 ఎకరాల ఆటస్థలం; 480 మంది విద్యార్థులుంటే 4800 చ. మీ భవనం, 6.7 ఎకరాల ఆటస్థలం విధిగా వుండాలి. మరి కూర్చోవడానికే సరియైన స్థలం లేని ఈనాటి ప్రైవేట్ పాఠశాలల్లో ఇంత కచ్చితమైన కొలతల భవనాలు, ఆటస్థలాలు అడగడం వింతగానే ఉంటుందేమో; ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయం, ప్రయోగశాలలకు ప్రత్యేక గదులు కేటాయించాలి.
3. మంచినీటి వసతి: పాఠశాలల్లో అందరికీ తాగునీటి వసతి కల్పించాలి. ఇదే కల్పిస్తే లక్షలాది బాల బాలికల భుజాలకు వాటర్ బాటిల్స్ ఎందుకుంటాయి?
4. టాయ్‌లెట్స్: విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నీటి వసతి మంచిగా వున్న టాయ్‌లెట్స్ విధిగా ఉండాలి.
5. గ్రంథాలయం: దీనికి ఒక ప్రత్యేక గది ఉండాలి. వివిధ భాషలకు సంబంధించిన బాల సాహిత్యం వీండాలి. (అయితే ఉత్తర్వులో ఇన్ని పుస్తకాలు అని సంఖ్య మాత్రం లేదు)
6. సిబ్బంది గదులు: మగ ఉపాధ్యాయులకు, మహిళా ఉపాధ్యాయులకు వేర్వేరు స్టాఫ్ రూములుండాలి.

ఇలా తక్కువలో తక్కువ వసతులు కల్పించడం తప్పనిసరి అని చెప్పే నిబంధనలు 'హాస్యం కోసమా?' అనిపిస్తుంది. ఏ పాఠశాల చూసినా భౌతిక వసతులు హీనాతి హీనంగా ఉన్నాయని చెప్పడానికి తర్కమవసరంలేదు. అంత పెద్ద సర్వేలూ అవసరంలేదు.

పోనీ ఇవేవీ ఉన్నా లేకున్నా బోధన బాగుంటుందా అంటే అదీ గంతకు తగ్గ బొంతే. ఈ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు పూర్తి అర్హతలుండీ ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా జీతాలు పొందాలి. అన్ని అర్హతలుండే టీచర్లు 30-35 శాతం ఉంటే-మిగతా వారివి బినామీ పేర్లు-బినామీ సర్టిఫికెట్లు.

నకిలీ డాక్టర్లు, కూలికి వచ్చే 'రోగులు', నర్సులను చూపించి వైద్యకళాశాలలు గుర్తింపు పొందుతున్నట్లే సర్టిఫికెట్లు చూపించి ప్రభుత్వ అనుమతులు పొందడం ప్రైవేట్ పాఠశాలల వారికి వెన్నతో పెట్టిన విద్య.

7. జీతాలు: ఒక స్కూల్ అసిస్టెంట్ ఈ రోజుల్లో ప్రారంభ జీతం సుమారు 9 వేల రూపాయలు. ఎస్జీటి గాని రెండవశ్రేణి పండితులకు ప్రారంభ జీతం రమారమి 6వేల రూపాయలు. ఒక పాఠశాలలో 10 నుండి 15 వరకు ఉపాధ్యాయులు (ఏడుగురు స్కూల్ అసిస్టెంట్స్, ముగ్గురు ఎస్.టి.జి., పండితులు, క్లర్కు, ఆయాలు, అటెండర్లు) ఉండాలని అంచనావేస్తే తక్కువలో తక్కువ లక్షన్నర కావాలి. అంతటి జీతాలు ఇవ్వడం లేదనేది నగ్నసత్యం. నెలకు రు. 1500 నుండి రు. 6000 వరకు ఇస్తూ అక్విటెన్స్‌లో సంతకాలు తీసుకునేది మాత్రం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చే 'నకిలీ జాతాల'పైనే.

ఫర్నీచర్ విషయంలో, వసతుల కల్పనలో నియామకాల్లో, జీతభత్యాల్లో అన్నింటా నిబంధనలకు నీళ్లొదిలి తమ పబ్బం గడుపుకుంటున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఇంత పకడ్బందీగా అంశాలుంటే-ఏవీ లెకున్నా అధికారులు పాఠశాలలకు అనుమతులిచ్చి గుర్తింపులివ్వడం ఎలా సాధ్యమవుతుంది?

దీనికొక్కారణం ఒక్కటే. ఏ దశలో ఎవరికి, ఎంత ముడుపు చెల్లించాలో చెల్లించి మూడో కంటికి కనబడకుండా పనులు చేయించుకు పోయే సులభమార్గం ఉన్నది కనుకనే ఎక్కడో ఒక విధేయతగల అధికారి వచ్చి నిబంధనల పాటింపు 'తప్పనిసరి' అంటే ఏ రాజకీయ నాయకునికో ఫోన్ చేయడం, అవసరమనుకుంటే ఓ రెండు తిట్టేసి 'పెండింగ్ ఫైల్' కదలికను వేగవంతం చేసుకొని పోవడం తెలియనిదెవరికి?

8. ఆర్థికం: ఫీజులు కూడా ప్రభుత్వ నిబంధనలకు లోబడే వసూలు చేయాలి. వసూలు చేసే ఫీజు సొమ్ములో 5 శాతం ఆదాయం యాజమాన్య వ్యక్తిగతలాభంకోసం, 15 శాతం పాఠశాల అభివృద్ధి కోసం, 15 శాతం ఉపాధ్యాయులకిచ్చే పొదుపు పథకాలకు (పి.ఎఫ్. వగైరా) మేనేజ్ మెంట్ వాటాకోసం, 15 శాతం పాఠశాల నిర్వహణకోసం (రిపేరింగ్, విద్యుత్ ఛార్జీలు, భవన కిరాయలు) మిగిలిన 50 శాతం ఉపాధ్యాయుల జీతాల కోసం.

ఈ ఆర్థిక విధానం పాటిస్తే కొత్త పాఠశాలలమాట ఎలా ఉన్నా, ఉన్న పాఠశాలల్లో 70-80 శాతం స్కూళ్లను మూసివేయాల్సిందే.

9. పరీక్షలు: వీటిలోనే ప్రైవేట్ పాఠశాలల అసలు బాగోతం దాగివుంది.

ఓ రెండు దశాబ్దాలనుంచి మధ్యతరగతి జీవుల్లో 'విద్య' పట్ల

పేదవారికి మేలు చేసే ప్రజోపయోగ పథకంగా రెండు రూపాయల కిలో బియ్యం పథకం అమలు తీరుతెన్నులు గురించి వ్యాఖ్యానిస్తున్నారు **డా. కె. చొక్కయ్య, సామల నాగరాజు**

రు. 2 కిలో బియ్యం పథకం

అరవై వసంతాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు పేదలందరికీ రోజుకు కనీసం రెండు పూటల భోజనం లేదు. మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశం పూర్తిగా వ్యవసాయాధార దేశమైనా, 'ఆకలి లేని రాజ్యం'గా చూడాలని వివిధ అభివృద్ధి పథకాలకు రూపకల్పన జరిగినా అమలులోగల పారదర్శనీకత లోపం ఆధారంగా దాదాపు అన్నీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణ లక్ష్యాన్ని చేరుకోలేకపోయి పేదవాడికి అందుబాటులోనికి రాలేకపోతున్నాయి. 65 శాతం పైగా గ్రామీణ భారతంలో జీవనాన్ని కొనసాగిస్తూ 70 శాతం గ్రామీణులు వ్యవసాయాన్నే వృత్తిగా చేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

వ్యవసాయాధారమైన మన దేశంలో పేదవారి కుటుంబంలో జీవన ప్రమాణాలు, కాలక్రమంగా మెరుగుపడకుండా దీనస్థితికి చేరి ఆకలికి అలమటిస్తున్న ఎన్నో గ్రామీణ కుటుంబాలు ప్రభుత్వ గణాంకాలలోకి రాకుండానే కాలగతిలో కలుస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామీణ పేదల ఆకలిని తీర్చడానికి మన ఆహారంలో ముఖ్యమైన 'బియ్యం' ప్రభుత్వ పథకాల ఆధారంగా పేదవారికి అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో మొదట 1965లో అన్నాదురైతో తమిళనాడులో పునాదిపడి, తరువాత క్రమంలో 1969లో అప్పటి కేరళ ముఖ్యమంత్రి అచ్యుతామీనన్ ఈ పథకాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అమలుచేశారు. తర్వాత అచ్యుతామీనన్ పథకంలో గల అంశాలను గ్రహించి అప్పటి భారతప్రధాని ఇందిరాగాంధీ 1975లో ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు

కాస్త ఎక్కువ మోతాదులోనే ఆసక్తి పెరిగింది. ఏది ఏమైనా తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో చదవాలని, రంగు రంగుల యూనిఫారాలు ధరించాలని, మమ్మీ డాడీలని పిల్లలతో పిలిపించుకోవాలని, ఏమి చేసైనా తమపిల్లలు మంచి ర్యాంకులు, ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలనే ఆకాంక్ష ప్రైవేట్ యాజమాన్యాల కుతంత్రాలకు ఉపయోగకరంగా మారింది.

ఇలాంటి తల్లిదండ్రుల బలహీనతల్ని ఆసరా చేసుకొని యాజమాన్యాలు తమపిల్లలకు అనుకూలమైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయించుకోవడం, తమకు వంతపాడే కొందరిని పరీక్షల నిర్వహణాధికారులుగా వేయించుకోవడం, పెరిగిన టెక్నిక్‌లను ఉపయోగించుకొని 'తమ' వారికి చిట్టీలందించే ఏర్పాట్లు, ఇంకో అడుగు ముందుకేసి స్పాట్‌వాల్యుయేషన్ల దగ్గర మాకాంవేసి 'తమవారికి' ర్యాంకులు వచ్చేట్లు మార్కులు వేయించుకోవడం ఈ తతంగమంతా సాఫీగా సాగడానికి అధికార, అనధికారులను తగిన విధంగా మచ్చిక చేసుకోవడం. ఎవరన్నా విద్యార్థులు 'ఫెయిల్' అవుతారని అనుమానముంటే అలాంటి వారిని ప్రైవేట్‌గా పరీక్షలు రాయించే ఏర్పాట్లు చేయడం, ఈ పరీక్షల ప్రసహనం అందరికీ తెల్సినా పిల్లి మెడలో గంట కట్టేదెవరు?

10. అడ్మిషన్లు: అన్ని రకాల దారులు వాడుకొని తెచ్చిన మార్కులను, విద్యార్థుల ఫోటోలను అత్యధిక స్థాయిలో ప్రచారం చేసుకొని ఇబ్బడి ముబ్బడి అడ్మిషన్లు సంపాదించుకోవడం–ఇదంతా మామూలు రివాజుగా మారింది.

ఉపాధ్యాయుల నియామకం కోసం ఒక కమిటీ ఉంటుంది. పాఠశాల నడపడానికి ఏదేని ఒక రిజిస్టర్డ్ సంస్థ ఉంటుంది. పాఠశాల చూడడానికి ఒక పాలకమండలి ఉంటుంది.

ఇవన్నీ పేపర్లమీదే; నిబంధనల ప్రకారం పాఠశాలకు ఇచ్చిన అనుమతిగాని, గుర్తింపుగాని పాఠశాల యాజమాన్యం నిబంధనల ఉల్లంఘన జరిపిన మరుక్షణంలో నిర్ద్వందంగా రద్దు చేయబడుతుంది.

ఇలా ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభించాలన్నా, గుర్తింపు పొందాలన్నా కఠిన నిబంధనలు పాటించాల్సి ఉండగా–ఇంచుమించు ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యాన నడిచే పాఠశాలలు కూడా ప్రభుత్వ ఉత్తర్వు 524లో పొందు పరుచబడ్డ నిబంధనలన్నీ విధిగా పాటించాల్సిందే. ఇక్కడ ప్రభుత్వ సంస్థలే గదా అని అన్ని రాయితీలిచ్చి పాఠశాలలు నెలకొల్పబడడం జరుగుతుంది కాబట్టే అక్కడ ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిళ్లతో నియమ నిబంధనలకు నీళ్లు వదలడం జరుగుతోంది.

దీనికంతటికీ మూల కారణం ప్రభుత్వవిద్యా విధానమే. 'విద్య' పై పెట్టే ఖర్చు భవిష్యత్ పెట్టుబడిగా ప్రభుత్వం భావించడంలేదు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా లోపం. ఈ లోపం ప్రైవేట్ పాఠశాలలకు వరంగా మారి ఏది ఉన్నా లేకున్నా సర్దుకు పోవాలన్నట్లు 'విద్య'ను అంగడిసరుకుగా మార్చడంతో లాభమే పరమావధిగా మారి 'సేవ' మృగ్యమై ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని శాసిస్తున్నాయి.

ఈ దురాగతాలన్నీ దూరం కావాలన్నా, విద్యారంగం బతికి బట్ట కట్టాలన్నా ప్రభుత్వవిధి, విధానాలు మారాలి. దానికోసం ప్రజాస్వామిక వాదులు, విద్యాభిమానులు చేతిలో కొరడా పట్టాల్సిందే.

చేసి 20 రకాల నిత్యావసర వస్తువులను దేశవ్యాప్తంగా పంపిణీ చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం 1982లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కిలోకి 1.90 పైసలకు మొదలై, తర్వాత క్రమంలో నందమూరి తారక రామారావుగారు 1983లో మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని 14-04-1983లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేశారు.

27 జనవరి 1992 లో ఎన్. జనార్ధన్‌రెడ్డి కిలో రు.3.50కి చేసిన వాగ్దానాన్ని మార్చి ఈ పథకాన్ని అమలు చేశారు. ఈ రెండు రూపాయలు కిలో బియ్యం పథకంను నీరుకార్చి తర్వాత మళ్ళీ ఎన్నికల అస్త్రంగా వక్రీకరించినా ప్రజలకు చేసిన వాగ్దానాన్ని 1995లో మళ్ళి ఎన్.టి. రామారావు పునరుద్ధరించారు. చివరికి ఈ పథకం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో కిలో రు. 3.50 నుండి రు. 5.50 లకు రూపాంతరం చెందింది. ప్రస్తు కాంగ్రెస్ ప్రభుత్వం వరకు కూడా ఈ పథకాన్ని పునరుద్ధరించి కొనసాగిస్తోంది.

ఇప్పటి ప్రభుత్వం 1.3 కోట్ల నుండి 1.88కోట్ల వరకు తెల్లకార్డులు అర్హులందరికీ జారీ చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం దారిద్ర రేఖకు దిగువన ఉన్న గ్రామీణ పేదవారి ఆకలి తీర్చడానికి తక్కువ ధరకు నాణ్యమైన బియ్యాన్ని అందించడం, అత్యధికంగా ప్రజలందరికీ లబ్ధిని చేకూర్చడం ప్రధానమైనవి.

బియ్యం పథకం సబ్సిడీ వివరాలు:

పథకం ప్రకటించిన తేది	ముఖ్యమంత్రి	ధర (రు.)	సబ్సిడి కోట్లలో(రు.)
14-4-1983	ఎన్.టి. రామారావు	2.00	78.69
1-11-1990	మర్రి చెన్నారెడ్డి	1.90	368.54
27-1-1992	ఎన్. జనార్ధన్ రెడ్డి	3.50	351.57
1-1-1995	ఎన్.టి. రామారావు	2.00	751.57
1-8-1996	ఎన్.చంద్రబాబునాయుడు	3.50	790.84
10-4-2000	ఎన్.చంద్రబాబునాయుడు	5.50	849.61
28-7-2000	ఎన్.చంద్రబాబునాయుడు	5.25	849.61
9-4-2008	వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి	2.00	1980.00

ఈ ప్రతిష్ఠాత్మకమైన పథకంలో రాష్ట్రంలోని 41,887 రేషన్ షాపుల ద్వారా తెల్లకార్డులు గల ఒక కోటి 88 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అంచనా. ఈ పథకం ద్వారా నెలకు రాష్ట్రంలో 3.40 లక్షల టన్నుల బియ్యాన్ని పేద కుటుంబాలకు పంపిణి చేస్తారు. పౌరసరఫరా శాఖ ద్వారా ఈ పథకం అమలు రోజున 75 వేల టన్నుల బియ్యాన్ని 46 లక్షల పేద కుటుంబాలకు పంపిణి చేశారు. ఈ పథకంలో మార్కెట్‌లో కిలో రు. 16.00 నుంచి రు.20.00 విలువగల 10 కిలోల బియ్యం పేదవారికి అందుతుంది.

తెలుగుదేశం ఆధ్వర్యంలో (ఎన్.టి.ఆర్.) 30 శాతం ప్రజలకు లబ్ధిని చేకూరుస్తే ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకం అమలు ద్వారా 85 శాతం ప్రజలకి లబ్ధి చేకూరుతోందని అంచనా.

కేంద్రం మిల్లర్ల ద్వారా టన్నుకు పన్నెండువేల రూపాయలకు కొనుగోలు చేసి ఎ.పి.ఎల్., బి.పి.ఎల్., ఎ.ఎ.వై. పథకాలలో గల టన్నునకు సరాసరి ఆరువేల రూపాయల చొప్పున రాష్ట్రానికి కేటాయిస్తుంది. రాష్ట్రం రవాణా ఖర్చులని కలుపుకొని సబ్సిడీలను భరిస్తూ రు. 2కు కిలో బియ్యాన్ని అందిస్తుంది. కేంద్ర మిల్లర్ల నుంచి రు.12 కిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సరాసరి రు.6లకు కిలోగా రాష్ట్రానికి కేటాయిస్తుంది. 17 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యానికి రు. 1020 కోట్ల సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. రాష్ట్రం ఈ 17 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంపై రు. 680 కోట్లు, మిగిలిన 23 మెట్రిక్ టన్నుల బియ్యానికి మరో 1200 కోట్ల సబ్సిడిని ఇస్తూ మొత్తం 2008లో రు. 1980 కోట్లు గల సబ్సిడిని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

ఈ ప్రతిష్ఠాత్మకమైన పథకం ద్వారా పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొని అమలు చేస్తోంది. రెండు రూపాయల కిలో బియ్యం పథకంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం విధించిన కోటాలో బియ్యాన్ని (తెల్లకార్డుల ద్వారా) ప్రధాని దృష్టికి తీసుకెళ్లి లెవీ బియ్యం సేకరణ 63 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 68 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచమని సిఫారసు చేశారు.

అక్రమాల నివారణకు కొన్ని చర్యలు

పౌరసరఫరాశాఖ మంత్రి ఆధ్వర్యంలో, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అధీనంలో రాష్ట్రస్థాయి పర్యవేక్షణలో ఉండాలి; జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్‌ల ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి; మండల స్థాయిలో సీనియర్ అధికారులు (ఆర్.డి.ఒ.) ఒక మండల ఇన్‌ఛార్జులుగా ఉండాలి; తహసిల్దార్ హోదాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలి; బోగస్ కార్డ్‌ల ఏరివేతకు సోషల్ ఆడిట్ వ్యవస్థ ఏర్పాటు, రాపిడ్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయాలి; కార్డులు వెంట ఉంటేనే బియ్యాన్ని సరఫరా చేయాలి; రాష్ట్రంలో గల 41,887 రేషన్ షాపుల ద్వారా మిల్లర్ల ద్వారా అక్రమాలకు తావు లేకుండా, బియ్యం రీసైక్లింగ్ నివారించడానికి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి; సరిహద్దు ప్రాంతాలలో, రేవు ప్రాంతాలలో ప్రత్యేకమైన నిఘా విభాగాలను ఏర్పాటు చేయాలి.

రేషన్ షాపులలో ఎలక్ట్రానిక్ తుకాలను అమర్చి వినియోగించాలి; బ్లాక్ మార్కెట్‌లో గల నకిలీ సబ్సిడి బియ్యాన్ని పూర్తిగ తొలగించాలి. గత కాగ్ నివేదిక ప్రకారం 380 కోట్ల నకిలి సబ్సిడి బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో కనుగొనడం జరిగింది. 25 శాతం సబ్సిడి బియ్యం నకిలివని తేల్చారు; ప్రతినెల రేషన్ షాపులపై తనిఖీలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టరు నెలకు 3 చొప్పున సంవత్సరంలో 36 తనిఖీలు కచ్చితంగా నిర్వహించాలి; జాయింట్ కలెక్టర్ కూడా రేషన్‌షాపుల తనిఖీ చేయాలి; సక్రమమైన నిఘాలను సరియైన సమయాలలో నిర్వహించాలి; డీలర్ల దగ్గర గల కార్డుల తాకట్టు వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి;

ఈ విధంగా చేయడం ద్వారా పేదవారికి లబ్ధి చేకూరుతుంది. పేదవారికి బియ్యం చేరినా, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న సందర్భంలో వాటిని నియంత్రించి అందించడంలో ఇంకా సమర్థవంతంగా విధానాలు రూపొందాలి. వీ

లక్ష్యం తెలియడం దానంతటదే లక్ష్యం చేరుకోవడం కాదని, మనం కలలుగంటున్న సమాజం గురించి చదవాలని, మాట్లాడాలని చెబుతూ తన పుస్తకాన్ని పరిచయం చేస్తున్నారు **మైకేల్ ఎ. లెబోవిట్జ్**

పుస్తకం అందుకో, అది ఒక ఆయుధం

'బొలివారియన్ సోషలిజం నిర్మాణంలో పుస్తకం పాత్ర' అని ఈ పుస్తక ప్రదర్శనకు ఇతివృత్తంగా పెట్టడం అద్భుతంగా ఉంది. ఆ ఇతివృత్తం మీద నా వ్యాఖ్యలతోనే నా ఉపన్యాసం మొదలుపెట్టదలచుకున్నాను. ఒక పుస్తకం ఏ పాత్ర వహిస్తుంది, బొలివారియన్ సోషలిజం నిర్మాణం అనేది వర్గాల మధ్య పోరాటం. అది పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయాన్ని నిర్మించదలచుకున్న ప్రజల పోరాటం. అందులో పుస్తకం ఎక్కడ ఇముడుతుంది. మరోమాటల్లో అడగాలంటే భావాలు ఏ పాత్ర నిర్వహిస్తాయి.

ఇప్పుడు కొనసాగుతున్న సమాజాన్ని ఓడించాలంటే భౌతిక శక్తులు కావాలి. అంటే మానవ శక్తులు కావాలి. కాని కార్ల్ మార్క్స్ అన్నట్టు 'ప్రజల మనసులను చూరగొన్నప్పుడు భావాలు కూడ భౌతిక శక్తిగా మారతాయి'. అంటే ప్రజల దగ్గరికి చేరిన ఒక భావం సమాజాన్ని మార్చడంలో అత్యంత శక్తిమంతంగా పనిచేస్తుంది. ఈ భావన – భావాల సంఘర్షణ ప్రాముఖ్యత – మనకు క్యూబాలో కూడా తెలిసివచ్చింది.

ఈ పుస్తక ప్రదర్శన ఇతివృత్తం గురించి ఆలోచిస్తున్నప్పుడు నాకు బెర్టోల్ట్ బ్రెష్ట్ రాసిన ఒక కవిత గుర్తుకువచ్చింది. దాని శీర్షిక 'నేర్చుకోవడం గురించి'. దానిలో కొన్ని వాక్యాలేమంటే :

'పిచ్చాసుపత్రిలో రోగీ, నేర్చుకో
చెరసాలలో ఖైదీ, నేర్చుకో
వంటగదిలో మహిళా, నేర్చుకో
అరవై ఏళ్ల వృద్ధుడా, నేర్చుకో
ఇళ్లు లేనివాళ్లారా, బడిని వెతుక్కోండి
వణికిపోయే వాళ్లారా, మాటలకు పదును పెట్టుకోండి
ఆకలిగొన్న మనిషీ, పుస్తకం అందుకో
అది ఒక ఆయుధం'

ఆ కవితలో ఇంకా చాలా వాక్యాలు ఉన్నాయి గాని తర్వాత చెబుతాను.

పుస్తకం ఒక ఆయుధం

ఇప్పుడు నేను మీకు ఒక చిన్న పుస్తకం గురించి చెప్పబోతున్నాను. ఆ పుస్తకం పేరు 'మానవాభివృద్ధికి మార్గం పెట్టుబడిదారీ విధానమా, సోషలిజమా?' అది మీ జేబులోనో, మీ పర్సులోనో పట్టేంత చిన్న పుస్తకం. అది ఒక ఆయుధంగా ఉపయోగపడేటందుకు రాయబడిన పుస్తకం. బొలివారియన్ సోషలిజం కోసం జరిగే పోరాటంలో ఒక ఆయుధంగా ఉపయోగపడే పుస్తకం అది. ఇది ఇతర దేశాలలోనూ, ఇతర భాషలలోనూ కూడ అచ్చవుతోంది. కాని నేనిది ఇక్కడి అవసరాల కోసం రాశాను. ఈ పోరాటంలో అది ఆయుధంగా ఉపయోగపడాలని ఆశిస్తున్నాను. బహుశా అదే ఏకైక ఆయుధం కాదు. ఇంకా చాలా ఆయుధాలు కావాలి.

కాని ఈ ఆయుధం గురించి నన్ను మరికొన్ని వివరాలు చెప్పనివ్వండి. పుస్తకం శీర్షికలో మూడు అంశాలు ఉన్నాయి : మానవాభివృద్ధి, పెట్టుబడిదారీ విధానం, సోషలిజం. వీటిలో మొట్టమొదటిది మానవాభివృద్ధి. ఎప్పుడైనా అదే ప్రారంభించే అంశం కావాలి కదా. అక్కడే మొదలుపెట్టాలి కదా. మనం రాసుకున్న బొలివారియన్ రాజ్యాంగంలో మౌలికాంశం కూడా మానవాభివృద్ధే. సర్వతోముఖ మానవాభివృద్ధి సాధించడం మన లక్ష్యమని మనం చెప్పుకున్నాం. ప్రతి ఒక్క వ్యక్తికి తన వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛగా అభివృద్ధి చేసుకునే హక్కు ఉన్నదని మనం చెప్పుకున్నాం. ప్రతి మానవ జీవికి తన సృజనాత్మక శక్తులను అభివృద్ధి చేసుకునే, తన వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా వికసింపచేసుకునే అవకాశం ప్రజాస్వామిక సమాజంలో ఉండాలని మనం చెప్పుకున్నాం.

మన రాజ్యాంగంలో ఉన్నది అంతమాత్రమే కాదు. ఆ సంపూర్ణ మానవాభివృద్ధి ఏ రకంగా సాధ్యమౌతుందనే విషయం కూడా మన రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉంది. ఆచరణ, భాగస్వామ్యం, క్రియాశీలతత్వం ఎంత ముఖ్యమైనవో, ఎంత ప్రధానమైనవో మన రాజ్యాంగం పదే పదే చెప్పింది. వ్యక్తిగతంగాగాని, సామూహికంగా గాని, సంపూర్ణ అభివృద్ధిని సాధించడంలో ప్రజలందరికీ భాగస్వామ్యం ఉండడం ఎంత అవసరమో రాజ్యాంగం చెప్పింది. పరస్పర సహకారం, సంఘీభావం అనే విలువల మీద ఆధారపడిన సంఘటిత నిర్మాణాల ఉదాహరణలతో అన్నిరూపాల స్వీయ నిర్వహణ, సహ నిర్వహణ, సహకార సంస్థల గురించి మన రాజ్యాంగం చెప్పింది.

నిజం చెప్పాలంటే సోషలిజం నిర్మాణంలో మానవాభివృద్ధి భావన, ఆచరణ భావన కేంద్ర స్థానంలో ఉంటాయి. మనందరమూ మన శక్తి సామర్థ్యాలను ఆచరణ ద్వారా, మన పని ద్వారా మాత్రమే అభివృద్ధి చేసుకుంటాము. మానవాభివృద్ధి అనేది ఆకాశం నుంచి ఊడిపడదు. అది ఎవరో పైనుంచి ఇచ్చే వరప్రసాదం కాదు. అది కేవలం మానవ కార్యాచరణ ఫలితం. విప్లవాచరణ అని కార్ల్ మార్క్స్ చెప్పిన భావనకు అర్థం కచ్చితంగా ఇదే. ఏకకాలంలో చుట్టూ ఉన్న పరిస్థితులను మారుస్తూ తాను మారుతూ సాగే మానవ కార్యాచరణే విప్లవకార్యాచరణ అని మార్క్స్ నిర్వచించాడు.

అయితే దానితో వెంటనే ఒక ప్రశ్న వస్తుంది. మానవాభివృద్ధే కనక లక్ష్యం అయినట్టయితే ఎటువంటి సమాజంలో అది సాధ్యమౌతుంది? ఇక్కడ గుర్తించవలసిన అర్థం చేసుకోవలసిన కీలకమైన లంకె మానవాభివృద్ధికీ ఆచరణకూ మధ్య ఉండే సంబంధం. ఎందుకూ? ఎందుకంటే సర్వోతముఖ మానవాభివృద్ధి సాధించడానికి తగినటువంటి సమాజమేదో ఈ కీలకమైన లంకె చెపుతుంది.

ఉదాహరణకు ఉత్పత్తి ప్రక్రియ గురించి ఆలోచించండి. ఒక కార్ఖానాలో పనిచేసే మనుషులు తమ మెదడులను ఉపయోగించడానికి వీలు లేదనుకోండి. పైనుంచి ఏ ఆదేశం వస్తే దాన్ని పాటించాలనుకోండి. అటువంటి స్థితిని శరీరాన్ని మెదుడునూ కుంచింపచేసే స్థితి అని మార్క్స్ అన్నాడు. అది జరగడం వల్ల శ్రామికులు శ్రమ క్రమంలోని మేధో శక్తుల నుంచి పరాయి అయిపోతారు. ముక్కలయిపోతారు. పతనమయిపోతారు. కార్మికులు స్వయంగా ఉత్పత్తి అవసరమైన మేధో దర్శకత్వాన్ని వహించకపోతే ఉత్పత్తి అనేది వారి చైతన్యయుతమైన ప్రణాళికాబద్ధమైన నియంత్రణ కింద లేకపోతే కార్మికులు మనుషులుగా తమ శక్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోజాలరని మార్క్స్ అర్థం చేసుకున్నాడు. ఎందుకట్లా జరుగుతుంది? ఎందుకంటే వాళ్ల సొంత శక్తిగా ఉన్నదల్లా వాళ్ల మీద అజమాయిషీ చేసే శక్తి అవుతుంది. మరి మానవ సామర్థ్యాల సంపూర్ణ అభివృద్ధికి తగిన పరిస్థితులను కల్పించే ఉత్పత్తి సంబంధాలు ఉండవా? తప్పకుండా ఉంటాయి. ఒక ఉత్పత్తి ప్రక్రియలో కలిసి పనిచేస్తున్న శ్రామికులందరి మధ్య చైతన్యయుతమైన సహకారం ఉన్నప్పుడు, ఉత్పత్తి లక్ష్యం కార్మికులు నిర్ణయించుకున్నదైనప్పుడు అటువంటి ఉత్పత్తి సంబంధాలు ఉంటాయి. అంటే స్పష్టంగా అటువంటి స్థితి ఉండాలంటే కార్ఖానాల లోపల కార్మిక యాజమాన్యం ఉండాలి. సమాజం మొత్తం మీద శ్రామికుల లక్ష్యాలుండాలి.

క్రియాశీల ప్రజాస్వామ్యం

మానవాభివృద్ధికీ, ఆచరణకూ మధ్య ఉన్న ఈ కీలక సంబంధం నుంచి అర్థం చేసుకోగలగిందేమంటే మన జీవితాలలో ప్రతి అంశం లోనూ మన ఆచరణలు ప్రజాస్వామికంగా భాగస్వామ్యయుతంగా, క్రియాశీలంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. మన మన సమూహాలలో, పని స్థలాలలో, అన్ని సామాజిక సంస్థలలో విప్లవాచరణ ద్వారా మనను మనం మార్క్స్ చెప్పినట్టు 'సంపన్న మానవ జీవులు'గా తయారు చేసుకోగలం. ఇక్కడ సంపన్నం అంటే సామర్థ్యాలలోనూ, అవసరాలలోనూ సంపన్నం. నేను ఇక్కడ మాట్లాడే ప్రజాస్వామ్యం ఆచరణలో ప్రజాస్వామ్యం, ఆచరణగా ప్రజాస్వామ్యం. క్రియాశీల తత్వంగా ప్రజాస్వామ్యం. కార్ఖానాలలో క్రియాశీల ప్రజాస్వామ్యం, పరిసరాలలో సమూహాలలో బృందాలలో క్రియాశీల ప్రజాస్వామ్యం ద్వారా మాత్రమే సంపన్నమైన మానవులు తయారు అవుతారు. సంపూర్ణ మానవాభివృద్ధి సాధ్యమౌతుంది.

ఉత్పత్తిలో క్రియాశీల ప్రజాస్వామ్యం ద్వారా కాకుండా మరోరకంగా ఉత్పత్తి ప్రక్రియ మనుషులను అభివృద్ధి చేస్తుందనీ వారి సామర్థ్యాలను విస్తరిస్తుందని వారిని కుంచింప జేయకుండా, దరిద్రంలోకి నెట్టకుండా ఉంటుందని ఊహించగలం? సమాజంలో క్రియాశీల ప్రజాస్వామ్యం ద్వారా కాకుండా మన శక్తి సామర్థ్యాలన్నిటినీ విడుదల చేసేటందుకే ఉత్పత్తి సాగుతుందని ఎలా ఊహించగలం? సమాజపు అవసరాల కోసమే ప్రజాస్వామిక ఉత్పత్తి జరగాలంటే ఒక ముఖ్యమైన ముందస్తు షరతు ఉంది. మానవ శ్రమ ద్వారా తయారైన ఉత్పత్తులను వ్యక్తులో, బృందాలో, రాజ్యమో హక్కుభుక్తం చేసుకోకూడదు.

అక్కడి నుంచి మనకు పెట్టుబడిదారీ విధానం గురించి ప్రశ్న వస్తుంది. నిజానికి ఈ చిన్న పుస్తకంలో ఎక్కువ భాగం పెట్టుబడిదారీ విధానం గురించే ఉంది. ఎందుకంటే సంపూర్ణ మానవాభివృద్ధి జరగడం అనే దానికి పెట్టుబడిదారీ విధానం ఎట్లాశత్రువో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అది అర్థం చేసుకోవాలంటే పెట్టుబడిదారీ విధానం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. ఈ పుస్తకం చేసే పని అదే. అంతేకాదు, పెట్టుబడిదారీ విధానాన్ని దాటి ముందుకు పోవాలంటే కూడా దాన్ని అర్థం చేసుకోవాలి. మీరు పెట్టుబడిదారీ విధాన స్వభావాన్ని అర్థం చేసుకోనట్టయితే సహజంగానే మీరు దానికేమన్నా అతుకులు వేయవచ్చునా అని ఆలోచిస్తారు. సహజంగానే చెడ్డ పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించి మంచి పెట్టుబడిదారీ విధానాన్ని నెలకొల్పుదాం అనుకొంటారు.

నేను ఈ పుస్తకంలో ప్రయత్నించినదల్లా పెట్టుబడిదారీ విధానపు లక్షణాలను, ధోరణులను సులభంగా వివరించడమే. అదంతా నేనిక్కడ చెప్పడం సాధ్యం కాదు. కాని నేను చర్చించిన కొన్ని ప్రశ్నలు ఏమంటే:

- పెట్టుబడిదారీ విధానంలో మనందరమూ మన మన పని గంటలను తగ్గించుకోవాలని కోరుకునేంతగా పని ఎందుకు కష్టభరితమైంది?
- పెట్టుబడిదారీ విధానంలో పనికి మనలో ఇంకా వినియోగించాలి, ఇంకా వినియోగించాలి, సొంతం చేసుకోవాలి అనే కోరికకు సంబంధం ఏమిటి?
- మనతో పాటు పనిచేసే శ్రామికులను తరుచుగా మన పోటీదారులుగానో మన శత్రువులుగానో ఎందుకు చూస్తాం?
- నిరుద్యోగానికీ పెట్టుబడిదారీ ఉత్పత్తికీ మధ్య సంబంధం ఏమిటి? పెట్టుబడిదారీ విధానంలో నిరుద్యోగం ఉండడం యాదృచ్ఛికతా?
- పెట్టుబడిదారీ విధానంలో ఇళ్లలో చేసే పనికి ఎందుకు గుర్తింపు ఉండదు?
- పెట్టుబడిదారీ విధానం వర్ణ వివక్షనూ, స్త్రీల పట్ల చిన్నచూపునూ ఎందుకు ప్రోత్సహిస్తుంది?
- పెట్టుబడిదారీ విధానంలో వ్యాపార ప్రకటనలు అంత ఎక్కువగా ఎందుకు ఉంటాయి?
- కొంతమంది క్రీడాకారులకు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వస్తుంది?

ఏవీ యాదృచ్ఛికం కావు

ఈ పుస్తకంలో నేను చర్చించిన ప్రశ్నలలో అవి కొన్ని. ఈ పుస్తకపు ప్రధానాంశాలలో ఒక్కటేమంటే మన చుట్టూ జరిగేవాటిలో యాదృచ్ఛికంగా, అనుకోకుండా జరుగుతున్నట్టుగా కనిపించేవి ఎంత మాత్రమూ యాదృచ్ఛికం కావని చూపడం. ఆ పరిణామాలన్నీ పెట్టుబడిదారీ విధాన స్వభావానికి అంతర్గతమైనవి. ఉదాహరణకు సామ్రాజ్యవాదం అనేది పెట్టుబడిదారీ విధాన క్రమంలో యాదృచ్ఛికంగా రాలేదు. పెట్టుబడిదారీ విధానంలో పర్యావరణ విధ్వంసం అనేది యాదృచ్ఛికం కాదు. పెట్టుబడిదారీ విధానంలో ఆర్థిక సంక్షోభాలు యాదృచ్ఛికం కావు. అవన్నీ పెట్టుబడిదారీ విధాన స్వభావంనుంచి అంతర్గర్భితంగా వస్తాయి. అది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

ఎందుకంటే మీకు పెట్టుబడిదారీ విధానం అంటే ఏమిటో, దాని లోపల ఏమి ఉన్నదో అర్థం కాకపోతే మీరు దానిని పైపైన చూస్తారు. లోపలి అంశాల మధ్య సంబంధాన్ని చూడలేకపోతారు. అందువల్ల చాలా సరళమైనది కూడా చాలా సంక్లిష్టంగా కనబడుతుంది. దాన్ని మార్చడం సాధ్యం కాదనిపిస్తుంది. మీకు పెట్టుబడిదారీ విధాన స్వభావం అర్థం కానట్టయితే సామ్రాజ్యవాదం లేకుండా పెట్టుబడిదారీ విధానం సాధ్యమే అనుకుంటారు. పర్యావరణ విధ్వంసం జరగకుండా పెట్టుబడిదారీ విధానం ఉండవచ్చనుకుంటారు. అంటే ప్రతి సమస్యను పరిష్కరించగలిగే కొన్ని సంస్కరణలతో పెట్టుబడిదారీ విధానాన్ని కొనసాగించ వచ్చుననుకుంటారు.

ఇంకో ఉదాహరణ చెప్పాలంటే ఇవాళ మనందరమూ చూస్తున్న ఆర్థిక సంక్షోభం కొంతమంది అత్యాశపరులైన బ్యాంకర్లూ, వాల్‌స్ట్రీట్ పెట్టుబడిదార్లూ తీసుకువచ్చినదనీ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చినదనీ అనుకుంటారు. కనుక దానికి జవాబు ఏమంటే ఒక కొత్త ద్రవ్య నిర్మాణం ఉంటే బ్యాంక్‌లమీద జాగ్రత్తగా నియంత్రణ పెడితే సమస్య రాదనుకుంటారు. పెట్టుబడిదారీ విధానపు అంతర్గత లక్షణాల వల్లనే సంక్షోభం వచ్చినదని 1970ల నుంచి సాగుతున్న పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి క్రమంలోనే ఈ సంక్షోభం వచ్చినదని అర్థం చేసుకోకుండా కొంతమంది పంతొమ్మిదో శతాబ్దపు అర్థశాస్త్రవేత్తలు వాదించినట్టుగా సూర్యుడిలో కొన్ని మచ్చల వల్లనే ఆర్థిక సంక్షోభం వచ్చిందని వాదిస్తారు. కాకపోతే ఈసారి అవి సూర్యుల్లో మచ్చలు కావని, వాల్‌స్ట్రీట్‌లో చట్టా వ్యాపార మచ్చలని వాదిస్తారు.

అలాగే పర్యావరణ విధ్వంసపు సమస్యే తీసుకోండి. పెట్టుబడిదారీ విధానపు విస్తరణ కాంక్షతో దాన్ని వేరుచేసి చూడవచ్చునా? పెట్టుబడిదారీ విధానపు విషచక్రం మనుషులను పరాయికరిస్తుంది. వారిలో వెలితి నింపుతుంది. అందువల్ల వారు సంతృప్తి పొందడానికి ఇంకా ఇంకా ఎక్కువ వినియోగిస్తారు. అందువల్ల ఈ విషచక్రం స్వాభావికంగానే ఇంకా ఇంకా విస్తరిస్తుంది. పెట్టుబడి విస్తరణ కాంక్ష వల్ల అది ఇంకా పెరుగుతుంది. పెట్టుబడి పెరగాలని కోరుకుంటుంది కనుక అది కొత్త కృత్రిమ అవసరాలను తయారుచేయడానికి అపారమైన మానవ వనరులను భౌతిక వనరులను ఖర్చు పెడుతుంది. మనుషులను వినియోగదారీ జీవితంలోకి ఆకర్షించడానికి అది అంతకంతకూ ఎక్కువగా ప్రయత్నం చేస్తుంది. వినియోగతత్వాన్ని సంతృప్తిపరచడం ఎప్పటికీ సాధ్యంకాదు. పెట్టుబడి ఇంకా ఇంకా ఎక్కువ సరుకులను అమ్ముకోవాలంటే ఈ పని ఇంకా ఎక్కువ చేయాలి. అది కొత్త అవసరాలను తయారు చేసిన కొద్దీ మన కొత్త అవసరాల వల్ల పెట్టుబడి మీద మనం ఆధారపడే తీరు పెరుగుతుంది. అందుకే శ్రామికులకు కొత్త అవసరాలను తయారు చేయడం మీదనే పెట్టుబడి సమకాలీన శక్తి ఆధారపడి ఉందని మార్క్స్ వ్యాఖ్యానించాడు.

మరో మాటల్లో చెప్పాలంటే ఇది ఒక విస్తరించే వృత్తం. ఇది ఒక సుడిగుండం. పరాయికరించే ఉత్పత్తి, పెరిగే అవసరాలు, పెరిగే వినియోగం – అవి అంతకంతకూ పెరుగుతుంటాయి. మరి ఇదంతా ఎంతకాలం సాగుతుంది. ప్రపంచంలోని కొన్ని భాగాలలో సాధించిన అత్యున్నతస్థాయి వినియోగం మిగిలిన ప్రాంతాలన్నిటిలోనూ పునరావృతం చేయలేమని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆ కొత్త ప్రాంతాలను పెట్టుబడిదారీ విధానం ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో భాగం చేసింది. సులభంగా చెప్పాలంటే ఇటువంటి వృత్తాన్ని భూగోళం తట్టుకోజాలదు. భూమ్మీద ఉష్ణోగ్రత పెరగడం అనే స్పష్టమైన నిదర్శనం చూస్తూనే ఉన్నాం. కొత్త పెట్టుబడిదారీ కేంద్రాలలో కొన్ని రకాల ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుండడం వల్ల ఏర్పడుతున్న కొరతలను మనం చూస్తూనే ఉన్నాం. త్వరలోనో ఆలస్యంగానో ఈ వృత్తం దాని పరిమితికి చేరుతుంది. దాని అంతిమ పరిమితి ప్రకృతి విధించే పరిమితే. ఇంకా ఇంకా ఎక్కువ సరుకుల వినియోగంపై భూమి తట్టుకోగల పరిమితే. భూగోళపు వనరుల వినియోగం పై పరిమితే.

అయితే ఈ పెట్టుబడిదారీ విషచక్రపు అంతిమ పరిమితులను మనం చేరకముందే ఒక అనివార్యమైన ప్రశ్న తలెత్తుతుంది. అంతకంతకూ ఎక్కువగా పరిమితమైపోతున్న వనరులను వినియోగించుకునే అధికారం ఎవరిది? చమురు ఎవరికి చెందాలి? లోహాలెవరివి? నీళ్లెవరివి? ఆధునిక జీవితానికి అవసరమైన వస్తువులన్నీ ఎవరివి? అవన్నీ ఇప్పటికే ధనవంతమైన పెట్టుబడిదారీ విధానపు దేశాలవా? ఇతరులు అభివృద్ధి చెందని చోట్ల తాము అభివృద్ధి చెందిన దేశాలవా? మరో మాటలో చెప్పాలంటే వస్తువులనూ, వనరులనూ వినియోగించడంలో ఇప్పటికే ఎన్నో అవకాశాలు పొందిన దేశాలు ఆ వినియోగాన్ని అట్లాగే కొనసాగించాలా? సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ శక్తిని ఉపయోగించి ఇతర దేశాలలోని వనరులను కొల్లగొట్టవచ్చునా? ఈ ప్రశ్నలకు జవాబులు వెతికితే ప్రపంచాన్ని చుట్టుముట్టబోతున్న బర్బరత్వం మహమ్మారిని చూడడం పెద్ద కష్టంకాదు.

మరి అటువంటప్పుడు మానవాభివృద్ధికి పెట్టుబడిదారీ విధానం ఒక మార్గం ఎవరైనా ఎట్లా అనుకోగలరు? నిజమే. పెట్టుబడిదారీ విధానం లోపల కొంతమందికి తమ శక్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం దొరికింది. కాని అది కొందరికి మాత్రమే. అందరికీ కాదు. ఎందువల్ల? ఎందుకంటే పెట్టుబడిదారీ విధానపు స్వభావమే మానవ ఆచరణ ఫలితాలను నాగరికత ఫలితాలను కొద్దిమంది హక్కుభుక్తం చేసుకునే దోపిడీ చేసే ఇతరులందరినీ అవతలికి తోసే ఆధారం మీద ఉంది. కాని మార్క్స్ ఎంగెల్స్ గుర్తించినట్టు పరిమిత మానవాభివృద్ధి మన లక్ష్యం అందరి స్వేచ్ఛాయుత అభివృద్ధిలో భాగంగానే ప్రతి ఒక్కరి స్వేచ్ఛాయుత అభివృద్ధి సాగే సమాజం కావాలి. అంటే మన లక్ష్యం కొందరు తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకునే, మరికొందరు అభివృద్ధి చేసుకోజాలని సమాజం కాదు. మనందరమూ పరస్పర సంబంధంలో ఉన్నాం. మనందరమూ ఒకే విశాల మానవ కుటుంబంలో సభ్యులం.

సోషలిజం ప్రాథమిక త్రిభుజం

అయితే సంపూర్ణ మానవాభివృద్ధితో పెట్టుబడిదారీ విధానం మౌలికంగానే విభేదిస్తుందని నేను అంగీకరిస్తున్నాను. నిజమే అంటే సరిపోదు. పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం ఏమీ లేదని గనుక మీరు భావిస్తే ఇక ప్రయత్నాలన్నీ దాన్ని మెరుగుపర్చడమెట్లా, దాన్లోని చెడును తగ్గించడమెట్లా, దాన్లోని అసమానతలను తగ్గించడమెట్లా, మానవాభివృద్ధికి దానికి శత్రుత్వం తగ్గించడమెట్లా అని సాగుతాయి. మరో మాటలో చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం ఏమీ లేదని భావిస్తే దానికి వ్యతిరేకంగా పోరాడడం ఎందుకు అనుకుంటారు. దాని లోపలనే పోరాడవచ్చుకదా అనుకుంటారు.

అందువల్లనే పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా సమర్థమైన ఆయుధం ఏదైనా దానిలో ఒక భవిష్యత్తు దృష్టి ఉండాలి. అది ఒక

ప్రత్యామ్నాయ దృష్టి కావాలి. అది మానవాభివృద్ధి మీద ఆధారపడిన ప్రత్యామ్నాయం కావాలి. అది సోషలిస్ట్ ప్రత్యామ్నాయం కావాలి. అందుకే ఈ పుస్తకం పెట్టుబడిదారీ విధానాన్ని పరిశీలించడం మాత్రమే కాక 21వ శతాబ్దానికి అవసరమైన సోషలిజం గురించి కూడా చర్చించింది. ఈ దృష్టికి ఆధారం వెనిజూలా అధ్యక్షుడు హ్యూగో ఛావేజ్ ప్రతిపాదించిన సోషలిజం ప్రాథమిక త్రిభుజం అనే భావన : 1. ఉత్పత్తి సాధనాల మీద సామాజిక ఆధిపత్యం. అది పునాది; 2. దానిపై ఆధారపడి శ్రామికులు నిర్వహించే సామాజిక ఉత్పత్తి; 3. ఆ ఉత్పత్తి ద్వారా తీర్చవలసిన సామూహిక అవసరాలూ, సామూహిక లక్ష్యాలు.

ఉత్పత్తి సాధనాల మీద సామాజిక యాజమాన్యం ఎందుకొరకు అంటే సమాజంలోని అందరూ వ్యక్తుల స్వేచ్ఛాయుత అభివృద్ధి దిశగా మన సామూహిక సామాజిక ఉత్పాదకతను తీర్చిదిద్దడం ఆ రకంగా మాత్రమే సాధ్యం. లేకపోతే ఉత్పత్తి పెట్టుబడిదారుల, వ్యక్తుల బృందాల ప్రభుత్వాధికారుల సొంత లక్ష్యాలను తీర్చడానికి మాత్రమే జరుగుతుంది. ఆ సామాజిక ఉత్పత్తిని కూడా శ్రామికులే ఎందుకు నిర్వహించాలంటే ఆ రకంగా మాత్రమే శ్రామికుల మధ్య కొత్త సంబంధాలు ఏర్పడతాయి. ఆ రకంగా మాత్రమే వారి సామర్థ్యాలు అభివృద్ధి చెందడానికి వీలుచెందుతుంది. అలాగే ఉత్పత్తి లో సామాజిక అవసరాలు, సామూహిక లక్ష్యాలు తీర్చడం ఆశయం ఎందుకంటే మన ఉత్పాదక కార్యాచరణ మనందరికీ ఉమ్మడి మానవ లక్షణం ఉన్నదని, మనందరి అవసరాలు మానవ కుటుంబ సభ్యులుగా ఉమ్మడివని గుర్తించడానికి. ఆ రకంగా మాత్రమే అది స్వార్థాన్ని త్యజించి అధిగమించి సమూహం గురించి సమాజం గురించి ఆలోచించవలసిన అవసరాన్ని నొక్కి చెపుతుంది. ఆ విధంగా మనం ప్రజల మధ్య సంఘీభావాన్ని పెంపొందించడం మనను మనం భిన్నమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుకోగలం.

ఈ ప్రాథమిక సోషలిస్ట్ త్రిభుజం సరాసరిగా పెట్టుబడి త్రిభుజానికి వ్యతిరేకంగా ఉంటుంది. పెట్టుబడిదారీ త్రిభుజంలో 1. ఉత్పత్తి సాధనాలపై ప్రైవేట్ యాజమాన్యం; 2. కార్మికుల దోపిడీ; 3. లాభాకాంక్ష ఉంటాయి. సోషలిస్ట్ త్రిభుజం ఆ రకంగా బర్బరత్వానికి ప్రత్యామ్నాయం సూచిస్తుంది. మానవ ముఖం తొడిగిన బర్బరత్వానికి కూడ ప్రత్యామ్నాయం సూచిస్తుంది.

మనకు ఒక ప్రత్యామ్నాయ దృష్టి ఉండవలసిన అవసరానికి మరొక కారణం కూడా చెపుతాను. శ్రమ క్రమం లేదా ఉత్పత్తి క్రమం లక్షణాలు గురించి కార్ల్ మార్క్స్ ఏమన్నాడో ఆలోచించండి. ఆ క్రమం ఒక లక్ష్యంతో మొదలవుతుంది. అంటే ఇంక సాధించని ఒక ఫలితం గురించి మొదలువుతుంది. ఆ తరవాత మనుషులు పనిముట్లు ఉత్పత్తి సాధనాలు పట్టుకుని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు తమను తాము క్రమశిక్షణలో పెట్టుకుంటారు. వేరే మాటల్లో చెప్పాలంటే నిర్దిష్ట లక్ష్యంతో కార్యాచరణలో పాల్గొంటారు. ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం కింద మాత్రం పెట్టుబడిదారీ శ్రామిక ప్రక్రియను నిర్ణయించేది పెట్టుబడి లక్ష్యం. అంటే పెట్టుబడికి ఉండే లాభాలు సంపాదించాలనే లక్ష్యం. మనుషులు గానీ, ఉత్పత్తి సాధనాలు గాని కేవలం ఆ లక్ష్యాన్ని సాధించే సాధనాలు మాత్రమే. మనుషులను సాధించే దిశగా నడుపుతారు. పెట్టుబడి సాధించే లక్ష్యంకోసం మనుషులను కార్ఖానాలో ఒత్తిడి పెడతారు. కార్మికుల మీద క్రమశిక్షణను అమలుచేయడం లో పెట్టుబడి ఎంతగా విజయం సాధిస్తే అంతగా దాని లాభాల లక్ష్యం నెరవేరుతుంది.

ఇప్పుడిక సోషలిజం కోసం జరిగే పోరాటం గురించి ఆలోచిద్దాం. అందులో మనకొక లక్ష్యం ఉండాలి. మనకొక సిద్ధాంతం ఉండాలి. సోషలిజం అనే భవిష్యత్తు దృష్టి ఉండాలి. ఆ దృష్టి లేనట్టయితే ఆ లక్ష్యాన్ని చేరే పోరాటంలో కొనసాగేలా మనమీద మనం క్రమశిక్షణను అమలు చేసుకోలేం. ఆ లక్ష్యాన్ని చేరడం అంత సులభం కాదని మనందరికీ తెలుసు. అందుకే ఆ దృష్టి ఉండడం మరింత అవసరం. ఆ దృష్టి ఉన్నట్టయితే మన కళ్లు ఎప్పుడూ దానిమీదే ఉంటాయి. క్లుప్తంగా చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానాన్ని వివరించుకున్నంత మాత్రాన సరిపోదు. మనం నిర్మించడానికి ప్రయత్నిస్తున్న సమాజం గురించి కూడా మాట్లాడుకోవాలి.

మనం ఎక్కడికి పోదలచుకున్నామో తెలుసుకోవడమే మనం అక్కడికి చేరుకోవడం కాదు. ఒక భవిష్యత్తు దృష్టికీ, ఆ భవిష్యత్ దృష్టిని నిజం చేసే ప్రక్రియకూ మధ్య పెద్ద అంతరం ఉంది. అది ఒక ప్రారంభం మాత్రమే. సోషలిజాన్ని నిర్మించడం అనే సామూహిక ప్రక్రియకు అది ఒక నాంది. ఆ ప్రక్రియ తప్పనిసరిగా సామూహికంగా ఉండవలసిందే. సోషలిస్ట్ ప్రక్రియలో తప్పనిసరిగా మన సామూహిక లక్ష్యాలు కలగలిసి ఉంటాయి. ఆ లక్ష్యాలను చేరే పోరాటంలో మనను మనం సామూహికంగా క్రమశిక్షణాయుతంగా మలుచుకోవాలి. ఆ ప్రక్రియలో మరెవరి లక్ష్యాలో ఉండవు. మరెవరో పైనుంచి మనమీద క్రమశిక్షణ రుద్దరు. ఆ ప్రక్రియలో ఒక భాగం ప్రత్యేకమైన పరికరాలు, సాధనాలు, ఆయుధాలు ఉంటాయి. నేనిదివరకే చెప్పినట్టు ఈ చిన్న పుస్తకం ఆ పోరాటంలో ఒక ఆయుధంగా ఉపయోగపడాలని నా కోరిక.

బొలివారియన్ సోషలిజం నిర్మాణంలో ఒక పుస్తకం ఆయుధంగా పనిచేయడం గురించి ప్రస్తావిస్తున్నాను గనుక మళ్లీ ఒకసారి బెర్టోల్ట్ బ్రెష్ట్ కవితను ఉటంకిస్తాను:

మామూలు విషయాలు నేర్చుకోండి
మీ సమయం ఆసన్నమైంది
ఇదేమీ ఆలస్యం కాదు
మీ అక్షరాలు నేర్చుకోండి
అది సరిపోదు అయినా సరేనేర్చుకోండి
నిరుత్సాహపడకండి
మొదలుపెట్టండి ప్రతి ఒక్కటి నేర్చుకోవాలి మీరు
నాయకత్వాన్ని చేపట్టాలి మీరు
పిచ్చాసుపత్రిలో రోగీ, నేర్చుకో
చెరసాలలో ఖైదీ, నేర్చుకో
వంటగదిలో మహిళా, నేర్చుకో
అరవై ఏళ్ల వృద్ధుడా, నేర్చుకో
ఇళ్లు లేనివాళ్లారా, బడిని వెతుక్కోండి
వణికిపోయే వాళ్లారా, మాటలకు పదునుపెట్టుకోండి
ఆకలిగొన్న మనిషీ, పుస్తకం అందుకో
అది ఒక ఆయుధం
నాయకత్వం చేపట్టవలసింది మీరే'

(కారకాస్‌లో జరిగిన వెనిజులా అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనలో తన పుస్తకాన్ని పరిచయం చేస్తూ మైకేల్ ఎ లెబోవిట్జ్ చేసిన ఉపన్యాసం. లెబోవిట్జ్ కెనెడా లోని వాంకోవర్‌లో సైమన్ ఫ్రేజర్ యూనివర్సిటీలో అర్థశాస్త్ర శాఖలో ప్రొఫెసర్ ఎమెరిటస్. 'బియాండ్ కాపిటల్ – ది పొలిటికల్ ఎకానమీ ఆఫ్ వర్కింగ్ క్లాస్' పుస్తక రచయిత) వీ

పురావస్తువులు, చిహ్నాలు చారిత్రక ఆధారాలుగా లిపి గురించి, సింధు నాగరికత ప్రజల అక్షరాస్యతల గురించి వివరిస్తున్నారు **డా. కొడవటిగంటి రోహిణీప్రసాద్**

ప్రాచీన సింధు ప్రజలు నిరక్షరాస్యులా?

సింధునాగరికతకు చెందిన క్రీ. పూ. 2000 ప్రాంతపు ముద్రికలమీద కనిపిస్తున్న గుర్తుల్లోని అంతరార్థం ఏమిటోనని ఎందరో పరిశోధకులు దశాబ్దాలనుంచీ బుర్రలు బద్దలుకొట్టుకుంటూ ఉంటే కొందరు మాత్రం అవసలు అక్షరాలే కావుపొమ్మంటున్నారు. అమెరికాకు చెందిన విట్జెల్, ఫార్మర్ అనే ఇద్దరు పరిశీలకులు సింధులిపి అనేదేదీ లేదనీ, ఆ గుర్తులను చూసి చిలవలూపలవలూ ఊహించుకుని వాటిని పదాలుగానూ, వాక్యాలుగానూ ప్రతిపాదనలు చెయ్యడంలో అర్థంలేదనీ వాదిస్తున్నారు. అదంతా ఆర్యుల నాగరికత అనీ, సంస్కృతానికి పూర్వరూపమనీ అతిగా నమ్మబలుకుతున్న కొందరు భారతీయ పరిశోధకులను వీరు తీవ్రంగా విమర్శించారు.

ఇటువంటి "హిందూత్వ" సిద్ధాంతాల విమర్శ మాట ఎలాఉన్నా మరోవంక పార్పోలావంటి అనుభవజ్ఞుల ప్రతిపాదనలనుకూడా వీరు కొట్టెయ్యడం వివాదాస్పదంగానే ఉంది. వీరికి పార్పోలా తగిన విధంగా సమాధానమివ్వడం కూడా జరిగింది. ముద్రికలమీద సామాన్యంగా నాలుగైదు గుర్తులను మించి ఉండవనీ, నిజమైన లిపిలో జరిగినట్టుగా గుర్తుల ఆకారాలను క్లుప్తీకరించిన లక్షణాలేవీ కనబడవనీ వీరి వాదన. ఎందుకంటే లిపి అలవాటవుతున్న కొద్దీ "కలిపిరాత" వంటిది మొదలై, తొలి దశల్లోని చిత్రలిపి లక్షణాలు క్రమంగా తగ్గే వైఖరి కనిపిస్తుంది. అసలు ఆ గుర్తులన్నీ శబ్దాలకు ప్రతీకలని నమ్మడానికే కారణాలు లేవంటారు వీరు.

ఈ నాగరికతకు చెందిన నాలుగైదు వేల ముద్రికలన్నిటిలోనూ అతిస్వల్పమైన సంఖ్యలో గుర్తులు కనబడుతున్నాయనీ, మరే ప్రాచీన నాగరికతలోనూ అక్షరాస్యతకు నిదర్శనాలనదగిన వాక్యాలవంటివి లేకుండా ఉండవనీ వీరంటారు. లిఖితభాషలో పొడుగాటి వాక్యాలుండక పోవడం అసంభవమనీ, సింధునాగరికతకు సమకాలికమైన ఈలమైట్ లిపిలో ఎక్కువ అక్షరాలతో కూడిన వాక్యాలవంటివి కనిపిస్తాయనీ విట్జెల్, ఫార్మర్ తదితరులు వాదిస్తారు. భారతీయ సంప్రదాయంలో తాటాకుల మీదా, చెట్ల బెరడుముక్కల మీదా, గుడ్డపేలికల మీదా రాసే పద్ధతి ఉండేదనీ, అవన్నీ ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోగా ముద్రికలు మాత్రమే దక్కాయనీ చెప్పే పరిశీలకుల అభిప్రాయాలని వీరు కొట్టిపారేస్తారు.

నిజమైన లిపి ఆవిర్భవించిన పశ్చిమాసియా ప్రాంతాల్లోనూ, ఈజిప్ట్‌లోనూ కుండపెంకుల మీదా, గోడలమీదా, ఆలయాల్లోనూ ఎంతో లిఖిత సమాచారం నమోదయి కనిపిస్తుందనీ, సింధు నాగరికతలో అటువంటిదేదీ లేదనీ వీరంటారు. అంతేకాక సింధుప్రాంతంలా కాకుండా ఆ నాగరికతల్లో కలాలూ, సిరాబుడ్లూ, రాసేందుకు ఉపయోగించిన రకరకాల పరికరాలూ అన్నిటికీ సాక్ష్యాలు లభిస్తాయి. ఎన్నో గుర్తులు అనేక సింధుముద్రికల మీద కనిపిస్తాయిగాని ఏ ఒక్క ముద్రికమీదైనా సామాన్యంగా ఒక్కొక్కటి ఒక్కసారే కనిపిస్తుంది. అవి నిజంగా శబ్దాలకు ప్రతీకలైతే కొన్ని ముద్రికల్లోనైనా అప్పుడప్పుడూ ఒకటికన్నా ఎక్కువసార్లు కనపడాలి.


ఇంతకీ సింధులిపి భాషను ప్రతిబింబించకపోతే ఆ గుర్తులకు అర్థమేమిటి? సింధునాగరికతకన్నా ప్రాచీనమైన విన్చా సంప్రదాయం ఒకటి యూరప్ ఆగ్నేయప్రాంతాల్లో ఉండేది. క్రీ.పూ. 4500–3500 నాటి ఈ నాగరికతలో కొన్ని గుర్తులు ముద్రికలమీదా, సరిహద్దు రాళ్ళమీదా, చిన్న పాత్రలమీదా, మెడలో ధరించే తాయెత్తులవంటి వాటిమీదా కనిపిస్తాయి. ఇవేవీ భాషకు సంకేతాలు కావు. అవి ఆనాటి వివిధ దేవతలకూ, మతభావాలకూ, ఆచారాలకూ సంకేతాల లాగా అనిపిస్తాయి. వాటిలో ఒక్కొక్కటీ ఒక్కొక్క ధ్వనికి సంకేతంగానూ, అన్నీ కలిపి చదివితే అర్థాన్ని సూచించే వాక్యంగానూ భావించలేము. అందుచేత సింధుముద్రికల గుర్తులు కూడా అటువంటివేనని విట్జెల్, పార్మర్ తదితరుల ఉద్దేశం.

ఇదే పద్ధతిలో మధ్యయుగాల్లో యూరప్‌లో వివిధ రాజవంశాలకు ప్రతీకలైన చిహ్నాలను జెండాలమీదా, కోట ద్వారాలమీదా, అలంకార ప్రాయమైన డాలువంటి వస్తువులమీదా చిత్రీకరించేవారు. లిపి పద్ధతిలో చూస్తే వాటికి అర్థమేమీ ఉండదు. లిపిని విరివిగా ఉపయోగించే మెసపొటేమియాతో ఎన్నో శతాబ్దాలపాటు సింధునాగరికతకు మంచి సంబంధ బాంధవ్యాలుండేవి. అయినా అంత పెద్ద ప్రాంతంలో పాలకవర్గాలు లిపిని కావాలనే అభివృద్ధి చెందనివ్వలేదేమో అనిపిస్తుంది. ఎందుకంటే మెసపొటేమియాలో ఎన్నో సింధుముద్రికలు కనిపిస్తాయికాని మెసపొటేమియావారి లిపి నమూనాలేవీ సింధుప్రాంతంలో మచ్చుకైనా కనబడవు. అంతటి విశాల భూభాగంలో ఎన్నెన్నో భాషలు మాట్లాడేవారు ఉండి ఉంటారు కనక, అందరికీ పనికొచ్చే లిపిని తయారుచెయ్యడం కష్టం. ఆ పరిస్థితిలో కేవలం సంకేతాలకే పరిమితమైన ముద్రికలూ వగైరాలతో కొనసాగడమే సింధుప్రజల ఐకమత్యానికి మంచిదని పాలకులకు అనిపించిందేమో.

అలాగే మధ్య ఆసియాలోనూ, మధ్య దక్షిణ అమెరికాల్లోనూ

కూడా కొన్ని ఉన్నత నాగరికతలు లిపులను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చెయ్యలేదు. తమ పొరుగు ప్రాంతాలు కొన్నిటిలో లిపుల ఉపయోగం గురించి తెలిసినా వారుమాత్రం సామాజిక, రాజకీయ కారణాలవల్ల వాటిని అనుకరించలేదు. అసలు లిపి అనేది నాగరికత ఔన్నత్యానికి నిదర్శనమనే నిబంధన ఏమీలేదు.

సింధులిపి గురించి నాలుగు దశాబ్దాలుగా విశేషమైన పరిశోధనలు చేసిన పార్పోలా అది అసలు లిపి కాదనే వాదనను తిరస్కరించాడు. ప్రస్తుతం మనకు లభించిన నాలుగువేల ముద్రికలను పరిశీలించి, లిపి గురించిన ఆధారాలన్నీ దొరికేసినట్టుగా వాదించడం సబబు కాదు. అవన్నీ ముఖ్యంగా మొహెంజోదడో తవ్వకాలలో బైటపడినవేననీ, ఆ అవశేషాల్లో ఇంకా 90 శాతం తవ్వవలసి ఉందనీ ఆయన గుర్తుచేశాడు. అటువంటి నగరాలు ఇంకెన్నో ఉన్నాయి. కొన్ని గుర్తుల వివరాల్లో సరళీకరించినట్టుగా పరిణామం కనిపించకపోలేదు. కొన్ని గుర్తులు వాక్యాల చివర మాత్రమే కనిపిస్తాయి; ఆ వాక్యం ముద్రిక మధ్యలో అంతమైనప్పుడూ అవే కనిపించాయి. ఈ గుర్తుల్లో కొన్ని సంయుక్తాక్షరాల్లాగా అనిపిస్తాయి. ఉదాహరణకు మర్రిచెట్టు సంకేతంలో మధ్యనుండే కొమ్మ స్థానంలో పీత బొమ్మ కనబడుతుంది. అవి రెండూ కలిసి చదివితే కొత్త పదం ధ్వనిస్తున్నట్టుగా అనుకోవాలేమో అనిపిస్తుంది.



మర్రిచెట్టు సంకేతంలో పీత బొమ్మ

గుర్తులన్నీ కుదురుగా పంక్తులలో రాసినట్టుగా కనిపిస్తాయి. చివరి గుర్తులకు చోటు చాలనప్పుడు వాటిని కింది పంక్తిలో ఇరికించిన సందర్భాలూ ఉన్నాయి. గుర్తుల స్వరూపం 600 ఏళ్ళపాటు మారలేదనేది లిపిగా అంగీకరించడానికి పెద్ద అభ్యంతరం కానవసరం లేదు. ఎందుకంటే ఈజిప్ట్ లిపిలో 3000 లో కూడా పెద్ద తేడాలు కనిపించవు. రాత పరికరాల అవశేషాలు దొరకలేదనేది కూడా నిజం కాదు.


అప్పటి పాలకులు పెద్దగా రచనలను చేసి ఉండకపోవచ్చుగాని లిపిని ప్రోత్సహించలేదనడం సరికాదు. ఎందుకంటే పెద్దఎత్తున విదేశాలతో వాణిజ్యం సాగిస్తూ, బరువులూ, కొలతలూ, తూకాలూ నిర్దుష్టంగా నిర్ణయించుకున్న నాగరికతకు అక్షరాస్యత లేకుండా జరగటం కష్టం. తమకు అవసరమైనట్టుగా పరిమితమైన పద్ధతిలో లిపిని వారు ఉపయోగించే ఉంటారు. లిపి రాసిన కొన్ని తాటాకులవంటివి శిథిలమైపోయి ఉంటాయనేది సాకు కాదు. అవి కనబడకపోయినంత మాత్రాన అవేవీ లేవనీ, ఆ కారణంగా అసలు లిపి వాడకమే జరగలేదనీ వాదించడం తప్పు.

సింధునాగరికత తరవాత మొదలైన వేదకాలానికే ఈ భాష మరుగున పడిపోవడంతో అతి ప్రాచీన చారిత్రక వివరాల్లోకూడా ఈ లిపిని గురించిన సమాచారం మనకు లభ్యంకాదు. పర్షియన్ సింధుశాఖ ప్రాంతపు కొన్ని ప్రాచీన సాక్ష్యాల్లో సింధుముద్రికల గుర్తులు కనబడతాయి కాని వాటి సందర్భం వేరుగా అనిపిస్తుంది. బహుశా హడప్పా ప్రాంత ప్రజలు అక్కడ స్థిరపడి, తమ గుర్తులను అక్కడి భాషకు అనువుగా ఉపయోగించుకున్నారేమో. రెండు భాషలూ నేర్చుకుని తమ పేర్లను పాత పద్ధతిలో రాసి తమ ప్రాంతంవారికి అర్థమయ్యేట్టుగా చూసుకునిఉండవచ్చు. ఈ విధంగా వివిధ పరిశోధకులు సింధులిపి సమస్యలతో కుస్తీలు పడుతున్నారు. ఇతర సాక్ష్యాలు లభిస్తే సరైన వివరణ అసాధ్యం కాదు.

సింధు నాగరికత మనకీనాడు తెచ్చిపెడుతున్న సమస్యల్లో ఆర్య ద్రావిడ విభేదాల గురించిన అనుమానాలూ, ఊహాపోహలూ కూడ ఉన్నాయి. ఆనాటి సమాజం ఎటువంటిది? అది కాలక్రమేణా ఎటువంటి మార్పులకు లోనయింది? తరవాతి కాలంలో ఎవరెవరు వచ్చారు? అసలు విదేశీయులెవరైనా వచ్చారా? వస్తే వారివల్ల సమాజం ఎలా ప్రభావితమైంది? అప్పటి ప్రజలూ, వారి భాషా ఏమైనట్టు? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానాలు కావాలి. ఈ సందర్భంగా సింధునది ప్రాంతంలో ఎన్నో వేల సంవత్సరాల కిందటి అవశేషాలను పరిశీలిస్తున్నప్పుడు ఎన్నో శాస్త్రాల సహాయం అవసరమౌతుంది. పురావస్తుశాస్త్రం లేక ఆర్కియాలజీ, భాషాశాస్త్రం, చరిత్రా దాని పరిణామాల గురించిన అవగాహనా, అప్పటి సమాజపు పోకడలను అర్థం చేసుకోగలిగిన సమాజ మానవశాస్త్రం, లేక సోషల్ ఆంత్రోపాలజీ మొదలైనవన్నీ సమగ్రమైన పద్ధతిలో ఉపయోగిస్తే తప్ప అస్పష్టమైన ఆనాటి ఆధారాలను బట్టి సరైన నిర్ణయం చెయ్యడం అసాధ్యమౌతుంది.

ఇలాంటి కొన్ని విషయాల్లో వర్తమానకాలమే కొంత తోడ్పడుతుంది. ఎందుకంటే ప్రాచీన సమాజాల చిహ్నాలు కొన్ని ఈనాటికీ సజీవంగానే ఉన్నాయి. ఋగ్వేదంలోనూ, క్రీ.పూ. ఆరో శతాబ్దంలో గ్రంథస్థం అయిన జొరాష్ట్రియన్ (పార్సీ) మతగ్రంథం జెండ్ అవెస్తాలోనూ మనకు లభిస్తున్న సాక్ష్యాలను బట్టి అవి రెండూ పశువులను పోషించే సమాజాలని తెలియవస్తోంది. మనదేశంలో అడుగడుగునా పల్లెల్లో కనబడే గొడ్లకాపర్లే కాక ఆఫ్రికాలోని సుడాన్‌వంటి ప్రదేశాల్లో ప్రధానంగా పశువులను పెంచే తెగలు చాలా కనిపిస్తాయి. ఆధునికత అంతగా సోకని ఇటువంటి కొన్ని తెగల ఆచారవ్యవహారాలను పరిశీలిస్తే ప్రాచీన పశుపాలక సమాజాల లక్షణాల గురించి కొంత తెలుస్తుంది. ఇలా రకరకాల పద్ధతులు ఉపయోగించుకుని ప్రాచీన సమాజాల గురించి జాగ్రత్తగా అధ్యయనం చెయ్యాలేగాని ప్రస్తుతకాలపు సాంస్కృతిక, రాజకీయ ధోరణితో రంగుటద్దాలోంచి చూసి ప్రతిపాదనలు చెయ్యడం శాస్త్రీయవైఖరి అనిపించుకోదు.

ఇటువంటి నిర్దుష్టమైన పరిశీలనా పద్ధతులు అమలులోకి రాని పంతొమ్మిదో శతాబ్దంలో యూరోపియన్ పరిశోధకులు ఆర్య ద్రావిడ సంస్కృతులను గురించిన తొలి ప్రతిపాదనలు చేశారు. ఈనాటి లెక్కన ఆర్య, ద్రావిడ పదాలు భాషలను సూచిస్తాయికాని జాతులని కాదు. దక్షిణ భారతదేశంలో ఎక్కువగా వినబడేవి ద్రావిడ భాషలు; అంతమాత్రాన అక్కడి వారందరినీ ద్రావిడజాతి అనలేము, అనరాదు కూడా. అలాగే ఆర్యులనబడేవారు ఒక భాషను మాట్లాడినవారే కాని ఒక జాతికి చెందిన వారు కారు. సుమారుగా ఋగ్వేదకాలంలోనే జెండ్ అవెస్తా కూర్పు కూడా జరిగింది. ఋగ్వేదంలో ఆర్యుల ప్రసక్తి ఉన్నట్టే జెండ్ అవెస్తాలో దాని రచయితలను 'ఐరియ' అని ప్రస్తావించడం కనబడుతుంది. ఆ పార్సీ మతాన్ని అవలంబించిన ప్రాంతం పర్షియా, లేక ఇరాన్. ఇవన్నీ పరస్పర సంబంధం కలిగిన పదాలు. మాక్స్‌ముల్లర్ మొదలైనవారంతా ఆర్య శబ్దాన్ని భాషకూ జాతికీ కూడా సూచకంగా



వాడారు. అది తప్పుడు సిద్ధాంతాలకు దారి తీసింది.

ప్రాచీనకాలంలో ప్రజలు ఎక్కణ్ణుంచి ఏయే ప్రాంతాలకు వలస వెళ్ళారనేదాన్ని గురించి విస్తృతమైన పరిశోధనలు జరిగాయి. మన దేశానికి సంబంధించిన వివరాలను బొమ్మలో చూడవచ్చు.

క్రీ.పూ. 4000–1000 మధ్యకాలంలో ప్రజల వలస మార్గాలు

అందులో గులాబీరంగులో ఉన్నది క్రీ.పూ.4000నాటి వోల్గానది ప్రాంతంలోని నివాసక్షేత్రం. ఎరుపు రంగువి క్రీ.పూ.2500 ప్రాంతాల ఇండో యూరపియన్ భాషీయులు స్థిరపడ్డ ప్రాంతాలు. నారింజ రంగువి క్రీ.పూ.1000 ప్రాంతాల ప్రజలు స్థిరపడ్డ ప్రదేశాలు. మొదట్లో ఒకే ప్రాంతంలో ఉంటూ ఒకే రకమైన భాషను మాట్లాడిన ప్రజలు క్రమంగా తూర్పు పడమరలుగా వ్యాపించడం జరిగింది.సంస్కృతి, సంప్రదాయాల పరంగా దీనికి లెక్కలేనన్ని సాక్ష్యాలు కనిపిస్తాయి. ఒక్క భాష విషయాన్నే తీసుకుంటే సంస్కృతం, లాటిన్ భాషల్లోనే కాక రష్యన్‌లో కూడా ఒకే రకమైన పదాలు కనబడతాయి. రష్యన్‌లో సోదరుడికి బ్రాత్య (భ్రాత, బ్రదర్), తల్లికి మాత్య (మాత, మదర్), ఆకాశానికి న్యెబ (నభ) మొదలైన మాటలువింటే ఇవన్నీ ఒకే కుదుటినించి పుట్టిన భాషలని తెలిసిపోతుంది.

ఆర్యులనబడేవారంతా అనాదిగా మన పుణ్యభూమిమీదనే ఉంటున్నారన్న ప్రతిపాదనను చారిత్రకదృక్పథం ఉన్నవారెవరూ అంతగా పట్టించుకోరు. మొదటి సంగతేమిటంటే ఈ పుణ్యభూమిలో నేటి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ కూడా ఉంటాయి. రెండోది మధ్యఆసియా, ఇరాన్ వగైరా ప్రాంతాలన్నిటి గురించీ జరిపిన తులనాత్మక పరిశీలన. క్రీ. పూ. 2000 నాటి దాకా కనబడని కొన్ని సంప్రదాయాలు ఆ తరువాతి కాలంలో ఇరాన్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మొదలైన ప్రాంతాల్లో కనబడతాయి. వీటిలో శవాలను ఖననం చేసే పద్ధతులూ, కూజాలూ, పాత్రల ఆకారాలూ వగైరాలున్నాయి. అన్నిటికన్నా ముఖ్యమైనవి గుర్రాలూ, ఇనుము వాడకం మొదలైన కొత్త విశేషాలు. మూడోది అంతకన్నా ఎంతో ప్రాచీనమైన సింధునాగరికతకు ఉండిన నికరమైన వ్యవసాయ సంప్రదాయం. వీటన్నిటినీ లెక్కలోకి తీసుకుంటే క్రీ. పూ. 2000 తరవాత కొత్త, విభిన్నమైన పద్ధతులు మొదలయ్యాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

రుగ్వేద సాహిత్యాన్ని బట్టి చూస్తే అది చాలా పరిమితమైన ప్రదేశాన్నీ, గ్రామీణ జీవితాన్నీ, పశుపాలన మీద ఆధారపడిన జీవనశైలినీ సూచిస్తుందనడంలో సందేహంలేదు. అదంతా నేటి పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాలకు సంబంధించినది మాత్రమే. దానితో పోలిస్తే హడప్పా నాగరికత చాలా పెద్ద ప్రాంతాలకు విస్తరించిన వ్యవహారం. వారు ఎగుమతి చేసిన వస్తువులు ఈనాటి ఓమన్, మెసపొటేమియా మొదలైన దేశాలకు వెళ్లాయి. వారిది ప్రధానంగా నగరాలమీద ఆధారపడిన జీవితం. రాగి, కంచు, దంతపు వస్తువులను తయారుచేసేవారు, వర్తకులూ, వారు తిరిగిన వివిధ ప్రదేశాలూ వీటి ప్రస్తావన ఏదీ వేదాల్లో కనబడదు.

సింధునాగరికతకు పెద్ద వ్యవసాయ వ్యవస్థ పునాదిగా ఉండేది. ధాన్యానికి ఇటుకలతో కట్టిన పెద్దపెద్ద గాదెలుండేవి. ప్రధాన నగర ప్రాంతానికీ, నివాసస్థలాలకూ ఎడం ఉండేది. వివిధ వృత్తులవారూ, చేతిపనివారూ, కార్మికులూ, వారిని అజమాయిషీ చేసే మేస్త్రీలూ, వాణిజ్య ప్రాంతాలన్నిటినీ నియంత్రించగలిగిన అధికారవ్యవస్థా ఇవన్నీ ఉండేవి. ఇందులో ఇరాన్‌దాకా పశ్చిమాన ఉండే ప్రాంతాలన్నిటితోనూ వ్యాపార సంబంధాలు కలిగి, అవసరమైతే ఇక్కడి భాషలు మాట్లాడగలిగినవారూ ఉండే ఉంటారు. ఇదంతా ఒక సంక్లిష్టమైన సమాజ నిర్మాణాన్నీ, ఉన్నత నాగరిక వ్యవస్థనూ సూచిస్తుంది. దీని తరవాత మొదలైన వేదకాలపు సాక్ష్యాల్లో ఇవేవీ కనబడవు. కనీసం వేదకాలపు తొలిరోజుల్లో ప్రజలకు నగరజీవితం గురించీ ఏమీ తెలియదనే అనిపిస్తుంది. ప్రకృతి అందాన్నీ, ప్రకృతివల్ల తమకు కలిగే లాభాలనూ వారు గుర్తించారే కాని, నగరజీవితంతోనూ, అతి విస్తృతమైన వాణిజ్య ప్రపంచంతోనూ వారికి సంపర్కం కలిగినట్టుగా అనిపించదు. పాత సంప్రదాయంతో పోలిస్తే ఇదెంతో విభిన్నమైనదిగా అనిపిస్తుంది.

ఈ కొత్తపద్ధతులు మొదలయాక పాతవన్నీ ఏమైపోయాయి? మార్పులు సహజంగా జరిగినవా, లేక అకస్మాత్తుగా తలెత్తాయా? వీటన్నిటికీ చరిత్రకారులు కొంతవరకూ సమాధానాలు చెప్పగలరు. ఆర్యులు దండెత్తివచ్చి ఒక్కసారిగా స్థానికనాగరికతను మట్టుపెట్టారన్న పాత సిద్ధాంతాన్ని మాత్రం ఈరోజుల్లో ఎవరూ ప్రతిపాదించటం లేదు. వీ

(9వ పేజీ తరువాయి)

పంపుతున్నాను. నేటి పరిస్థితులలో ఒక సామాజిక శక్తిని తయారుచేయవలసిన బాధ్యత మనందరి మీదా ఉంది. ఇందుకు మా కృషి కొంత ఉపయోగపడుతుందని అనుకుంటున్నాను. కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని, పార్టీని, ఆర్థిక అంతస్తుల్ని దాటి వివాహాలు చేసుకున్నవారు, వివాహం తమ వ్యక్తిగత విషయం అని అనుకున్నా, తమకు తెలియకుండానే వారు సంకుచితత్వాలు దాటిన ఒక విశాల సమాజ నిర్మాణంలో అతిచిన్న భాగమైనా అవుతున్నారు. వర్ణాంతర వివాహాన్ని నేను భయంగాని, వ్యతిరేకత గాని లేకుండా స్వేచ్ఛగా జీవిత భాగస్వామిని ఎంచుకునే మానవహక్కుగా పరిగణిస్తాను. అందుచేత వారిని సాంఘిక సమతా సమరయోధులుగా భుజం తట్టి ముందుకు తీసుకువస్తే, వారిలో కొందరైనా సామాజిక శక్తిగా రూపొందే అవకాశం ఉంటుంది. సాంఘిక విలువలు మన సమాజంలో తగ్గిపోతున్న ఈ సమయంలో మళ్లీ ఏదో ఒక సాంఘిక శక్తిని రూపొందించడానికి మన వంతు కృషి మనం చేయాలి. వర్ణాంతర వివాహాలు చేసుకున్న వేలాదిమంది ముందుకువచ్చి తాము కులరహిత మతాతీత సమాజానికి పునాదులమని నిర్భయంగా చెప్పుకోవలసిన అవసరముంది. అందుకు మనం ఒక సామాజిక శక్తిగా రూపొందాలి. వివాహం ఒకపక్క వ్యక్తిగత విషయమైతే, మరోపక్క సమాజానికి పునాది అయిన కుటుంబ వ్యవస్థకి శుభారంభం. మనం ప్రేమ మీద, ఆదర్శం మీద కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు సమాజం కూడా పరస్పర ప్రేమ, పరస్పర సహకారంతో నడిచేటట్లు చూడవలసిన బాధ్యత వర్ణాంతర వివాహం చేసుకున్నవారి మీద ఉంది. కనుక మనం ఒక స్వచ్ఛంద సామాజిక శక్తిగా రూపొందుదాం. అందుచేత వర్ణాంతర, మతాంతర వివాహాలు చేసుకున్నవారు తమ కుటుంబం గురించి వివరాలన్నీ తెలుపుతూ తమ పూర్తి చిరునామా, ఫోన్, ఇమెయిల్ అడ్రస్ మొదలైన వాటిని మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. తమ పుట్టిన తేదీలు, తమ విద్యార్హతలు, తాము చేస్తున్న వృత్తి/ఉద్యోగం, తమ వివాహం ఎలా జరిగింది, అడ్డంకులు వస్తే ఎలా అధిగమించారు, మీ పిల్లలు ఏమి చేస్తున్నారు, వారికి వివాహాలైతే వారి వివాహాలు ఎలా చేశారు? మొదలైన వివరాలు తెలుపుతూ మీ కుటుంబం ఫొటో ఈ చిరునామాకు పంపగలరు: **లవణం,** నాస్తికకేంద్రం, బెంజిసర్కిల్, విజయవాడ – 520010, సెల్ : 9848598410

– లవణం

విజయవాడ

ఐదుగురు పోలీసుల సస్పెన్షన్

ఒరిస్సాలో నన్‌పై అత్యాచారం ఘటనకు సంబంధించి నవీన్ పట్నాయక్ సర్కార్ అక్టోబర్ 31న ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేసింది. ఆ సమయంలో మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించినందుకు వారిపై చర్యలకు ముఖ్యమంత్రి ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినందుకు వారిని సస్పెండ్ చేశారు. వారిలో ఓ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు నలుగురు హవల్దార్ స్థాయి పోలీసులు ఉన్నారు. కంధమాల్ ఎస్పీ ఇచ్చిన నివేదిక ఆధారంగా వారిపై చర్య తీసుకున్నారు.

తెలుగు, కన్నడలకు ప్రాచీన హోదా

తెలుగు, కన్నడ భాషలను ప్రాచీన భాషలుగా గుర్తిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31న ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల అవతరణ దినోత్సవాల సందర్భంగా ఈ కానుక ప్రకటించినట్లు పేర్కొంది. అయితే భాషలకు ప్రాచీన హోదా కల్పించడానికి కేంద్రం నిర్దేశించిన అర్హతలపై భాషా నిపుణుల సంఘం సభ్యుడొకరు మద్రాస్ హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై వెలువడే తీర్పునకు లోబడే ఈ ఆదేశాలు అమలవుతాయని కేంద్ర, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి అంబికా సోనీ తెలిపారు. కోర్టు తీర్పు వెలువడిన నాటినుంచే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.

బుద్ధదేవ్, పాశ్వాన్‌లు లక్ష్యంగా...

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేంద్రమంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌లను లక్ష్యంగా చేసుకుని నవంబర్ 2న మావోయిస్ట్‌లు మందుపాతర పేల్చారు. పశ్చిమబెంగాల్ మిద్నాపూర్ జిల్లాలో సాల్బోనీ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన జిందాల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేసి వస్తుండగా జరిగిన ఈ ఘటనలో వారు త్రుటిలో బయటపడ్డారు. ముందు కార్లు దాటిన తర్వాత మందుపాతర పేలడంతో వెనుకాల వస్తున్న వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

విద్యార్థిని కాల్చేసిన పోలీసులు

పోలీసుల పొరపాటు ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. హర్యానాలోని హిర్‌సానీలో నవంబర్ 3న జరిగిన ఈ ఘటనపై ఆగ్రహించిన విద్యార్థులు పోలీసు వాహనాలను తగులబెట్టి, పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. వైశ్ కళాశాలకు చెందిన కుల్‌దీప్ ఒక విందు నుంచి తన స్నేహితుడు, సోదరుడితో కలిసి మోటారు సైకిల్‌పై తిరిగి వస్తుండగా పోలీసులు ఎలాంటి హెచ్చరికలు చేయకుండా వారిపై కాల్పులు జరిపారు. దాంతో కుల్‌దీప్ ఘటనా స్థలంలోనే చనిపోయాడు. కేసులో ప్రధాన నిందితుడైన కానిస్టేబుల్ కరమ్‌బీర్‌తో సహా నిందితులుగా గుర్తించిన మరో ఏడుగురు హింసాని పోలీసులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ముంబయికార్ వివాదం

మహారాష్ట్రలో ఉత్తరాది వివాదం మళ్లీ రాజుకుంది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్ష రాసేందుకు ముంబయి వచ్చిన ఉత్తరాది విద్యార్థులపై దాడులకు పాల్పడిన కేసులో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎం.ఎన్.ఎస్.) అధినేత రాజ్‌ఠాక్రేను ఆ రాష్ట్ర పోలీసులు అక్టోబర్ 21న అరెస్ట్ చేశారు. రాజ్‌ఠాక్రే అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ ఎం.ఎన్.ఎస్. కార్యకర్తలు రాష్ట్రంలోని పలుచోట్ల విధ్వంసానికి దిగారు.

అస్సాంలో పేలుళ్లు

అస్సాం రాజధాని గౌహతితోపాటు మరో మూడు జిల్లాల్లో అక్టోబర్ 30 ఉదయం 11.25 నుంచి 11.35 మధ్య ఏకకాలంలో పదమూడు వరుస బాంబుపేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో 77 మంది చనిపోగా, 470 మందికి పైగా గాయపడ్డారు. గౌహతిలో నాలుగు చోట్ల, కొక్రజార్, బార్పేటల్లో మూడు చోట్ల, బొంగాయ్‌గావ్‌లో ఒక చోట ఈ పేలుళ్లు సంభవించాయి. దేశంలో ఇప్పటికి జరిగిన పేలుళ్లలో ఇవి తీవ్రమైనవిగా తెలుస్తోంది.

చంద్రయాన్ ప్రయోగం

చంద్రుడిపై పరిశోధనల కోసం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన చంద్రయాన్-1 ఉపగ్రహాన్ని అక్టోబర్ 22న ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. శ్రీహరికోటలో సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ ఉపగ్రహాన్ని తీసుకుని ప్రయోగ వాహకనౌక పిఎస్ఎల్‌విసి - 11 అంతరిక్షంలోకి దూసుకెళ్లింది.

మాలేగావ్ - ప్రజ్ఞాసింగ్

మహారాష్ట్రలోని మాలేగావ్‌లో సంభవించిన పేలుళ్లకు బాధ్యులుగా భావిస్తూ పలువురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో సాధ్వి ప్రజ్ఞాసింగ్, లెఫ్టినెంట్ కల్నల్ పిఎస్ పురోహిత్‌లు ఈ పేలుళ్లలో ప్రధాన పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రహమాని మసీదు సమీపంలోని శ్మశాన వాటికలో జరిగిన పేలుళ్లలో ముప్పై ఏడు మంది మృతి చెందారు. 2003-04లో జాల్నా - పూర్ణ, 2004లో పర్భణీలోని మసీదు సమీపంలో జరిగిన పేలుళ్లలో కూడా సాధ్వి ప్రజ్ఞాసింగ్, లెఫ్టినెంట్ కల్నల్ పిఎస్ పురోహిత్, దయానంద్ పాండేల పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. పురోహిత్ జమ్మూకాశ్మీర్ నుంచి అరవై కిలోల ఆర్‌డిఎక్స్‌ను తెప్పించారని, దాంట్లో కొంత భాగం మాలేగావ్‌లో, మరికొంత సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌లో పేలుళ్లకు వాడినట్లు అనుమానిస్తున్నామని మహారాష్ట్ర పోలీసులు తెలిపారు.

వైగో అరెస్ట్

ఎల్.టి.టి.ఇ.కి అనుకూలంగా వ్యాఖ్యలు చేసిన ఎం.డి.ఎం.కె. అధినేత వై.గోపాలస్వామిని తమిళనాడు ప్రభుత్వం అక్టోబర్ 23న అరెస్ట్ చేసింది. భారత శిక్షాస్మృతిలోని 124ఎ, 13బి సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసింది. ఇదే కారణంతో వైగోను 2002 జూలైలో జయలలిత ప్రభుత్వం అరెస్ట్ చేసి 18 నెలలు జైలులో ఉంచింది.

మెరినాట్రెంచ్ వీరుడు పికార్డ్ మృతి

స్విట్జర్లాండ్‌కు చెందిన సముద్రగర్భ అన్వేషకుడు జాక్విన్ పికార్డ్ (86) నవంబర్ 1న మృతిచెందారు. సముద్రంలో అత్యంత లోతుకు వెళ్లిన రికార్డ్ ఆయన పేరుతో నమోదైంది. పికార్డ్ బ్రస్సెల్స్‌లో 1922లో జన్మించారు. డాన్‌వాల్ష్‌తో కలిసి సముద్రమట్టానికి 10,916 మీటర్ల దిగువన ఉండే పసిఫిక్ మహాసముద్రంలోని అత్యంత లోతైన మెరినా ట్రెంచ్ అడుగు భాగాన్ని చేరుకున్నారు. 1960 జనవరి 23న ఆయన ఈ ఘనత సాధించారు. సముద్ర మట్టానికి పదకొండు వేల మీటర్ల లోతులో కూడా జీవ పదార్థం ఉన్నట్టు పికార్డ్ కనుగొనడంతో అణు వ్యర్థాలను సముద్రంలోకి విసర్జించడాన్ని నిషేధించారు.

అమెరికా అధ్యక్షుడిగా ఒబామా



అమెరికన్‌లు చరిత్ర సృష్టించారు. 232 ఏళ్ల దేశ చరిత్రలో తొలిసారిగా నల్లజాతి పౌరున్ని దేశాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి మెక్‌కెయిన్‌పై డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి బారక్ హుస్సేన్ ఒబామా తిరుగులేని మెజారిటీతో నెగ్గారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం మార్టిన్ లూథర్ కింగ్ నలభై ఏళ్ల క్రితం చేసిన బలిదానం ఒబామా విజయంతో నెరవేరింది. ఒబామా వచ్చే ఏడాది జనవరి 20న అమెరికా 44వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

అమెరికాలో ఆంధ్ర విద్యార్థిని హత్య

అమెరికాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అర్పణ అనే విద్యార్థినిని హత్య చేశారు. ఉన్నత చదువుల కోసం వెళ్లి దుండగుల ఘాతుకానికి బలైంది. ఆమె హత్య జరిగిన మూడు రోజుల తర్వాత విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని జె.ఎన్.టి.యు.లో ఐ.టి. విభాగానికి డైరెక్టర్‌గా పనిచేస్తున్న జినెగ బసవరాజ్ కూతురు అర్పణ ఇంజనీరింగ్ పూర్తిచేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. హత్యకు గురైన ఆమె మెడపై కత్తిగాట్లు ఉన్నాయి.

బంగారు గని స్వాధీనానికి చావెజ్ నిర్ణయం

వెనిజులాలోని అతిపెద్ద బంగారు గని లా క్రిస్టినాన్‌ను అధ్యక్షుడు హ్యూగో చావెజ్ స్వాధీనం చేసుకుని జాతీయం చేస్తారని ఆ దేశ గనుల శాఖ మంత్రి రోడాల్ఫో సాంజ్ తెలిపారు. త్వరలో ఆ గనులు జప్తు చేస్తామని ఇకపై వాటిని ప్రభుత్వమే నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. వెనిజులాలోని సహజ వనరులను జాతీయం చేయాలన్న ఎజెండాలో భాగంగా వామపక్షవాది అయిన చావెజ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది కాలంలో విద్యుత్తు, చమురు, ఉక్కు తయారీ, సిమెంట్, టెలిఫోన్ ఎంటర్‌ప్రైజెస్ లాంటి సంస్థలను ఆయన జాతీయం చేశారు.

చైనా కమ్యూనిస్టు నేత జియావో మృతి

చైనా లాంగ్‌మార్చ్ హీరో, తొలితరం కమ్యూనిస్టు జనరల్ జియావో అక్టోబర్ 25న బీజింగ్‌లో కన్నుమూశారు. ఆయన వయస్సు 102 ఏళ్లు. ఆయన గతంలో చైనా రక్షణశాఖ ఉపమంత్రిగా, సైనిక అకాడమీ అధిపతిగా పనిచేశారు. 1934-35లో కొమిన్‌టాంగ్ దళాల నుంచి తప్పించుకుని పర్వతాలు, లోయలగుండా గెరిల్లాలు సాగించిన చారిత్రక లాంగ్‌మార్చ్‌లో జియావో ముఖ్యుడు. ఈయన రచయితే కాక సైనికపరమైన వ్యూహకర్త కూడా.

ముబారక్‌కు నెహ్రూ పురస్కారం

ఈజిప్ట్ అధ్యక్షుడు హోస్నీ ముబారక్‌కు జవహర్‌లాల్ నెహ్రూ అవార్డ్‌ను ప్రధానం చేశారు. అంతర్జాతీయ అవగాహనకు కృషి చేసిన వారికి ఏటా ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఆయనకు దీన్ని 1995లో ప్రకటించారు. తన దేశ ప్రగతికి మాత్రమే కాకుండా పశ్చిమాసియాలో సుస్థిరతకు, శాంతికి కృషి చేసినందుకు ముబారక్‌కు ఈ అవార్డ్‌ను ఇచ్చారు. ప్రపంచ శాంతికి, అంతర్జాతీయ అవగాహనకు నెహ్రూ చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఈ అవార్డ్‌ను 1965లో నెలకొల్పింది. వీ

వీక్షణం 2008 సూచిక

జనవరి 2008 **సంచిక 78**

❖ ఫోకస్ : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి

మందు వేయాల్సింది వ్యవస్థకు (సంపాదకీయం)
చిరంజీవి రాజకీయాలు, గుజరాత్ ఎన్నికలు,
ఛావెజ్ ఓటమి దేనికి సూచన? (సంపాదకీయ వ్యాఖ్యలు)
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
మూడో ప్రత్యామ్నాయ మబ్బులు – జె. గౌతమ్
వాకపల్లి ఆదివాసీ మహిళల ఆత్మగౌరవ పోరాటం – రామారావు దొర
దళితుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న ప్రపంచబ్యాంక్ – జె. సుభద్ర
భారతదేశంలో బాలల పరిస్థితులు – గుగులోతు దేవోజీ, బానోతు సరోజ
విచక్షణ కోల్పోతున్న ఎలక్ట్రానిక్ మీడియా – దుర్గం రవీందర్
తాగునీటి ప్రైవేటీకరణ – డా. కె.రఘురాం రెడ్డి, టి. రాజేష్
❖ వేల కోట్ల రూపాయల గ్రామీణాభివృద్ధి! – వి. హనుమంతరావు
❖ అప్రధానమవుతున్న గ్రామీణాభివృద్ధి – ఎన్. పురేంద్ర ప్రసాద్
❖ గ్రామీణాభివృద్ధి అంటే ఏమిటి? – ఎన్. వేణుగోపాల్
రైతుల ఆత్మహత్యలకు కారకులెవరు? – మాడభూషి శ్రీధర్
చెంచుల జీవన స్థితిగతులు సామాజిక మూలాల అన్వేషణ – పాణి
వలసాంధ్రలో స్త్రీల సంఘాలు :
వివాదాస్పద 'శ్రీ విద్యార్థిని సమాజ' కథ – ఎస్. మహబూబ్ బాషా
డీ రిజర్వేషన్లతో సామాజిక న్యాయం సాధ్యమా? – తోట సత్యనారాయణ, వరయోగుల వెంకటేశ్వర స్వామి
మానవ వనరుల అభివృద్ధి, వ్యూహాలు, పార్శ్వ ప్రణాళిక – భూక్య శ్రీనివాస్ నాయక్
ఆంధ్రప్రదేశ్‌లో సమ్మిళిత అభివృద్ధి – ఎస్. మహేంద్రదేవ్
సోషలిస్ట్ రిజిస్టర్ – ఒక పరిచయం – మానేపల్లి
బంజరుపల్లి బాలరాజు కథ – ఒక వ్యథ – బి. కొండల్ రెడ్డి, ఆర్. లక్ష్మి
దేశీయం – ---
అంతర్దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

ఫిబ్రవరి 2008 **సంచిక 79**

❖ ఫోకస్ : మతోన్మాదం

సోషలిజం సహజం, అవసరం (సంపాదకీయం)
చిన్నకారు సంధించే ప్రశ్నలు,
కవి జన్మస్థలం – రాష్ట్రాల విభజన
బేనజీర్ భుట్టో హత్య (సంపాదకీయ వ్యాఖ్యలు) – ---
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
అంతర్దేశీయం – ---
మాల మాదిగల మధ్య అపోహలు లేని ఐక్యత కావాలి – జె. గౌతమ్
తెలంగాణ – ఇటీవలి పరిణామాలు – నాగోబా
గోవాలో సెజ్‌ల రద్దు తాత్కాలికమేనా? – ధర్మారపు వేణు, ఎస్. రాజేష్
తెలంగాణపై సాంస్కృతిక దాడి – డా. గోపు లింగారెడ్డి
మందువేయాల్సింది ఏ వైరస్‌కు? – పి. కృష్ణారావు
బాక్సైట్ తవ్వకాలతో నదీజలాలకు ప్రమాదం – జి.రమేష్
❖ విలువలు నశించిన రాజకీయాలు – కె.జి. కన్నబిరాన్
❖ నడిమంత్రపు సిరి భావజాలమే ఇవాల్టి మతోన్మాదం – ఎన్. వేణుగోపాల్
ఎత్తివేసే దిశగా చేనేత రిజర్వేషన్ చట్టాలు – పులుగుజ్జు సురేష్
రైతుల ఆత్మహత్యలు – ఒక సమీక్ష – ఎస్. గాలబ్, ఇ. రేవతి
మనుషులూ, మాటలూ – కొడవటిగంటి రోహిణీప్రసాద్
ఆంధ్రప్రదేశ్‌లో సమ్మిళిత అభివృద్ధి – ఎస్. మహేంద్రదేవ్
చెంచుల జీవన స్థితిగతులు – సామాజిక మూలాల అన్వేషణ – పాణి
వలసాంధ్రలో స్త్రీల సంఘాలు :
వివాదాస్పద 'శ్రీ విద్యార్థిని సమాజ' కథ – ఎస్. మహబూబ్ బాషా
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

మార్చ్ 2008 **సంచిక 80**

❖ ఫోకస్ : ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు

ఎవరి కోసమీ బడ్జెట్ ? (సంపాదకీయం)
మళ్లీ తెలంగాణ, బొంబాయి ఎవరిది?
కాస్ట్రో పదవీ విరమణ (సంపాదకీయ వ్యాఖ్యలు) – ---
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
కాకినాడలో సెజ్ కల్లోలం – ఎస్. రాజేష్
గాడి తప్పిన నినాదం – ఎన్. యాకయ్య
తెలుగు భాషా వికాసం – పూర్వాపరాలు – విద్యాభూషణ్
బడుగులకు రాజ్యాధికారమా? ప్రభుత్వాధికారమా? – పి. కృష్ణారావు
ఆహార భద్రత అంతంత మాత్రమే – డా. యిమ్మానేని సత్యసుందరం
సమస్యల వలయంలో వ్యవసాయరంగం – కూరపాటి వెంకటనారాయణ, డా. సి.హెచ్. దినేష్‌కుమార్
ఎస్.సి. రిజర్వేషన్‌ల వర్గీకరణ – సామాజిక న్యాయం – నాగరాజు వాడపల్లి, డా. జి. వీరన్న
❖ భూ సమస్యపై సరియైన అవగాహన – పుచ్చలపల్లి సుందరయ్య
❖ భూ సంస్కరణల సమస్య – కొండపల్లి సీతారామయ్య
❖ భూసంస్కరణలు – తీరుతెన్నులు – డా. సి. శ్రీనివాసులు
❖ వ్యవస్థ మార్పుతో ముడిపడిన భూసంస్కరణలు – వి. హనుమంతరావు
వలసాంధ్రలో స్త్రీల సంఘాలు :
వివాదాస్పద 'శ్రీ విద్యార్థిని సమాజ' కథ – ఎస్. మహబూబ్ బాషా
దేశీయం – ---
అంతర్దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

ఏప్రిల్ 2008 **సంచిక 81**

❖ ఫోకస్ : కేంద్ర బడ్జెట్ 2008 – 09

కేంద్ర బడ్జెట్ (సంపాదకీయం)
తెలంగాణ కదలిక, కొత్త విమానాశ్రయం
అమెరికా దురాక్రమణకు ఐదేళ్లు (సంపాదకీయ వ్యాఖ్యలు)
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
వాకపల్లి బాధితులు – న్యాయం తీరుతెన్నులు – డా. జి. లచ్చయ్య
టి.ఆర్.ఎస్. రాజీనామాలు – తదనంతర పరిణామాలు – నాగోబా
ప్రత్యామ్నాయ విద్యా విధానం – ఒక పరిశీలన – పి. కృష్ణారావు
మైనింగ్ తవ్వకాలు – జీవరాశులు – జి. రమేష్

అంబేద్కర్ ఆశయాలు – ఆచరణ – ఎం.విక్రమ్‌కుమార్
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - ఒక పరిశీలన – కె. సీతారామరావు, బూర విజయమోహన్
❖ ఉదార విధానాల్ని బలపరుస్తున్న కేంద్ర బడ్జెట్ – డా. పి.ఎస్.ఎం. రావు
❖ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు – ఎన్. శ్రీదేవి
❖ ఎన్నికల బడ్జెట్ – జె. శివరామ్
❖ కేంద్ర బడ్జెట్ – ఓ విశ్లేషణ – ఎం.ఎల్. కాంతారావు, డా. వి. వెంకటరత్నం
సంస్మరణ : తిరునగరి రామాంజనేయులు – ---
❖ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో విద్య, వైద్యం – వి. హనుమంతరావు
❖ వరాల వెనుక దాగే దోపిడీ కోరలు – ఎన్. వేణుగోపాల్
మౌఖిక సాహిత్యం, లిపుల ఆవిర్భావం – కొడవటిగంటి రోహిణీప్రసాద్
సంస్మరణ : హేమలతా లవణం – ---
వలసాంధ్రలో స్త్రీల సంఘాలు :
వివాదాస్పద 'శ్రీ విద్యార్థిని సమాజ' కథ – ఎస్. మహబూబ్ బాషా
చైనా, సెర్బియాల దమనకాండ ఎంతకాలం? – ఎ.వి.వి. ప్రసాద్
దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

మే 2008 సంచిక 82

❖ ఫోకస్ : ప్రపంచీకరణ సందర్భంలో కార్మికోద్యమాల పాత్ర

ధరలెందుకు పెరుగుతున్నాయి? (సంపాదకీయం)
ఒ.బి.సి. రిజర్వేషన్లు – సుప్రీంకోర్టు వైఖరి,
ప్రేమకాదు, హంతక ఉన్మాదం
నేపాల్ వ్యవస్థ మారుతోందా? (సంపాదకీయ వ్యాఖ్యలు)
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
కోటాపై సుప్రీంకోర్టు తీర్పు - బి.సి.ల పోరాట విజయం – జె. గౌతమ్
తెలంగాణ : అభివృద్ధి మంత్రం - కమిటీ తంత్రం – మాడభూషి శ్రీధర్
మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం – ఒక పరిశీలన – ఎం. నాగరత్నం
ప్రపంచీకరణ – ఉన్నతవిద్య – వి. సుబ్రహ్మణ్యం
గతి తప్పిన వ్యవసాయ పరిశోధనా ప్రగతి – డా. ముద్దసాని శ్రీకాంత్‌రెడ్డి
ఇదేమి పరిపాలన రాజశేఖరా? – వి. హనుమంతరావు
❖ సంస్కరణల యుగంలో సింగరేణి కార్మికోద్యమం – ఎం. కోదండరామ్
❖ ప్రపంచీకరణ సందర్భంలో కార్మికోద్యమాల పాత్ర – బి. రామారావు
❖ ప్రపంచీకరణ సందర్భంలో కార్మికోద్యమం – ఎన్. వేణుగోపాల్
❖ ప్రపంచీకరణ నేపథ్యంలో కార్మికోద్యమాల పాత్ర – ఎస్. వీరయ్య
❖ ప్రపంచీకరణ – ట్రేడ్ యూనియన్ ఉద్యమం – పి.జె. చంద్రశేఖర్
❖ ప్రపంచీకరణ – బ్యాంకింగ్ పరిశ్రమ – బి.ఎస్. రాంబాబు
❖ ప్రపంచీకరణలో కార్మికులు – కొన్ని అంశాలు – బి. ప్రదీప్
❖ అంతర్గత వలసదోపిడీ కేంద్రంగా సింగరేణి – పిట్టల రవీందర్
నేపాల్ దిశను మార్చిన మావోయిస్టులు – ఎ.వి.వి. ప్రసాద్
అక్షరాస్యత – కొడవటిగంటి రోహిణీప్రసాద్
వలసాంధ్రలో స్త్రీల సంఘాలు :
వివాదాస్పద 'శ్రీ విద్యార్థిని సమాజ' కథ – ఎస్. మహబూబ్ బాషా
దేశీయం – ---
అంతర్దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

జూన్ 2008 సంచిక 83

❖ ఫోకస్ : మండుతున్న నిత్యావసర వస్తువుల ధరలు

ఉప ఎన్నికలు (సంపాదకీయం)
ప్రత్యర్థుల హత్యలు, ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్లు,
తిండిబోతులెవరు? (సంపాదకీయ వ్యాఖ్యలు) – ---
కొత్త పుస్తకాలు/సిడిలు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
రాజకీయ ఉద్యమంగా స్థిరపడిన తెలంగాణ – నాగోబా
రాజస్థాన్‌లో గుజ్జర్ల ఆందోళన – ఎన్. యాకయ్య
ఐ.టి. పరిశ్రమ పరిణామం – అరవింద
సంస్మరణ : దాసరి నాగభూషణ రావు – ---
ఒ.బి.సి. రిజర్వేషన్‌ల చట్టబద్ధత – డా. బండి సాంబయ్య, డా. వంగరి భూమయ్య
సంస్మరణ : భీమిరెడ్డి నర్సింహారెడ్డి – ---
❖ ధరల పెరుగుదల వ్యవస్థాగత సంక్షోభం – ఆర్.ఎస్. రావు
❖ ధరలతో సామాన్యుల బతుకు భారం – టి. లక్ష్మీనారాయణ
సంస్మరణ : విజయ్ టెండూల్కర్ – ---
❖ ధరలెందుకు పెరుగుతున్నాయి ? – వి. హనుమంతరావు
వాకపల్లి బాధితులకు కోర్టు నోటీసులు – ఎం. నాగరత్నం
బహుజనుల బాంధవుడు – కాన్షీరాం – బి.వీరయ్య, బి. సుధాకర్
చేనేత రంగం : సవాళ్లు – పరిష్కారాలు – బండారు జ్వాలానరసింహం
రాసినది చదవడం – కొడవటిగంటి రోహిణీప్రసాద్
బలహీనపడుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థ – రేండ్ల రాజేశం
దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

జూలై 2008 సంచిక 84

❖ ఫోకస్ : ప్రత్యేక ఆర్థిక మండలాలు

భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి (సంపాదకీయం)
ధరల పెరుగుదల, అణు ఒప్పందం
శ్వేతసౌధంలో నల్లకలువ (సంపాదకీయ వ్యాఖ్యలు)
కొత్త పుస్తకాలు / సి.డి.లు – ---
పాఠకుల వీక్షణం – ---
ప్రాంతీయం – ---
కర్ణాటకలో కమలహాసం – వకుళాభరణం రామకృష్ణ
ప్రజలపై పెట్రో ధరల పెనుభారం – బోర సుభాష్
ఆ కథనంపై చర్చ అవసరం లేదా? – కె. సత్యనారాయణ
మీడియా వ్యవస్థకు కొన్ని ప్రశ్నలు – కృపాకర్ మాదిగ
సంస్మరణ : భార్గవీరావు – ---
జి.ఒ. 76 తో విద్యారంగానికి ఉరి – కె. ప్రభాకర్
ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం – బి. రామకృష్ణ
❖ దారితప్పిన ప్రత్యేక ఆర్థిక మండలాలు – డా. యిమ్మానేని సత్యసుందరం
❖ చెబుతున్నదేమిటి – చేస్తున్నదేమిటి? – ఎం. రత్నమాల
❖ ప్రత్యేక ఆర్థిక మండలాలు – మహిళలపై ప్రభావం – సాదు రాజేష్
❖ ప్రజాజీవితాన్ని నాశనం చేస్తున్న సెజ్‌లు – పి.వి. రమణ
❖ రాష్ట్రంలో రెండు సెజ్ ల కథ – కొణతం దిలీప్
❖ పోలేపల్లి ప్రజల పోరుబాట – గీతాంజలి
❖ మహాసెజ్‌గా మారనున్న హైదరాబాద్ – డా. ఘంటా చక్రపాణి
సంస్మరణ : నాగభైరవ కోటేశ్వరరావు – ---
జీవపదార్థం ఎలా ఏర్పడింది? – కొడవటిగంటి రోహిణీప్రసాద్
దేశీయం – ---
అంతర్దేశీయం – ---
అసహజ మరణాల సూచి – రాంకి, వై. రామచంద్రం

ఆగస్ట్ 2008 సంచిక 85

❖ ఫోకస్ : మారుతున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు

విశ్వాస పరీక్షలో ఓడినదెవరు? (సంపాదకీయం)
దేవేందర్ గౌడ్, వర్షాభావం
నేపాల్ పరిణామాలు (సంపాదకీయ వ్యాఖ్యలు) – ---
కొత్త పుస్తకాలు / సి.డి.లు – ---
పాఠకుల వీక్షణం – ---

ప్రాంతీయం	– ---
ధరల పెరుగుదలకు కారణాలు	– డి. నరసింహా రెడ్డి
అణు ఒప్పందం ధృతరాష్ట్ర కౌగిలి	– కొణతం దిలీప్
శాస్త్రవేత్తలు నిజాలు చెప్పాలి	– కె.జి కన్నబిరన్
అణుఒప్పందం వాస్తవాలు	– సాజీ గోపాల్
యుద్ధం ముగియలేదు	– కృపాకర్ మాదిగ పొనుగోటి
బాడుగ నేతలా? బాడుగ రాతలా?	– సాంబయ్య గుండిమెడ
జవాబు కోరుతున్న ప్రశ్నలు	– ఎన్. వేణుగోపాల్
❖ మారుతున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు	– వి. హనుమంతరావు
❖ లోక్‌సత్తా ప్రత్యామ్నాయ రాజకీయ ఒరవడి	– డా. జయప్రకాష్ నారాయణ్
❖ బలహీనపడుతున్న విపక్షాలు	– ఉండవల్లి అరుణ్‌కుమార్
❖ మిశ్రమ ప్రభుత్వాల వైపుగా రాష్ట్రం	– ఎన్. ఇన్నయ్య
❖ రాజకీయాలలో మార్పులు, మలుపులు	– డా. కె. నారాయణ
❖ ఆంధ్రప్రదేశ్‌లో మారుతున్న రాజకీయాలు	– ప్రొ. జి. హరగోపాల్
టివి వ్యాపార ప్రకటనల నియమావళి	– కున్వర్ సిన్హా
భావ ప్రచారం ఎలా జరగాలి?	– లియో హ్యుబర్‌మన్
ప్రాచీన లిపుల సమస్యలు	– కొడవటిగంటి రోహిణీప్రసాద్
దేశీయం	– ---
అంతర్దేశీయం	– ---
అసహజ మరణాల సూచి	– రాంకి, వై. రామచంద్రం

సెప్టెంబర్ 2008 **సంచిక 86**

❖ ఫోకస్ : మారుతున్న హైదరాబాద్

నిజంగా ప్రజారాజ్యమేనా? (సంపాదకీయం)	
మళ్లీ 'స్వతంత్ర కాశ్మీర్' చర్చ	
దొంగల దోపిడీలో భూమి	
నియంత పతనం (సంపాదకీయ వ్యాఖ్యలు)	– ---
కొత్త పుస్తకాలు / సి.డి.లు	– ---
పాఠకుల వీక్షణం	– ---
ప్రాంతీయం	– ---
చిరంజీవి – ప్రజాసేవ	– కె.జి కన్నబిరన్
పరాధీనభారతం – నిన్న, నేడు	– వి. హనుమంతరావు
కొత్త ఖనిజ విధానం	– ఎం. నాగరత్నం
పోలీస్ వ్యవస్థ – సంస్కరణలు	– పటోళ్ల గోవర్ధన్‌రెడ్డి
సంస్మరణ : సూరపనేని హరిపురుషోత్తమరావు	– ---
❖ ప్రజల ఆకాంక్షలు పట్టని మాస్టర్ ప్లాన్	– ఎం. వేదకుమార్
❖ పాతనగరం మురికివాడలు	– ప్రశాంత్
❖ రెండు మహానగరాలు – ఒక స్వగతం	– నిఖిలేశ్వర్
❖ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్	– డా. సి. రామచంద్రయ్య
సంస్మరణ : బి.ఎస్.ఎ. స్వామి	– ---
❖ నగరం మార్పు ఎటు నుంచి ఎటు?	– ఎన్. వేణుగోపాల్
సంస్మరణ : శీలారాజ్	– ---
తెలుగు భాష – సంస్కృతి	– కె. పుణ్యవతి
అర్థశాస్త్ర బోధన – అవసరమైన అంశాలు	– మైఖేల్ మీరోపోల్
సింధు నాగరికత విశేషాలు	– డా. కొడవటిగంటి రోహిణీప్రసాద్
సంస్మరణ : తాపీ రాజమ్మ	– ---
కార్మిక విద్యకు అవరోధాలు	– ప్రొ. వెలమల సిమ్మన్న
దేశీయం	– ---
అంతర్దేశీయం	– ---
అసహజ మరణాల సూచి	– రాంకి, వై. రామచంద్రం

అక్టోబర్ 2008 **సంచిక 87**

❖ ఫోకస్ : ప్రజారాజ్యం పార్టీ : విభిన్న కోణాలు

కొత్త దుర్మార్గం కోస్తా కారిడార్ (సంపాదకీయం)	
ఖైర్లాంజి తీర్పు, మళ్లీ బాంబు పేలుళ్లు	
అమెరికా ఆర్థిక సంక్షోభం (సంపాదకీయ వ్యాఖ్యలు)	
కొత్త పుస్తకాలు / సి.డి.లు	– ---
పాఠకుల వీక్షణం	– ---
ప్రాంతీయం	– ---
వర్తమాన ప్రపంచం – ఆహార సమస్య	– ప్రొ. కె.ఆర్. చౌదరి
సంస్మరణ : తుమ్మల శేషగిరిరావు	– ---
ఒరిస్సాలో చర్చిలపై దాడులు	– ఎన్. యాకయ్య, బేతమల్ల సుధాకర్
ఆదివాసులపై నిర్బంధకాండ	– వాకపల్లి స్నేహలత
సంస్మరణ : దొంతుల భాస్కర్	– ---
❖ ప్రజారాజ్యం పార్టీ విధానాలు	– ప్రజారాజ్యం పార్టీ
❖ ప్రజారాజ్యం – రాజకీయార్థిక నేపథ్యం	– జి. హరగోపాల్
❖ పోటీ రాజకీయాలతో తెలంగాణకే లాభం	– ఎం. కోదండరాం
❖ దోపిడీవర్గాల మరో ముసుగే 'ప్రజారాజ్యం'	– దుడ్డు ప్రభాకర్
❖ ఎవరి కోసమీ ప్రజారాజ్యం పార్టీ?	– ఎన్. వేణుగోపాల్
పరాధీనభారతం – నిన్న, నేడు	– వి. హనుమంతరావు
ప్రత్యామ్నాయ విధానాలు కావాలి	– కె. రవి
సంస్మరణ : చట్ల శంకర్‌రావు	– ---
బోధన గురించి మార్క్సిస్ట్ సిద్ధాంతం – ఆచరణ	– బ్రూస్ రాపాపోర్ట్
సరుకులు – సేవలు : చెరుగుతున్న విభజన రేఖ	– తడకమళ్ల వివేక్
జీవించే హక్కు లేదా?	– పులుగుజ్జు సురేష్
మహిళా సాధికారికత – రిజర్వేషన్లు	– గుడ్డేటి నరేష్ కుమార్, లకావత్ బాలాజి
దేశీయం	– ---
అంతర్దేశీయం	– ---
అసహజ మరణాల సూచి	– రాంకి, వై. రామచంద్రం

నవంబర్ 2008 **సంచిక 88**

❖ ఫోకస్ : ఆర్థిక సంక్షోభం

విషరాజకీయాలు – భైంసా విషాదం (సంపాదకీయం)	
అవి ఆత్మహత్యలు కావు, నానో – అందరూ అందరే	
మార్పు ఎంత కష్టం! (సంపాదకీయ వ్యాఖ్యలు)	– ---
కొత్త పుస్తకాలు / సి.డి.లు	– ---
పాఠకుల వీక్షణం	– ---
అంతర్దేశీయం	– ---
వాళ్లీసారి క్రైస్తవుల కోసం వచ్చారు	– వరవరరావు
ప్రపంచీకరణ సాగివచ్చిన చరిత్ర	– పి. భరత్
సిరిసిల్ల చేనేత కార్మికుల వ్యధలు	– డి. సురేష్, బి. సదానందం
చేనేతకు భవిష్యత్తు లేదా?	– పులుగుజ్జు సురేష్
అదుపు తప్పిన ద్రవ్యోల్బణం	– డా. యిమ్మానేని సత్యసుందరం
❖ వాళ్లు నన్ను మార్క్సు అంటారు...	– కె.జి. కన్నబిరాన్
❖ మహాసంక్షోభం 1929 – 2008	– బ్రహ్మచారి
❖ వాల్‌స్ట్రీట్ జూదగాళ్లు – వైట్‌హౌస్ మాయగాళ్లు	– సాజీ గోపాల్
❖ బయటపడ్డ ప్రపంచీకరణ మోసం	– కె.వి. కూర్మనాథ్
❖ బ్యాంకులు సరే, ప్రజల బతుకులో?	– వి. హనుమంతరావు
❖ ప్రపంచ ఆర్థిక సంక్షోభం – ఎందుకు? ఏమిటి?	– డి. నరసింహారెడ్డి
బోధన గురించి మార్క్సిస్ట్ సిద్ధాంతం – ఆచరణ	– బ్రూస్ రాపాపోర్ట్
ప్రత్యామ్నాయ ప్రజాస్వామ్య వ్యవస్థలు	– అనిసెట్టి శాయికుమార్
పచ్చని పల్లెలో గుడుంబా గుబులు	– గుగులోతు దేవోజీ, ఆర్. యాకూబ్
వ్యవసాయంపై ప్రపంచీకరణ ప్రభావం	– పుల్లా శ్రీనివాస్, కేతిరెడ్డి వాసు
ఆదివాసులకు భూమి హక్కు?	– ఎం. నాగరత్నం
అసహజ మరణాల సూచి	– రాంకి, వై. రామచంద్రం

అసహజ మరణాల సూచి

సంకలనం : **రాంకి, వై. రామచంద్రం**

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్థాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషులకోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

2008 మరణాల సూచి – 2008లో మొత్తం అసహజ మృతుల సంఖ్య 19,798


నెల	ఆత్మహత్యలు			హత్యలు				గుర్తు తెలియని	ఆకలి	ప్రమాదాలు			చికిత్స అందక, అనారోగ్యం	పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
	వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు	ఫ్యాక్షన్	కులం	మతం	తగాదాలు			పనిచేసే స్థలంలో	రహదారి	ఇతరాలు		ఉద్యమ కారులు	ఇతరులు			
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)
జనవరి '08	38	-	115	5	-	-	70	52	-	16	180	56	65	1	-	-	21	-
ఫిబ్రవరి '08	48	-	164	4	-	-	80	38	2	28	254	149	72	3	3	-	12	-
మార్చ్ '08	44	2	196	2	-	1	88	60	4	40	279	215	86	1	-	-	18	-
ఏప్రిల్ '08	50	-	270	4	-	-	77	57	3	56	351	218	85	6	-	-	30	-
మే '08	71	-	324	11	-	-	97	81	9	91	447	319	48	2	-	-	39	30
జూన్ '08	56	1	327	13	-	-	116	83	1	62	507	283	112	2	-	1	27	644
జూలై '08	56	8	378	6	1	-	114	132	5	69	527	300	142	15	-	-	31	231
ఆగస్ట్ '08	59	2	441	6	3	-	156	110	-	86	594	308	133	-	1	7	32	23
సెప్టెంబర్ '08	53	6	271	3	2	-	91	83	4	65	405	359	285	-	1	-	39	86
అక్టోబర్ '08	51	5	409	-	-	-	137	96	2	166	488	530	267	-	-	-	55	26
నవంబర్ '08	95	41	437	6	2	8	155	113	20	64	536	476	239	0	2	0	43	35
డిసెంబర్ '08	56	18	423	4	0	0	160	89	7	68	564	375	220	6	1	0	26	25
మొత్తం	677	83	3755	64	8	9	1341	994	57	811	5132	3588	1754	36	8	8	373	1100

సమాచారం అందిస్తున్న వారు : 1. హైదరాబాద్ – **డి. విజయభాస్కర్** ; 2. రంగారెడ్డి – **వి. శంకరయ్య** ; 3. మహబూబ్‌నగర్ – **ఏసురత్నం** ; 4. ఆదిలాబాద్ – **శ్రీమన్నారాయణమూర్తి**; 5. కరీంనగర్ – **ఎల్. సంతోష్** ; 6. మెదక్ – **భగవాన్** ; 7. నల్గొండ – **డి. మహేష్** ; 8. నిజామాబాద్ – **ఎం. నర్సయ్య** ; 9. ఖమ్మం – **సి.ఎచ్. కృష్ణ** ; 10. శ్రీకాకుళం – **జి. సుధీర్** ; 11. విజయనగరం – **డి. సుధాకర్** ; 12. విశాఖపట్నం – **కె.వి. రమణ** ; 13. కృష్ణా – **బి. రమేష్‌బాబు** ; 14. తూర్పు గోదావరి – **మహమ్మద్ ఇబ్రహీమ్ సాహెబ్** ; 15. గుంటూరు – **బి. అంజమ్మ** ; 16. ప్రకాశం – **ఎన్. రవికుమార్** ; 17. చిత్తూరు – **పలమనేరు బాలాజి**

ఏడవ ముద్రణ విడుదలైంది!

మీ ఆత్మీయ స్పందనకు మా హృదయపూర్వక ధన్యవాదాలు

\- వీక్షణం పబ్లికేషన్స్



ప్రపంచబ్యాంక్ వంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు పేద దేశాల అవసరాలు పెంచి, కొత్త అవసరాలు సృష్టించి ఆ అవసరాలు తీర్చుకునేందుకు ఇబ్బడిముబ్బడిగా అప్పులు ఇచ్చే కుట్ర, బహుళజాతి కంపెనీల ప్రయోజనాలు నెరవేర్చేందుకు ఉద్దేశించిన ఓ అంతర్జాతీయ కుట్ర ఇప్పుడు బట్టబయలైంది. 'ఎకనామిక్ హిట్‌మాన్' అనే ఆర్థిక దళారీలను నియమించి, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వాధినేతలను ప్రలోభపెట్టి, ఆ దేశాలను అమెరికన్ సామ్రాజ్యవాదానికి బంట్లుగా మార్చేసిన ఈ కుట్ర గుట్టు విప్పారు జాన్ పెర్కిన్స్. స్వయంగా ఎకనామిక్ హిట్‌మాన్‌గా పనిచేసి ఇప్పుడు చేతికంటిన సామాన్యుల రక్తాన్ని పశ్చాత్తాపంతో కడుక్కోవాలనుకుంటున్న పెర్కిన్స్ అంతరంగ కథనమే ఈ సంచలనాత్మకమైన పుస్తకం.

వెల
రూ.50/-

కాపీలు లభించు షాపులు :

హైదరాబాద్ : ప్రజాశక్తి బుక్‌హౌస్, విశాలాంధ్ర, దిశ పుస్తక కేంద్రం - చిక్కడపల్లి, సాహిత్య నికేతన్ - బర్కత్‌పుర, నవోదయా బుక్‌షాప్ - కోఠి, తెలుగు బుక్‌షాప్ - కోఠి, సహచర బుక్ మార్క్ - బాగ్‌లింగంపల్లి. కుశల పుస్తక కేంద్రం - బాగ్‌లింగంపల్లి.

విజయవాడ : ప్రజాశక్తి బుక్ హౌస్, మైత్రి బుక్‌హౌస్, సాహిత్య నికేతన్

నెల్లూరు : మణి బుక్‌స్టాల్ - సండే మార్కెట్, గుంటూరు - అష్టలక్ష్మి పుస్తక భండార్

విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు. ఖమ్మం, హన్మకొండ, నల్గొండ } ప్రజాశక్తి బుక్ హౌస్, విశాలాంధ్ర

ఎం.ఓ / డి.డి. కింది అడ్రస్‌కు పంపి కూడా మీ కాపీ పొందవచ్చు.

వీక్షణం పబ్లికేషన్స్
3-6-394, మైత్రి రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫోన్-ఫ్యాక్స్ : 040-6684 3495.

RNI Regn.No.APTEL/2003/11482 • Published 29/11/2008 • Postal Regn. No. LII/RNP/HD/1100/2008-10



Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020 and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao